అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :21 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 22 - సెప్టెంబర్- 2025

## ఏపీపై మరో వాన గండం

రేపటిలోగా బంగాళాఖాతంలో అల్పపీడనం!

గురువారం నాటికి తూర్పుమధ్య, ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

వాయుగుండంగా మారే అవకాశం



బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ పరిస్థితులపై విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, రాబోయే 24 గంటల్లో ఏర్పడనున్న అల్పపీడనంతో పాటు, గురువారం నాటికి తూర్పు మధ్య, మిగతా..2లో

## తెలంగాణలో 'ఓజీ' టికెట్ ను రూ.1.29 లక్షలకు దక్కించుకున్న అభిమాని

పవన్ కల్యాణ్ 'ఓజీ' సినిమాపై అభిమానుల్లో భారీ క్రేజ్

చౌటుప్పల్‌లో బెనిఫిట్ షో టికెట్‌కు వేలం పాట

లక్షా 29 వేలకు పైగా పలికిన 'ఓజీ' టికెట్

టికెట్‌ను దక్కించుకున్న లక్కారం గ్రామ అభిమాని

వేలం డబ్బును జనసేన పార్టీకి విరాళంగా ప్రకటన

చిత్తూరులోనూ లక్షకు అమ్ముడైన 'ఓజీ' టికెట్



హైదరాబాద్: పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న 'ఓజీ' చిత్రం విడుదలకు ముందే అభిమానుల్లో అంచనాలను తారాస్థాయికి చేర్చింది. సినిమాపై ఉన్న క్రేజ్‌ను చాటిచెబుతూ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఓ అభిమాని బెనిఫిట్ షో టికెట్‌ను మిగతా..2లో

## హైడ్రా కూల్చివేతల్లో ఉద్రిక్తత..



- గాజులరామారంలో ఆదివారం హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఈ కూల్చివేతల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది.
- గాజులరామారం పరిధిలోని ప్రభుత్వ సర్వేనెంబర్ - 307లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు.

## అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు.. మేడారంపై
## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం

- మేడారం జాతర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగవద్దని స్పష్టం
- పూజారుల సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు నిర్ణయం
- ఈ నెల 23న మేడారం సందర్శించి డిజైన్లు ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి
- అమ్మవార్ల గద్దెలను యథాతథంగా ఉంచాలని కీలక ఆదేశం
- 2026 జాతర నాటికి ప్రపంచస్థాయి సదుపాయాల కల్పనే లక్ష్యం



వివరాలు 2లో..

హైదరాబాద్: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేసే ముందు క్షేత్రస్థాయిలో సమ్మక్క-సారలమ్మ పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు

## రాబోయే 3 గంటల్లో
## తెలంగాణలో భారీ వర్షాలు..



- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో 3 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.
- పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

## మంత్రి లోకేశ్ చొరవ

కూలీ పనులకు వెళ్తున్న విద్యార్థి తిరిగి బడికి



- కేజీబీవీలో సీటు రాలేదని కూలి పనికి వెళ్తున్న విద్యార్థిని జెస్సీ
- సీటు ఇప్పించే బాధ్యత తనదని, నిశ్చింతగా చదువుకోవాలని జెస్సీ చెప్పిన మంత్రి లోకేశ్

అమరావతి : మంత్రి లోకేశ్? ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని మరోసారి నిరూపించారు. తన దృష్టికి వచ్చిన ఎన్నో సమస్యలను ఇప్పటికే లోకేశ్? పరిష్కరించారు. తాజాగా మరో సమస్యను పరిష్కరించి ఓ విద్యార్థినికి అండగా నిలిచారు. పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరం : కేజీబీవీలో సీటు రాలేదని పత్తి పొలాల్లో కూలీగా వెళ్తున్న విద్యార్థిని జెస్సీకి విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. మిగతా..2లో

## నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు'..
# సీఎం చంద్రబాబు స్పందన

- సీఎం చంద్రబాబు సొంత ఊరి ప్రాజెక్టుకు జాతీయ పురస్కారం
- హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టు కింద 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు
- కేవలం 45 రోజుల్లోనే పనులు పూర్తి చేసిన అధికారులు
- ఢిల్లీలో అవార్డు అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత గ్రామమైన నారావారిపల్లెలో చేపట్టిన 'స్వర్ణ నారావారిపల్లె' ప్రాజెక్టుకు ప్రతిష్ఠాత్మకమైన 'స్కోచ్ గోల్డెన్ అవార్డు' లభించింది. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల సీఎం ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ లో స్పందించారు. "స్వర్ణ నారావారిపల్లె ప్రాజెక్టుకు మొదటి సంవత్సరంలోనే స్కోచ్ గోల్డెన్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ అద్భుతమైన విజయం వెనుక ఉన్న బృందాన్ని, ప్రతి ఒక్కరిని, మిగతా..2లో

## జగన్ డిమాండ్‌పై హోంమంత్రి అనిత ఫైర్..

ఎమ్మెల్యేగా హాజరుకావాలంటూ పిలుపు



- జగన్‌కు ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రావాలని అని పిలుపునిచ్చారు.
- లిక్కర్ స్కామ్‌పై నివేదిక వచ్చాక మాట్లాడతానని హోంమంత్రి అనిత తెలిపారు.

అమరావతి : ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ కి వస్తానంటూ చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌కు ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రావాలని అని పిలుపునిచ్చారు. వైసీపీ హయాంలో చంద్రబాబుకు అవమానం జరిగితే ఆయన ఒక్కరే వాకౌట్ చేశారన్నారు.

## భారత్-పాక్ యుద్ధం ఆపింది నేనే..
# నాకు నోబెల్ ఇవ్వాలి

- భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానన్న ట్రంప్
- వాణిజ్యం నిలిపివేస్తానని హెచ్చరించడంతోనే వారు ఆగిపోయారని వ్యాఖ్య
- ఈ ఘనతకు తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలని డిమాండ్
- ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఏడు యుద్ధాలను ఆపినట్లు వెల్లడి
- ప్రతిదానికీ ఓ నోబెల్ బహుమతి ఇవ్వాలని ఆసక్తికర వ్యాఖ్య



ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, ఈ ఘనతకు గానూ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఆయన అన్నారు. వాణిజ్యాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించి ఈ సంక్షోభానికి తెరదించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం జరిగిన అమెరికన్ కార్నర్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్స్ డిన్నర్‌లో ట్రంప్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో ప్రపంచ వేదికపై అమెరికాకు ఎన్నడూ లేనంత గౌరవం లభించిందని ట్రంప్ తెలిపారు. "మేం శాంతి ఒప్పందాలు కుదురుస్తున్నాం, మిగతా..2లో

## కశ్మీర్ సమస్య తేలకుండా భారత్‌తో సత్సంబంధాలు అసాధ్యమన్న షెహబాజ్



భారత్ సహకరించాల్సింది పోయి

యుద్ధ వైఖరి అవలంబిస్తోందని విమర్శ

కశ్మీర్ అంశాన్ని గాజాలో

జరుగుతున్న యుద్ధంతో పోల్చిన పాక్ ప్రధాని

గత యుద్ధాలతో బిలియన్ల

డాలర్లు నష్టపోయామని ఆవేదన

కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించకుండా భారత్‌తో సాధారణ సంబంధాలు సాధ్యమవుతాయని ఎవరైనా అనుకుంటే,

## జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం
# కొత్త చరిత్ర మొదలవుతుంది

### వన్ నేషన్- వన్ ట్యాక్స్‌ను సాకారం చేశాం: ప్రధాని మోదీ

- సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ,
- ప్రజలను గందరగోళం నుంచి జీఎస్టీ బయటపడేసింది.



ఢిల్లీ : సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కాబోతోందని, కొత్త చరిత్ర మొదలవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయని, ఇవి అన్ని రంగాలకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీలో మార్పులు అమల్లోకి రానున్న నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మొదటి పేజి తరువాయి

## జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం- కొత్త చరిత్ర మొదలవుతుంది

ప్రజలను గందరగోళం నుంచి జీఎస్టీ బయటపడేసింది. వన్ నేషన్- వన్ ట్యాక్స్‌ను సాకారం చేశాం. పన్నుల సంస్కరణలతో వృద్ధిరేటు స్థిరంగా కొనసాగుతోంది. జీఎస్టీ కొత్త సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ మరింత పరుగులు పెడుతుంది. నిత్యావసర వస్తువులపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుంది. పేదలు, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే కొన్ని వస్తువులపై 5 శాతం జీఎస్టీ మాత్రమే ఉంటుంది. మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం తగ్గించేందుకే రూ.12 లక్షల వరకు ఐటీ మినహాయింపు ఇచ్చాం. హెూటల్స్ సేవలపై కూడా జీఎస్టీ తగ్గించాం. కొత్త సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతమిస్తాయి. ఎంఎస్ఎంఈలకు అత్యధిక ప్రయోజనం చేకూరేలా మార్పులు చేశాం

## ఏపీపై మరో వాన గండం

ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది శుక్రవారం నాటికి మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం శనివారం నాటికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరాన్ని దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రంలో గురు, శుక్ర, శనివారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం అధికంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించింది. అధికార యంత్రాంగం కూడా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

## తెలంగాణలో 'ఓజీ' టికెట్ ను
## రూ.1.29 లక్షలకు దక్కించుకున్న అభిమాని

ఏకంగా రూ.1,29,999 వెచ్చించి సొంతం చేసుకున్నాడు. ఈ ఘటన పవన్ కల్యాణ్‌పై అభిమానానికి నిలువుటద్దం పడుతోంది. వివరాల్లోకి వెళితే, సెప్టెంబర్ 25న 'ఓజీ' సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చౌటుప్పల్‌లోని శ్రీనివాసా థియేటర్‌లో పవన్ అభిమానులు బెనిఫిట్ షో టికెట్‌కు వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 'జబర్దస్త్' ఫేమ్ వినోదిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అభిమానులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలంపాటలో లక్కారం గ్రామానికి చెందిన ఆముదాల పరమేశ్ అనే అభిమాని అందరినీ ఆశ్చర్యపరుస్తూ రికార్డు స్థాయిలో రూ.1,29,999 పలికి టికెట్‌ను దక్కించుకున్నాడు. ఈ వేలం ద్వారా సేకరించిన మొత్తాన్ని జనసేన పార్టీకి విరాళంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. సినిమా టికెట్ వేలం ద్వారా పార్టీకి నిధులు సమకూర్చడం పట్ల సర్వత్రా ఆసక్తి వ్యక్తమవుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులో కూడా ఓ అభిమాని 'ఓజీ' టికెట్‌ను లక్ష రూపాయలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. తాజా ఘటనతో సినిమాపై ప్రేక్షకుల్లో, ముఖ్యంగా అభిమానుల్లో ఏ స్థాయిలో అంచనాలు నెలకొని ఉన్నాయో స్పష్టమవుతోంది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

## నారావారిపల్లె ప్రాజెక్టుకు 'స్కోచ్ గోల్డెన్ అవార్డు'..
## సీఎం చంద్రబాబు స్పందన

ప్రతి కుటుంబాన్ని నేను అభినందిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం 45 రోజుల్లోనే 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశామని, ఇది కర్బన ఉద్గారాలను తగ్గించి హరిత స్వర్ణాంధ్రకు మార్గం సుగమం చేస్తుందని సీఎం తెలిపారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఈ గుర్తింపు రావడం పట్ల జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం రూ. 20.68 కోట్ల వ్యయంతో 1,600 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు బిగించారు. ఇందులో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రూ. 10.19 కోట్లు అందించగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.49 కోట్లు సమకూర్చింది. దీని ద్వారా ఏర్పాటు చేసిన 3,396 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ల వల్ల ఏటా 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దీని విలువ సుమారు రూ. 3.79 కోట్లు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.92 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని అంచనా. కాగా, చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లె, రంగంపేట, రామిరెడ్డిపల్లి గ్రామాలను కలిపి సమగ్రంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 'స్వర్ణ నారావారిపల్లె విజన్'ను ప్రారంభించిన విషయం తెలిసిందే.

## జగన్ డిమాండ్‌పై హెూంమంత్రి అనిత ఫైర్..
## ఎమ్మెల్యేగా హాజరుకావాలంటూ పిలుపు

**లిక్కర్ స్కామ్‌పై నివేదిక వచ్చాక మాట్లాడతానని హెూంమంత్రి అనిత తెలిపారు.**

**కపిలతీర్థంలో తొక్కిసలాట.. స్పందించిన టీటీడీ**

కాగా 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 సీట్లకు పరిమితమైంది. దీంతో సంఖ్యాపరంగా జగన్ పార్టీకి ప్రతిపక్ష హెూదా దక్కలేదు. కానీ ఆ పార్టీ నాయకులు మాత్రం ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపక్ష ఎందుకు ఇవ్వరంటూ జగన్ సైతం ప్రశ్నించారు. మరోవైపు అసెంబ్లీ సమావేశాలు ఈ నెలాఖరు వరకు కొనసాగనున్నాయి. జగన్ మాత్రం సమావేశాలకు హాజరుకావడంలేదు. దీంతో ఆయనపై విమర్శలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో జగన్‌కు ప్రతిపక్ష హెూదాపై రాష్ట్ర హెూంమంత్రి సైతం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

## భారత్-పాక్ యుద్ధం ఆపింది నేనే.. నాకు నోబెల్ ఇవ్వాలి

యుద్ధాలను ఆపుతున్నాం. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని మేమే ఆపాం" అని ఆయన స్పష్టం చేశారు. దీన్ని ఎలా సాధించారో వివరిస్తూ, "వాణిజ్యంతోనే దీన్ని ఆపాను. ఇరు దేశాల నేతలంటే నాకు గౌరవం ఉంది. కానీ, 'మీరు యుద్ధానికి దిగితే మేం ఎలాంటి వాణిజ్యం చేయబోం' అని నేను వారికి స్పష్టం చేశాను. వారి వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి. దాంతో వారు యుద్ధం ఆపేశారు" అని ట్రంప్ వివరించారు. కేవలం భారత్-పాకిస్థాన్ మధ్యే కాకుండా, థాయ్‌లాండ్-కంబోడియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్, సెర్బియా-కొసోవో సహా మొత్తం ఏడు యుద్ధాలను తాను ఆపినట్లు ట్రంప్ పేర్కొన్నారు. తాను ఆపిన వాటిలో 60 శాతం వాణిజ్య సంబంధాల ద్వారానే సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ బహుమతి వస్తుందని కొందరు తనతో అన్నారని చెబుతూ, "మరి నేను ఆపిన ఈ ఏడు యుద్ధాల సంగతేంటి? నాకు ప్రతిదానికీ ఒక నోబెల్ బహుమతి రావాలి కదా?" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, అందుకే రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించడం సులభమని తాను భావించానని, ఏదో ఒక విధంగా దాన్ని కూడా పరిష్కరించి తీరతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## హైడ్రా కూల్చివేతల్లో ఉద్రిక్తత.. ఎందుకంటే..

హైదరాబాద్, సెప్టెంబరు 21 : గాజులరామారంలో ఇవాళ(ఆదివారం) హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఈ కూల్చివేతల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. గాజులరామారం పరిధిలోని ప్రభుత్వ సర్వే నెంబర్ - 307లో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు. గాజులరామారం పరిధిలోని దేవేంద్రనగర్, బాలయ్య నగర్, హబీబ్ నగర్ కాలనీలో కూల్చివేతలు చేపట్టింది హైడ్రా. హబీబ్ నగర్‌లో కూల్చివేతలు చేపట్టిన సిబ్బందిపై ఎదురు దాడికి దిగారు బస్తీ వాసులు. బందోబస్తులో ఉన్న పోలీసులతో పాటు, కూల్చివేతలు చేపట్టిన హైడ్రా జేసీబీలపై రాళ్ల దాడి కురిపించారు బస్తీ వాసులు. రాళ్లదాడిలో పోలీసు అధికారితో పాటు, జేసీబీ అద్దాలు పగిలాయి. వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ దాడికి కారణమైన వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కూల్చివేతలు జరిగే ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా, గాజులరామారంలో ఆదివారం హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. సర్వే నెంబర్ -307లో అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తుంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కూల్చివేతలను అడ్డుకున్నారు స్థానికులు. స్థానికులకు, హైడ్రా అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ ఇళ్లను కూల్చి వేస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవేందర్ నగర్, బాలయ్య బస్తి, పోచమ్మ బస్తీలు వందలాది ఇళ్లను నేలమట్టం చేసింది హైడ్రా. ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకుంది హైడ్రా.


## అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు.. మేడారంపై
## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశం

తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి. అయితే, అమ్మవార్ల గద్దెలను (రాతి రూపాలు) మాత్రం యథాతథంగా, ఎలాంటి మార్పులు చేయకుండా ఉంచాలి," అని ఆయన స్పష్టం చేశారు. మేడారంలో నిర్మించే స్వాగత తోరణాలు, ఇతర కట్టడాలన్నీ గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఆలయ పరిసరాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలను నాటాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వి. వెంకట నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరామ్ నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు. 2026 నాటికి మేడారం జాతరను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా, భక్తులకు ఆధునిక సదుపాయాలతో నిర్వహించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# మంత్రి లోకేశ్ చొరవ - కూలీ పనులకు వెళ్తున్న విద్యార్థి తిరిగి బడికి

మొదటి పేజి తరువాయి

మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన జెస్సీ దీన గాథపై అధికారులతో మాట్లాడారు. చిట్టి తల్లి జెస్సీకి కేజీబీవీలో సీటు వస్తుందని, తను నిశ్చింతగా చదువుకోవాలన్నారు. పరిస్థితులు ఏమైనా కానీ పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరమని చెప్పారు. విద్యకు పిల్లలను దూరం చేయొద్దని తల్లిదండ్రులను వేడుకుంటున్నట్లు తెలిపారు. చిట్టి తల్లీ నిశ్చింతగా చదువుకో : పిల్లలను బడికి పంపితే తల్లికి వందనం వస్తుంది, చక్కనైన యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు ఇస్తున్నామన్నారు. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామని వివరించారు. మనబడిలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. పిల్లల భద్రత -భవితకు భరోసానిచ్చే బడికి మించిన సురక్షిత ప్రదేశం లేదని స్పష్టం చేశారు. "చిట్టి తల్లీ నిశ్చింతగా చదువుకో, కేజీబీవీలో సీటు ఇప్పించే బాధ్యత నాది" అని మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఏం జరిగిందంటే? : కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన మీనిగ కుమార్, సంతోషమ్మలకు



ముగ్గురు సంతానం. వీరిది నిరుపేద దళిత కుటుంబం. గ్రామంలో సెంటు పొలం లేదు. వలస వెళ్తేగాని కుటుంబం గడవని పరిస్థితి. ఏదిఏమైనా మొక్కవోని సంకల్పంతో ముగ్గురు పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలని ఆ దంపతులు కలలు కంటున్నారు. పెద్ద కుమారుడు ప్రభాస్ ఏడో తరగతి నందవరం ప్రభుత్వ హాస్టల్లో ఉంటు చదువుతున్నాడు. మూడో కుమార్తె మను గ్రామంలోనే ప్రభుత్వం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. రెండో కుమార్తె జెస్సీ గతేడాది ఐదో తరగతి పూర్తిచేసింది. గ్రామంలో ఐదో తరగతి వరకే ఉంది. ఆరో తరగతిలో చేర్పించేందుకు చిలకలడోణలో ఉన్న కేజీబీవీలో దరఖాస్తు చేశారు. సీటు రాలేదు. జిల్లా ఉన్నతాధికారులను కలిసినా ప్రయోజనం లేకుండాపోయింది. వేరే ఊర్లో పెట్టి చదివించే స్థోమత ఆ కుటుంబానికి లేకపోవటంతో తమ వెంటే పత్తి పనులకు తీసుకెళ్లారు. తెలంగాణలో నెల రోజులు పత్తి పొలంలో పనులు చేసి వర్షాలు ఉండటంతో రెండు రోజుల క్రితం స్వగ్రామానికి చేరుకున్నారు. చదువు కోవాలని ఉంది కేజీబీవీలో సీటు ఇప్పిస్తే చదువుకుంటానని జిల్లా అధికారులను ఆ విద్యార్థిని వేడుకుంది. విషయం తెలుసుకున్న మంత్రి లోకేశ్ విద్యార్థినికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బాధితుల కుటుంబాల్లో వెలుగులు : ఇప్పటికే మంత్రి లోకేశ్ ఎంతో మంది విద్యార్థులు, సాధారణ ప్రజలు, ఉద్యోగులు, బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో దగాపడ్డ వారిని ఆదుకోవడంలో తనదైన ముద్ర చూపుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ప్రభుత్వ యంత్రాంగం, టీడీపీ-ఎన్నారై విభాగం నేతల సమన్వయంతో ఎంతో మంది బాధితుల కుటుంబాల్లో వెలుగులు నింపారు.

# గద్దల రాజ్యం ప్రైవేట్ లిమిటెడ్!



"నెహ్రూ ఒక ఫ్యూడల్. ఆయనకు బాగా డబ్బులున్నాయి. లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు ఆయన ఏ గేట్ దగ్గరికి వెళ్తే అక్కడికో కారు వచ్చేది. ఆయన అనుసరించిన విధానాల వలన సింగపూర్‌తో మనం పోటీపడలేక పోయాము. సింగపూర్ తొలి ప్రధాని లీ క్వాన్ యూ పోటీదారి ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారు. నెహ్రూ వల్ల మనం సింగపూర్‌తో పోటీపడలేకపోయాము." ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేసినట్టు ఆయనకు బాకా ఊదే మీడియాలో రిపోర్టయింది. బ్రిటిష్ వలస పాలన సంకెళ్లు తెగగొట్టడానికి మొట్ట మొదటిసారిగా లాహెూర్ కాంగ్రెస్ సభలో 'పూర్ణ స్వరాజ్' శంఖా రావం చేసినవాడు నెహ్రూ. తొలి ప్రధానిగా పంచవర్ష ప్రణాళి కలు వేసి నవభారత సౌధ నిర్మాణానికి ఇటుకలు పేర్చిన వాడాయన. అంతర్జాతీయ వేదికపై రష్యా అమెరికా కూటము లకు దీటుగా ప్రవర్ధ స్వతంత్ర దేశాలను కూడగట్టి 'అలీనోద్య మా'న్ని నిర్మించిన ప్రపంచస్థాయి నేత నెహ్రూ. అటువంటి నెహ్రూ గురించి ఐఏఎస్ శిక్షణ పొందిన వారికి తాను చెప్పేది తప్ప ఇంకేమీ తెలియకపోవచ్చునుకోవడం బాబు ఆత్మవిశ్వాసా నికి ఓ మచ్చుతునక అనుకోవాలి. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి అనేక గేట్లుంటాయి. ఆయన ఏ గేటులోంచి బయటికి వస్తారో తెలియదు గనుక ప్రతి గేటు దగ్గరా ఒక కారుండేదని బాబు చెబుతున్నారు. అంత డబ్బున్న వాడు గనుక ఆయన 'ఫ్యూడల్' అంటున్నారు. బాగా డబ్బున్న వాళ్లను 'ఫ్యూడల్స్' అనాలేమో! ఈ థియరీ ప్రకారం బోలెడంత డబ్బున్న ఎలాన్ మస్క్, అంబానీ వంటి వాళ్లంతా పెద్దపెద్ద ఫ్యూడల్స్ అనుకోవాలి. బాబు ప్రేమించే సింగపూర్‌లో పెద్దసంఖ్యలో బిలియనీర్లు, మిలియనీర్లు ఉన్నారు కాబట్టి అక్కడున్నది ఫ్యూడల్ వ్యవస్థేమో! సరే, ఈ జ్ఞానామృత సేవనాన్ని పక్కన బెడితే... నిజంగానే నెహ్రూ సంపన్నుడు. ఆయన తండ్రి మోతీ లాల్ నెహ్రూ ఒక విజయవంతమైన న్యాయవాదిగా రెండు చేతులా ఆర్జించారు. అలహాబాద్ (ప్రస్తుత ప్రయాగ్‌రాజ్)లో ప్యాలెస్ లాంటి 'ఆనందభవన్'ను నిర్మించుకున్నారు. అనంతర కాలంలో ఆ ప్యాలెస్ స్వాతంత్ర్యోద్యమానికీ, కాంగ్రెస్ కార్యకలా పాలకూ కేంద్ర స్థానంగా మారింది. లండన్‌లో నెహ్రూ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రతిష్ఠాత్మకమైన హారో స్కూల్‌లో జరిగింది. కాలేజీ చదువు ట్రినిటీ కాలేజీలో! ఇది కేంబ్రిడ్జి యూనివర్సిటీలో భాగం. ఆక్స్‌ఫర్డ్ కాదు. తర్వాత బారిస్టర్ శిక్షణ కూడా నెహ్రూ తీసుకున్నారు. చంద్రబాబు చెప్పిన 'గేటుకో కారు' అనే చందమామ కథను ఎక్కడి నుంచి సంగ్రహించారో తెలియదు. ప్రామాణిక గ్రంథాల్లో ఈ కథ ఎక్క డైనా ఉన్నదేమో అది చదివినవాళ్లే చెప్పాలి. బాబు జ్ఞానబోధ విన్న ఐఏఎస్‌లు, అధికారులంతా చరిత్ర ప్రసిద్ధిగన్న నెహ్రూ ప్రసంగం 'ట్రిస్ట్ విత్ డెస్టినీ' పాఠాన్ని చదివే ఉంటారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి అర్ధరాత్రి జాతినుద్దేశించి ఆయన ప్రసంగించారు. 'అర్ధరాత్రి ప్రపంచమంతా నిద్రిస్తున్న వేళ స్వాతంత్ర్యో ద్యమ లక్ష్యాల సాధన కోసం భారత్ మేల్కొంటున్నది. పేదరికం లేని, అసమానతలకు తావు లేని, రోగాలు రొష్టులెరుగని, అజ్ఞా నాన్ని పారదోలే వ్యవస్థను నిర్మించుకోవడమే జాతి లక్ష్యమ'ని నెహ్రూ ప్రకటించారు. ఇందులో 'ఫ్యూడలిజం' ఎక్కడ ఉన్నదో, పెత్తందారీతనమెక్కడ ఉన్నదో అధికారులే వెతికి పట్టుకోవాలి. సువిశాలమైన, వైవిధ్యభరితమైన, బహుళ సంస్కృతుల నిలయ మైన, అత్యధిక జనాభా కలిగిన భారత్ అభివృద్ధి గమనాన్ని ఒక చిన్న సిటీ స్టేట్ సింగపూర్‌తో పోల్చడం ఏ రకంగా విధాయకమో విజ్ఞులైన అధికారులు గ్రహించే ఉంటారు. ప్రభుత్వ ఉద్దేశాలను వివరించడానికి, ప్రభుత్వ నిర్ణయాల అమలుకు కార్యోన్ముఖులను చేయడానికి కలెక్టర్ల సమావేశాలను ఏర్పాటు చేస్తుంటారు. ఇటువంటి అధికారిక సమావేశాలను రాజకీయ వేదికలుగా మార్చడం తగునా? దేశ తొలి ప్రధానిని కించపరిచే ఉపన్యాసాలు చేయడం సమంజసమేనా? నెహ్రూ అమలు చేసిన డెమొక్రటిక్ సోషలిస్టు విధానాలు ప్రైవేట్ వ్యాపా రులకు ఊడిగం చేసే నేటి పాలకులకు నచ్చకపోవచ్చు. కానీ, వారసత్వంగా వచ్చిన విలాసవంతమైన జీవితాన్ని కాలదన్ను కొని స్వాతంత్ర్యోద్యమంలో ఒక ముఖ్య సేనానిగా పాల్గొని పదేళ్లకు పైగా జైలు జీవితం గడిపిన త్యాగధనుడిగానైనా ఆయన్ను గుర్తించి గౌరవించాలి కదా! 'సంఘ్ పరివార్'కు ఆది నుంచి నెహ్రూతో సిద్ధాంతపరమైన విభేదాలున్నాయి. చాలా కాలంగా అధికారంలో ఉండి అన్ని హంగులూ అమర్చుకున్నందువల్ల నెహ్రూ వ్యక్తిత్వ హనన కార్యక్రమాన్ని కేంద్ర సర్కార్ పెద్దయెత్తున చేపట్టింది. వాళ్లను సంతృప్తి పరిచే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రా ఎన్డీఏ కూటమిలోని భాగస్వాములు ఒకరితో ఒకరు పోటీపడు తున్నట్టున్నారు. బీజేపీ వాళ్లను మించి వీర సనాతనవాదిగా చలామణీ కావడానికి ఇటీవల పవన్ కల్యాణ్ పడిన పాట్లను కూడా గుర్తుకు తెచ్చుకోవాలి. నెహ్రూ విధానాల మీద నిందా ప్రచారం చేయడానికి బీజేపీ వాళ్లు రకరకాల వేదికల్ని ఉపయోగించుకున్నారే గాని, చంద్రబాబు మాదిరిగా ఐఏఎస్‌ల సమావే శాన్ని మాత్రం ఉపయోగించుకున్నట్టు లేదు. ఈ రకంగా బాబు వాళ్లకు ఓ కొత్త దారిని చూపించాడనుకోవాలి. చంద్రబాబు పార్టీతో అంటకాగే అలవాటున్న ఆంధ్ర, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా చంద్రబాబు వ్యాఖ్యల్ని ఖండించకపోవడం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. ఇంతకూ బాబు చెబుతున్నట్టు దేశంలో అభివృద్ధి రాహిత్యా నికి కారణమైన నెహ్రూ విధానాలేమిటి? రెండు శతాబ్దాల వలస దోపిడీ అనంతరం భారత్ ఆర్థికంగా చిక్కి శల్యమైంది. యూరప్ పారిశ్రామిక విప్లవం తర్వాత దేశంలో కొత్తగా పరిశ్రమలు రాకపోగా పాతకాలపు పరిశ్రమలు, చేతివృత్తులు మూల పడ్డాయి. బ్రిటన్‌కు ముడిసరుకుల పంపిణీ చేసే దేశంగా మిగిలి పోయింది. ఫలితంగా స్వదేశీ పెట్టుబడిదారీ వర్గం అభివృద్ధి చెందలేదు. అందువల్ల భారీ పరిశ్రమల్ని, రైల్వేలు, నీటిపారు దల ప్రాజెక్టుల వంటి వాటిని ప్రభుత్వమే తలకెత్తుకోవలసి వచ్చింది. స్వదేశీ పెట్టుబడిదారీవర్గం నిర్వహించగలిగిన పరిశ్ర మల స్థాపనకు వారికి అనుమతులివ్వడం జరిగింది. ప్రభుత్వ రంగం, ప్రైవేట్ రంగం పక్కపక్కనే పనిచేయడం వల్ల ఉద్యోగులు, కార్మికుల ఉద్యోగ భద్రత పెరిగింది. మెరుగైన వేతనాలు, సౌకర్యాలు పెరిగాయి. ప్రభుత్వ రంగ సంస్థల వల్ల ఒక కొత్త మధ్యతరగతి వర్గం తయారైంది. కాలక్రమంలో ప్రైవేట్ రంగంలో పరిశ్రమల స్థాపనకు లైసెన్స్‌రాజ్, రెడ్ టేపిజమ్ ఆటంకంగా మారాయనే విమర్శలు మొదలయ్యాయి. నిజంగానే ఆ కాలంలో (1947%-%1991) ఆర్థిక వృద్ధి రేటు నాలుగు శాతానికి మించి పెరగలేదు. ఫలితంగా ఉద్యోగాల కల్పన మందగించింది. అయితే ఇందుకు ప్రభుత్వ రంగం కారణం కాదు. కాలానుగుణంగా ప్రభుత్వాలు వ్యవహ రించి ఎగుమతి దిగుమతుల్లో ప్రొటెక్షనిస్టు పద్ధతులను సంస్కరించి, కొంతమేరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించి, లైసెన్స్ రాజ్ %-% రెడ్ టేపిజాలను నియంత్రించి ఉంటే సరిపోయేదనే అభిప్రాయాలున్నాయి.

# లంబాడీలు వలసవాదులా.. స్థానికులా? బంజారాల వాస్తవ చరిత్ర

భారతీయ సమాజంలో తరతరాలుగా వివక్షకు, అపోహలకు గురైన వర్గాల్లో బంజారాలది ఒక ప్రత్యేకమైన చరిత్ర. ఒకప్పుడు పృథ్వీరాజ్ చౌహాన్ సైన్యంలో పోరాడిన వీరులుగా, తర్వాత మొఘలుల దాడులకు అడవులు పట్టిన అభాగ్యులుగా, ఆపై బ్రిటీష్ పాలనలో 'క్రిమినల్ ట్రైబ్స్'గా ముద్ర వేయబడిన దొంగలుగా, నేటి సమాజంలో వలసవాదులుగా అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. ఈ ఆరోపణలు ఎంతవరకు నిజం? చట్టం, చరిత్ర ఏం చెబుతున్నాయి? ఈ విషయాల గురించి క్షుణ్ణంగా పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయి..

విదేశాల్లో వలస వ్యతిరేక నిరసనల నుండి భారతదేశం నేర్చుకోవాల్సిన పాఠాలు..

ఒకే భాష, ఒకే రకమైన తండా జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలు, వస్త్రధారణ కలిగి ఉన్న గోర్ బంజారాలను బ్రిటిష్ ఇండియా కాలంలోనే గిరిజనులుగా గుర్తిం చారు. అయితే స్వాతంత్ర్యం వచ్చాక ఆర్థిక సమానత్వం కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరిచారు. అయితే ఈ గోర్ బంజారాలు దేశంలోని వివిధ ప్రదేశాల్లో వేరువేరు తెగ పేరుతో ఉండటం వల్ల వారిని ఒకే వర్గంగా చేర్చడంలో సమస్యలు తలెత్తాయి. అందుకే వీరందరూ దేశంలోని వివిధ ప్రదేశాల్లో గిరిజన తెగగా కాకుండా ఇతర వర్గాల్లో ఉంటూ కటిక దరిద్రాన్ని, దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. అంతే కాని మొదటి నుండి గోర్ బంజారాలు గిరిజనులు కాదని అనడం సత్యదూరం.

సాహిత్యంతో సాంఘిక సంస్కరణ చేసిన మహాకవి

వ్యాపారస్తులను.. దొంగలుగా చిత్రీకరించి

1857 సమయంలో దేశంలోని ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, వేష భాషలు కలిగి ఉన్న బంజారాలు వ్యాపారం చేసేవారు. బ్రిటీష్ వారు భారతదేశ సంపదను వారి దేశానికి తరలించడానికి రైలు మార్గాలు, జాతీయ రహదారులు వేయడానికి పూను కున్నారు. నాడు బంజారాలు ప్రయాణించిన మార్గాలే రైలు మార్గాలుగా, జాతీయ రహదారులుగా ఏర్పడ్డాయి. దీంతో వీరి వ్యాపారం పూర్తిగా దెబ్బతిని వారి జీవనమే కష్ట తరమైంది. అయితే దేశ సంపదను ఆంగ్లేయులు రైళ్లు, జాతీయ రహదారుల ద్వారా తరలించడం మొదలుపెట్టాక బంజారాలు వాటిపై దాడి చేసి ఆ సంపద దేశ సరిహద్దులు దాటకుండా అడ్డగించేవారు. సంపదను తరలించడం కష్టంగా భావించిన ఆంగ్లేయులు, వారిపై కక్షగట్టిన బ్రిటీషులు భారత గోర్ బంజారాల తండా వ్యవస్థను దెబ్బతీసి, తండా నాయక్‌ల మధ్య చిచ్చు పెట్టి, జాతి ఐకమత్యాన్ని దెబ్బతీస్తూ, ఎదిరించిన వారిని కట్టడి చేయడానికి నాటి బ్రిటీష్ ఇండియా ప్రభుత్వం వారిని క్రిమినల్స్‌గా చిత్రీకరించి 'క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ ఆఫ్ 1871' జాబితాలో చేర్చి దొంగలుగా చిత్రీకరించి హింసించారు. దీని ద్వారా క్రిమినల్ ట్రైబ్స్‌గా ఆంధ్ర, తెలంగాణ ప్రాంత లంబాడీలనే కాదు, మొత్తం భారత బంజారాలను నాటి బ్రిటీష్ ప్రభుత్వమే గిరిజనులుగా గుర్తించింది.

సామాజిక న్యాయం కోసం ఎదురుచూస్తున్న దళిత వాడ

చట్టపరమైన వివక్ష

మద్రాసు ప్రెసిడెన్సీలోని ఆంధ్ర ప్రాంత సుగాలీలు/లంబాడీలను ఎస్టీల జాబితాలో చేర్చారు. అయితే, అప్పటి హైదరాబాద్ సంస్థానంలో 13 గిరిజన తెగల్లో లంబాడీలు గిరిజన తెగగా ఉన్నప్పటికీ, భారత యూనియన్‌లో విలీనం కాకపోవడం వల్ల హైదరాబాద్ సంస్థాన ప్రాంత లంబాడీలను భారత యూనియన్‌లో గిరిజన జాబితాలో చేర్చలేదు. అయితే బ్రిటిష్ కాలంలో క్రిమినల్ ట్రైబ్స్‌గా నోటిఫై చేసిన తెగలను భారత ప్రభుత్వం డి-నోటిఫై చేసి 'డి-నోటిఫైడ్ ట్రైబ్స్ ' అనే కొత్త గిరిజన జాబితాను రూపొందించింది. ఎస్సీ/ఎస్టీలతో సమానం గా అభివృద్ధి చేయడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన జాబితాలో లేని లంబాడీలను డీఎస్టీ జాబితాలో చేర్చి విద్య, ఉద్యోగాల్లో హక్కులను కల్పించాయి. ఉమ్మడి రాష్ట్రంలో వీరందరూ ఒకే రాష్ట్రంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారైనప్పటికీ, ఆంధ్ర ప్రాంత సుగాలీలు/లంబాడీలు గిరిజనులుగా, తెలంగాణ ప్రాంత లంబాడీలు డినోటిఫైడ్ ట్రైబ్స్ గా, ఆపై 1975లో వెనుకబడిన తరగతులుగా 20 సంవత్సరాలు వివక్షకు గురయ్యారు. ఈ వివక్షను తొలగించడానికి లూనావత్ నర్సింగ్ నాయక్, వాగ్యా నాయక్, రమణీబాయి, స్వామీ నాయక్ మొదలైన వారి నాయకత్వంలో అనేక ఉద్యమాలు నిర్వహించారు.

తెలుగు సినిమా పరిశ్రమ ఐటీ రంగం స్థాయికి ఎదగాలంటే..

వలసవాదులా.. స్థానికులా?

ఆ ఉద్యమాల ఫలితంగా, భారతదేశంలోని అనేక రాష్ట్రాల నుండి కొన్ని కులాలు, జాతులను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చాలని, తీసివేయాలని వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించడానికి అనిల్ కే చంద్ర సారథ్యంలో 33 మంది పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక ఉన్నత స్థాయి జాయింట్ పార్లమెంటు కమిటీని నియమించారు. 'ఏరియా రిస్ట్రిక్షన్ రిమూవల్ బిల్లు-1976' ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంత లంబాడీలు డిఎస్టీలుగా, అదే రాష్ట్రంలోని అదే సామాజిక వర్గానికి చెందిన బంజారాలు/ సుగాలీలు గిరిజనులుగా ఉండకూడదని, అలా ఉన్న వారిని ఎస్టీ వర్గంలో ఉండే విధం గా బిల్లు తెచ్చారు. ఈ బిల్లు ద్వారా తెలంగాణలోని

## రాబోయే 3 గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు..

హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో 3 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రంగారెడ్డి, యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ, వరంగల్, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నెల 22న నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవణ శాఖ తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ నెల 25వ తేదీ నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. తదుపరి ఆ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈ నెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27 నాటికి తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు.

## కశ్మీర్ సమస్య తేలకుండా
## భారత్‌తో సత్సంబంధాలు అసాధ్యమన్న షెహబాజ్

అది పగటి కలలు కనడమే అవుతుందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరయ్యే ముందు లండన్‌లో ఆయన ప్రవాస పాకిస్థానీలతో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనాలంటే కశ్మీర్ అంశాన్ని తేల్చాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. "భారత్, పాకిస్థాన్ పొరుగు దేశాలు. మనం కలిసే జీవించాలి. కానీ కశ్మీరీ ప్రజల త్యాగాలు వృథా కారాదు. వారి రక్తం ప్రవహిస్తున్నంత కాలం శాంతి సాధ్యం కాదు. భారత్ సహకరించే ధోరణిలో కాకుండా యుద్ధ వైఖరితో వ్యవహరిస్తోంది" అని షెహబాజ్ విమర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై అంతర్జాతీయ దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో భారత్‌తో జరిగిన నాలుగు యుద్ధాల వల్ల తమ దేశం బిలియన్ల కొద్దీ డాలర్లను నష్టపోయిందని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ డబ్బును పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు చేసి ఉంటే దేశం ఎంతో అభివృద్ధి చెందేదని అన్నారు. "మనం ప్రేమతో, పరస్పర గౌరవంతో జీవించాలా లేక పోరాటాలతోనే కొనసాగాలా అన్నది మన చేతుల్లోనే ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని గాజాలో జరుగుతున్న పరిణామాలతో షెహబాజ్ పోల్చారు. గాజాలో 64 వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కశ్మీర్, గాజా రెండు సమస్యలపైనా అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## నాటుసారా దేశీదారు తయారీ  పై ఉక్కు పాదం....




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు దసరా పండుగ ను పురస్కరించుకుని జిల్లాలో ప్రొహిబిషన్ %ౘ% ఎక్సైజ్ స్టేషన్ ఆసిఫాబాద్ పరిధిలో ఎక్కడైనా దేశీదారు నాటుసారా తయారీ కానీ విక్రయాలు కానీ రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఇటువంటి అక్రమ కార్యక్రమాలు మీ పరిధిలలో జరిగినట్లయితే సమాచారం ఇవ్వాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్  ఎస్ రమేష్ కుమార్  విజ్ఞప్తి చేశారు సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంటాయని వారు ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్నారు  చట్ట విరుద్ధమైన సమాచారం ఏమైనా ఉంటే 8712658783 నంబర్ కి లేదా ఎక్సైజ్ స్టేషన్ లో కానీ పిర్యాదు చేయాలని కోరారు దసరా పండుగ పండగ సందర్భంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు  గస్తీ కాస్తున్నట్లు  మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపినారు ఈ డ్రైవ్ లో భాగంగా రెబ్బెన మండలంలోని జక్కులపల్లి గ్రామంలో 25 గుడుంబా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తుంగెడ గ్రామంలో నాలుగు లీటర్ల సారాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు వారి ఇరువురు దగ్గర నుండి ఇకపై చట్ట వ్యతిరేకమైన చర్యలు చేయబోమని బాండ్వార్  చేసినట్లుగా తెలిపారు గుడుంబా తయారు చేసిన వారి పై విక్రయించిన వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## తండాల బాట పట్టిన లంబాడి పెద్దలు



**అక్షరవిజేత  చిన్నగూడూరు :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో28నా జరిగే లంబాడీల ఆత్మ గౌరవ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నగూడూర్ మండలంలోని వివిధ తండాల గ్రామపంచాయతీ గిరిజన లంబాడ నాయకులతో మీటింగ్ నిర్వహించి కరపత్రం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా చిన్నగూడూరు మండల సేవాలాల్ సేన అధ్యక్షులు బాదావత్ సురేష్ మాట్లాడుతూ జాతి ఐక్యతను చాటుదాం మానుకోట పార్లమెంట్ లో నంగారా మొగిద్దాం అన్నారు. కార్యక్రమంలో కరే ధారాసింగ్,సర్యా యాకీహుస్సేన్,చిరంజీవి,నాగార్జునమంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై ఆంక్షలు పోస్టర్ల తొలగింపు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోకి మీడియాకు అనుమతి పై ఆసుపత్రి సూపరిండెంట్ ఆంక్షలు విధిస్తూ ఆసుపత్రి గోడలపై వేసిన పోస్టర్లను శనివారం సాయంత్రం తొలగించారు గత నాలుగు రోజుల క్రితం మీడియాపై ఆంక్షలు విధిస్తూ జిల్లా ఆసుపత్రి గోడలపై పోస్టర్లు వేయగా జర్నలిస్టు సంఘాలు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడానికి నిర్ణయించాయి ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా సోమవారం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి జర్నలిస్ట్ సంఘాలు నిర్ణయించాయి దీంతో దిగొచ్చిన ఆసుపత్రి సిబ్బంది గోడలపై అంటించిన పోస్టర్లను తొలగించారు ప్రజాస్వామ్యంలో మీడియాపై ఆంక్షలు విధించడం సరైనది కాదని జర్నలిస్టు సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్న వేళ వారి నిరసనకు ఫలితం వచ్చినట్లయ్యింది ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలోకి మీడియాకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు  జిల్లా ఆస్పత్రిలో గత వారంలో జరిగిన కొన్ని సంఘటనలతో ఆసుపత్రి గోడకు పోస్టర్లు అంటించడం జరిగిందని వాటిని తొలగిస్తున్నట్లు తెలిపారు గతంతో పోలిస్తే ఆసుపత్రిలో సేవలు మెరుగయ్యాయని అయితే ఇతర ఆస్పత్రులతో పోలిస్తే కొంత మౌలిక వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు అయినప్పటికీ జిల్లా ఆస్పత్రిలో ప్రతిరోజు 700 పైగా ఓపి కొనసాగుతుందన్నారు ఉన్న సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువ కావడంతో మీడియా వారికి సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నామని ఇప్పటినుండి అలా కాకుండా ప్రత్యేకంగా ఒక అధికారిని సమాచారం ఇవ్వడానికి కేటాయిస్తున్నట్లు తెలిపారు మీడియా వారికి కావలసిన సమాచారం సదరు అధికారి దగ్గర నుండి తీసుకోవచ్చని వివరించారు  జిల్లా ఆస్పత్రికి మరింతమంది రోగులు వచ్చే విధంగా మీడియా సహకరించాలని కోరారు

## తెలంగాణ ఆడబిడ్డలందరికీ

## “బతుకమ్మ “పండుగ శుభాకాంక్షలు

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**అక్షర విజేత ఖమ్మం:-** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ ఆడ బిడ్డలందరికీ ‘బతుకమ్మ’ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే అతి గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు.  తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తుమ్మల  ఆకాంక్షించారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు ఆట పాటలతో వైభవంగా సాగే బతుకమ్మ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ  తుమ్మల  గౌరమ్మ తల్లిని ప్రార్థించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు

## పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన:ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎడవెల్లి గ్రామానికి చెందిన పత్తి సుజాత  భర్త తిరుపతి కు సిఎంఆర్ఎఫ్ చెక్కు 14,000-00 పద్నాలుగు వేయిల రూపాయలను కుమురంభీం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కుమురంభీం జిల్లా ఆర్టీఏ మెంబర్ రెబ్బెన కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ అందజేశారు జిల్లా అధ్యక్షులు ప్రసాదన్న మాట్లాడుతూ సీఎంఆర్ఆఫ్ పేదలకు వరం అంటూ తెలిపారు. ఎన్ఎస్ యు.ఐ జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ యువ నేత పుదారీ హరీష్ మండల యువ నాయకులు సోనాలే సంతోష్ బాబు ఎన్ఎస్.యు.ఐ మండల వైస్ ప్రెసిడెంట్ మనేంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత






### క్రీడలతోనే మానసిక శరీరక ఆరోగ్యం.

### గ్రామీణ స్థాయిలో క్రీడల మైదానం ఏర్పాటు దిశగా కసరత్తు.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో వారు అత్యుత్తమంగా రాణించేలా చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. ఆదివారం  జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేన రెడ్డి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస గౌడ్ అధ్యక్షత.వహించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు ముఖ్య అతిథులు ప్రముఖ క్రీడాకారుడు, హాకీ దిగ్గజం మేజర్  ధ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, క్రీడా జ్యోతిని వెలిగించారు.  జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహబూబ్నగర్, ఆదిలాబాద్ జట్ల మధ్య ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో జిల్లా నుంచి మెన్స్ ఉమెన్స్ రెండు జట్లు చొప్పున మొత్తం 20 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.  ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో  రూ.800 కోట్లు క్రీడలకు కేటాయించిందని చెప్పారు. రాష్ట్రంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. సెపక్ తాక్రా క్రీడకు సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని క్రీడకు సంబంధించిన అసోసియేషన్ వారు తమకు నివేదిక ఇస్తే మలేషియా నుంచి బంతుల్ని తెప్పించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తామన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలని కల్పిస్తామని, క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించి మెడల్స్ తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.  రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో మైదానాలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు చేస్తోందని చెప్పారు. ఇక వనపర్తి జిల్లాకు రూపాయలు 57 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్ శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పారు. వచ్చే ఏడాదికి వనపర్తి లో ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల కాలంలో విద్యార్థులు క్రీడలు నుంచి దూరం కావడం వల్ల మానసికంగా, శారీరకంగా అనారోగ్యం.పాలవుతున్నారని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని క్రీడల వైపు దృష్టి సాధించేలా ప్రోత్సహించాలన్నారు. క్రీడలు ఎంత ఎక్కువగా ఆడితే అంతగా ఆరోగ్య తెలంగాణ నునిర్మించ గలమని,. అంతేకాకుండా. విద్యార్థులను  ఇతర చెడు వ్యసనాల వైపు మళ్లకుండా కాపాడగలమన్నారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని సాధించేవరకు కష్టపడాలని, గత ఏడాది తెలంగాణ నుంచి పారా ఒలంపిక్స్ లో మెడల్ సాధించిన దీప్తి జీవాంజిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి విద్యాపర్తి మాత్రమే కాదని క్రీడలకు కూడా నిలయమని అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి వనపర్తి వారే కావడం, రాష్ట్ర క్రీడా మంత్రి కూడా ఉమ్మడి పాలమూరు జిల్లా వారే కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. సీఎం రేవంత్ కూడా క్రీడల పట్ల చాలా మక్కువ ఉంటుందని, ఇక్కడే చదువుకొని ఇక్కడే అనేక క్రీడల్లో పాల్గొన్నారన్నారు. క్రీడాకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా హైదరాబాద్లోని క్రీడా ప్రాధికార సంస్థకు వెళ్లి కలిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసిందని, అదేవిధంగా పెద్దమందడి, ఘనపూర్ మండలాలకు మినీ స్టేడియంలో శాంక్షన్ చేసిన సీఎంకు, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలో 9 ఎకరాల్లో క్రికెట్ కోసం స్థలాన్ని కేటాయించినట్లు కూడా ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని విద్యార్థులు చక్కగా చదువుకోవడమే కాకుండా, కొత్తగా ఆడుకొని అన్ని రంగాల్లో రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సెపక్ తాక్రా క్రీడల్లో రాణించి ఇన్కమ్ టాక్స్ విభాగంలో ఉద్యోగాన్ని సంపాదించిన ఘనపురం అమ్మాయి నవతను ఎమ్మెల్యే అభినందించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అందరూ క్రీడల్లో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో సెపక్తక్రా క్రీడల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సెపక్ థాక్రా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి  క్యాంపు కార్యాలయంలో రూ.41 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు అందజేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, తదితరులు.

### ఎంపీ రామ సహాయానికి  కృతజ్ఞతలు తెలిపిన ఉభయ జిల్లాల లబ్ధిదారులు





**అక్షర విజేత ఖమ్మం:-** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి 97 మంది లబ్ధిదారులకు రూ. 41 లక్షలు మంజూరయ్యాయి. కాగా లబ్ధిదారులకు.. ఖమ్మం గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ చెక్కులు అందజేశారు.

**ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతోనే పేదలకు లబ్ధి**

ఈ సందర్భంగా  పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ రఘురాం రెడ్డి  ప్రత్యేక చొరవ చూపి.. అర్హులైన పేదలందరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు.. వేగంగా ఆర్థిక తోడ్పాటు అందేలా చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు.. ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.  ఈ కార్యక్రమంలో  కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండలాధ్యక్షులు బాలాజీ నాయక్, ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షులు అర్వపల్లి శివ, బోడ శ్రావణ్, కాంపాటి వెంకన్న, మైనార్టీ నాయకులు గౌస్, ఐఎన్ టీయూసీ నాయకులు విప్లవ కుమార్, గురుమూర్తి, కరాటే వేణు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ మీటింగ్

## హాల్లో టిపిటిఎఫ్ సర్వసభ్య సమావేశం






**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం జిల్లా జడ్పీ మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన టిపిటిఎఫ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొని టీజీ హైట్స్ ( రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్) గురించి వివరిస్తున్న జిల్లా టీఇజేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు  గుంటుపల్లి. శ్రీనివాసరావు , సహాయ కార్యదర్శి శ్రీ తాళ్లూరి శ్రీకాంత్.

## చింతకాని మండలంలో 24 గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

చింతకాని మండలం గ్రామాల లోని లబ్ధిదారుల వివరాలు:

| గ్రామం. పేరు | లబ్ధిదారుల సంఖ్య | మొత్తం (₹) |
|---|---|---|
| చింతకాని | 6 | 2,26,500 |
| అనంతసాగర్ | 2 | 43,000 |
| బస్వాపురం | 4 | 1,07,500 |
| బొప్పరంపు | 1 | 60,000 |
| చిన్నమండవ | 4 | 1,32,000 |
| గాంధీనగర్ | 1 | 27,500 |
| జగన్నాధపురం | 2 | 68,000 |
| కొదుమూరు | 8 | 2,86,500 |
| కోమట్లగూడెం | 4 | 87,500 |
| లచ్చగూడెం | 5 | 1,78,500 |
| మత్కేపల్లి | 4 | 1,71,000 |
| నాగిలిగొండ | 3 | 76,000 |
| నాగులవంచ | 11 | 3,51,500 |
| నరసింహాపురం | 3 | 92,000 |
| నెరడ | 4 | 1,70,500 |
| పందిళ్ళపల్లి | 5 | 2,00,000 |
| పాతర్లపాడు | 6 | 1,14,000 |
| ప్రొద్దుటూరు | 4 | 1,31,500 |
| రాఘవాపురం | 1 | 60,000 |
| రైల్వే కాలనీ | 2 | 47,500 |
| రామకృష్ణాపురం | 9 | 3,06,000 |
| సీతంపేట | 7 | 1,57,500 |
| తిమ్మినేనిపాలెం | 4 | 1,50,000 |
| వందనం | 4 | 84,500 |
| మొత్తం. | 104 | 33,59,500 |



**అక్షర విజేత చింతకాని :** చింతకాని మండలంలోని 24 గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్న 104 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,59,500/- సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయబడింది.  సీఎం రిలీఫ్ ఫండ్ విడుదలకు సిఫారసు చేసి నిధులు విడుదలకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి  భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు 24 గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.  ఈ నిధులు నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం నుంచి ఉపశమనం కలిగించేందుకు పెద్ద ఆసరాగా నిలుస్తాయని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## కాంగ్రెస్‌లోకి ముదిరాజుల జల్లు

### మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 40 కుటుంబాల చేరిక.



**అక్షర విజేత ఖమ్మం :** పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తి రోజురోజుకి  పెరుగుతున్నది. తిరుమలాయపాలెం  మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ముదిరాజు వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.  తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు  జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుని వస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, నాయకులు జడల రమేష్, చీకటి శ్రీను, బాజా సత్యనారాయణ, నేలమర్రి నాగేందర్, సోమనబోయిన మహేష్, మల్లారపు యాకన్న, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంజిల్లాఫొటోగ్రాఫర్స్అసోసియేషన్ అధ్యక్షుడు మారగాని వెంకట్ ఇంట్లో అగ్నిప్రమాదం






**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోనే 16వ డివిజన్ కొత్తూరు నర్సరీ సమీపంలోని నాగం వారి నగర్ లో అగ్నిప్రమాదం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగాని వెంకట్ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు 25 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంటున్న యజమాని ఉదయం ఎనిమిది గంటల సమయంలో చోటుచేసుకున్న ప్రమాదం ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇచ్చిన యజమాని  ఫైర్ ఇంజన్లు వచ్చేలోపే అగ్నికి ఆహుతైన వస్తువులు, విలువైన పత్రాలు హై వోల్టేజ్  ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది.

# రాజకీయ లబ్ధి కోసం విమర్శిస్తే సహించేది లేదు

పది ఓట్లు లేనోళ్లు కూడా మాట్లాడటం చూస్తే జాలేస్తుంది

పనికిమాలిన ఆరోపణలుచేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు

తాజా మాజీ సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** రాజకీయ లబ్ధి కోసం విమర్శిస్తే సహించేది లేదు తమ స్థలాలకు గతంలోనే కోర్టు క్లీన్ చీటీ ఇచ్చింది అని పనికిమాలిన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తాం అని బిఆర్ఎస్ బూరుగుపల్లి తాజా మాజీ సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం తమపై విమర్శలు చేస్తే సహించేది లేదని ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువల పేరిట తమ కుటుంబాన్ని వివాదంలోకి లాగుతే బిజెపి నేతలపై పరువు నష్టం దావా వేస్తామని వంటేరు విజయవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నీళ్లకు ప్రతాప్ రెడ్డి వెంచర్ కు ఎలాంటి సంబంధం లేదు అని తెలిపారు.మత్తడి నీళ్లకు వెంచర్ కు కిలోమీటర్ దూరం ఉంది అని తెలిపారు.మత్తడి నీళ్లు వెళ్లే మార్గం పార్థివేశ్వర నగర్ లో ఉండేది కానీ అప్పుడున్న మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అవినీతి మత్తుల జోగుతూ ఎంతసేపు ప్లాట్ల మీద ఫామ్ హౌస్ ల నిర్మాణాల మీద ఉన్న శ్రద్ధ ఆరోజు గజ్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో లేదన్నారు. భాస్కర్ తన హయాంలో అభివృద్ధిని గాలికి వదిలేసి అవినీతికి అక్రమాలకు పాల్పడి మీ హయాంలో కల్వర్టులు మూసుకుపోయిన కూడా భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుందన్న విషయం తెలిసి కూడా పట్టించుకోకుండా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. ఆరోజు మీరు చేసిన ఘనత వల్లే ఈరోజు ప్రజ్ఞాపూర్ ఊర చెరువు నీళ్లు రోడ్లపైకి వస్తున్నాయని తెలిపారు దాని పాపం మీదేనన్నారు.మీకు దమ్ము ధైర్యం ఉంటే ఇప్పటికైనా పార్థివేశ్వర నగర్ ప్రజ్ఞాపూర్ మత్తడి కల్వర్టు పనులకు మీ ఎంపీ నిధుల తీసుకువచ్చి కల్వర్టు పనులను పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులకు సవాల్ విసిరారు. ఇప్పటికీ వరకు మీ ఎంపీ నిధుల నుండి ఒక్కరూపాయి అయినా గజ్వేల్ అభివృద్ధికి తీసుకువచ్చార అని ప్రశ్నించారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వం కల్వర్టు పనులకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే ప్రస్తుతమున్న ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు.గాడిపల్లి భాస్కర్ మీరు మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు మీరు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మీరు చేసిన అక్రమ అవినీతిలను కప్పిపుచ్చుకోవడానికి కల్వర్టుల మూసివేతకు కారణమైన అప్పటి మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ రాజకీయ లబ్ధి పొందాలని ఉద్దేశంతో చేస్తున్న అవగాహన లేకుండా మతిభ్రమించి మాట్లాడుతున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మీ మున్సిపల్ చైర్మన్ హయాంలోనే మా యొక్క వెంచర్ లో 216 ప్లాట్లకు చట్టాపరంగా అనుమతులు వచ్చాయన్నారు. అది తెలిసి కూడా మీరు సోయి లేకుండా మాట్లాడటం చాలా సిగ్గుచేటని తెలిపారు. మా వెంచర్ కు అన్ని రకాలుగా చట్టాపరమైన అనుమతులు ఉన్నాయని ఎక్కడ కూడా అభియోగాలు లేవని తెలిపారు. గత ఎన్నికలలో గజ్వేల్ ప్రజలు మీకు డిపాజిట్ లు కూడా రాలేదని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో గెంటేసిన మీ వక్రబుద్ధి మారలేదని బిజెపిలో చేరి ఐదు ఓట్లు 10 ఓట్లు లేని మాట్లాడుతూ రాజకీయంగా లబ్ధి పొందాలనే మీ దురాచాలన చాలా సిగ్గుచేటని తెలిపారు. కానీ గజ్వేల్ మున్సిపల్ ప్రజలు చాలా చైతన్యవంతులని మీకు రాజకీయంగా రిటైర్మెంట్ ఇచ్చేశారని ఇప్పుడు మీరు నిర్మించుకున్న ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకోవాలని హితవు పలికారు. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంచర్ విషయంలో ఎన్నో ఇబ్బందులు పెట్టిన చట్టపరంగా ఎదుర్కొని కలెక్టర్ ఆర్డీవో ,ఎమ్మార్వో ఇరిగేషన్ ఎస్సీలు ఈ ఈ లు అన్ని రకాలుగా దర్యాప్తు చేసి అన్ని రకాలుగా అనుమతులు ఉన్నాయని ఆ విషయాన్ని హైకోర్టు కూడా వెంచర్ సక్రమంగా ఉందని చెప్పడం జరిగిందని హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చి అన్ని విధాల అనుమతిలిచ్చి తమకు ఫేవర్ గా జడ్జిమెంట్లు కూడా వచ్చాయన్నారు.అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆధారాలను ఈరోజు మీడియా ముఖంగా ఆధారాలను చూపించారు.కొంతమంది జ్ఞానం లేకుండా పది ఓట్లు లేనోళ్లు కూడా మాట్లాడటం చూస్తే జాలేస్తుందని తెలిపారు.ఇప్పటికైనా పనికిమాలిన ఆరోపణలు మానుకొని నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. లేనిపక్షంలో ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టారీత్యా కేసులు వేసి పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బెండ మధు గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా కౌన్సిలర్ మరికంటి కనకయ్య నాయకులు అహ్మద్,దాకా నీ బిక్షపతి,ఎల వెంకటేశం,మల్లేశం సాయి, చేవర్తి సురేష్,యూత్ అధ్యక్షుడు స్వామిచారి తదితరులున్నారు.

# పెద్దలకు బియ్యం ఇవ్వడం అనేది వారిని సత్కరించడం

పెద్దల ఆశీర్వాదం మనకు శుభం, ఆయుష్షు, సౌఖ్యం ఇస్తుంది.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పెద్దలకు బియ్యం ఇవ్వడం మన భారతీయ సాంప్రదాయంలో పెద్దల పట్ల గౌరవం చూపడం ఒక పవిత్ర కర్తవ్యంగా భావిస్తారు. మనకు జీవితం ఇచ్చిన తల్లిదండ్రులు, మనసుకు దారి చూపిన గురువులు, అనుభవంతో మార్గనిర్దేశం చేసిన పెద్దలు ఎల్లప్పుడూ మన సమాజంలో ప్రత్యేక స్థానాన్ని పొందారు. భాద్రపద మాసంలో వచ్చే బహుళ పక్షాన్ని మహాలయ పక్షం లేదా పితృ పక్షం అంటారు. ఇందులో వచ్చే అమావాస్యను పెద్దల అమావాస్య లేదా మహాలయ అమావాస్యగా పిలుస్తారు. అయితే, మరణించిన పెద్దలకు ఈరోజు కొన్ని రకాల విధులు పాటిస్తే వారి అనుగ్రహం పొంది తరతరాలకు అదృష్టం కలిసివస్తుందని నమ్మకం. ఇంట్లో మరణించిన పెద్దల ఫొటోలు దక్షిణ దిశలో ఉంచి వాటికి గంధం, కుంకుమ బొట్లు పెట్టి దీపం వెలిగించి, వారికి ఇష్టమైన పదార్థాలను వండి నైవేద్యంగా పెట్టాలి. ఫొటోలకు పూల మాలలు పెట్టి అలకరించాలి. వారికి నైవేద్యంగా పెట్టిన ఆహారాన్ని.. తర్వాత ప్రసాదంగా స్వీకరిస్తే పెద్దలు సంతోషించి వారి అనుగ్రహం కలుగుతుందట. మనసులోని కోరికలు నెరవేరుతాయని చెబుతున్నారు. చనిపోయిన పెద్దలను వారిని గౌరవించడం, సత్కరించడం మన సంస్కృతిలో ముఖ్యమైన భాగం. అందులో ఒక విశిష్టమైన ఆచారం పెద్దలకు బియ్యం ఇవ్వడం. బియ్యం అనేది ఆహారం, జీవనాధారం, సంపదకు సూచిక. పెద్దలకు బియ్యం ఇవ్వడం అనేది వారిని సత్కరించడం, వారి ఆశీస్సులు పొందడం అనే భావనతో జరుగుతుంది. ఇది కేవలం భౌతిక బహుమతి కాకుండా, మన హృదయపూర్వకమైన కృతజ్ఞతకు ప్రతీక. పెద్దల ఆశీర్వాదం మనకు శుభం, ఆయుష్షు, సౌఖ్యం ఇస్తుంది, ఇది మనకు కృతజ్ఞత భావాన్ని నేర్పుతుంది. సమాజంలో పరస్పర బంధాలను బలపరుస్తుంది, చిన్నతరాలకు గౌరవం, దానం, పంచుకోవడం అనే విలువలు స్ఫూర్తి కలిగిస్తాయి. పెద్దలకు బియ్యం ఇవ్వడం అనేది మన సంస్కృతిలో ఒక అందమైన ఆచారం. ఇది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు, మన హృదయంలో ఉన్న గౌరవం, ప్రేమ, కృతజ్ఞతలకు సంకేతం. పెద్దలకు ఇచ్చే బియ్యం రూపంలో మనం వారి పాదాల వద్ద మన మనసును సమర్పించినట్టే ప్రజల నమ్మకం.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**అక్షరవిజేత, ఏర్గట్ల:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలితరం ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యమం మరవలేనిదని సంఘ అధ్యక్షుడు కామని గణేష్ అన్నారు. మండల కేంద్రం ఏర్గట్ల లో స్థానిక పద్మశాలి సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయం వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు మాట్లాడుతూ.. కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని,క్విట్ ఇండియా, వందేమాతరం ఉద్యమం లో పాల్గొని అరెస్ట్ అయ్యారని వారు అన్నారు.దీనితో పాటు తెలంగాణ లో నిరంకుశ నిజాం, భూస్వాముల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని అయన అన్నారు. తెలంగాణ పై ఆంధ్ర పాలకుల వివక్ష ను ఎదురుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం చురుకుగా ఉద్యమంలో పాల్గొన్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1959 లో తన మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసిన నికార్సైన తెలంగాణ వాది అని గుర్తు చేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో 2009 నుండి 12 వరకు తెలంగాణ సాధన కోసం ఉద్యమించడని, నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని కొనియాడారు.రాష్ట్ర చేనేత సహకార రంగానికి కృషి చేసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కామని గణేష్, గ్రామ కమిటీ పద్మశాలి సంఘ అధ్యక్షుడు చుక్కల నరేష్, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, పద్మశాలి సంఘ సభ్యులు కృష్ణమూర్తి, వాసం మనోజ్, సందీప్, బొచ్చు వేణు, రాంప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక సేవకుడు దయానంద్, తదితరులు, పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా స్యాండ్ బజార్ల ద్వారా ఇసుక సరఫరా

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

5 స్యాండ్ బజార్ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా

పుష్కలంగా ఇసుక - ఇందిరమ్మ ఇళ్లకు 1,100/- కే మెట్రిక్ టన్ను

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ

జిల్లాలోని స్యాండ్ బజార్ లలో ఇసుక లభ్యతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**అక్షర విజేత ఖమ్మం :** జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న "ఇందిరమ్మ ఇళ్ళు" సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్ధవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మం లలో స్యాండ్ బజార్‌లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్ లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/- లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్‌లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గరిడేపల్లి మండలంలో వర్షానికి రహదారులపైకి నీరు








**అక్షర విజేత గరిడేపల్లి :** శనివారం రాత్రి కురిసిన వర్షంతో గరిడేపల్లి మండల కేంద్రంలోని కల్మలచెరువు రోడ్డుపై వర్షపు నీరు ఉప్పొంగి రహదారులపైకి చేరింది. కోదాడ మిర్యాలగూడ జాతీయ రహదారి పైకి కూడా నీరు రావడంతో పోలీసు వారు వాహనాలను దారి మళ్లించారు ఆదివారం ఉదయం గ్రామ కార్యదర్శి జెసిబి సహాయంతో డ్రైనేజీలో అడ్డుగా ఉన్న చెత్తను తొలగించడంతో నీరు బయటికి వెళ్లిపోయింది. అనంతరం ఈ విషయం సూర్యాపేట కలెక్టర్ దృష్టికి వెళ్లగా, వెంటనే ఫైర్ సిబ్బందిని పంపించారు. అయితే వారు వచ్చే సరికి నీరు మొత్తం తగ్గిపోవడంతో కేవలం పర్యవేక్షణ చేసి వెళ్లిపోయారు. కల్మలచెరువు రోడ్డులోని శ్రీనివాస్ ఇంటిలోకి నీరు చేరడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. "ఇలా గతంలోనూ జరిగింది. నాలాలను ఎవరూ ఆక్రమించకుండా కాపాడితేనే సమస్య తగ్గుతుంది" అని శ్రీనివాస్ చారి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ఏసీపీ నర్సింలు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు




**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ఏసీపీ నర్సింలు (అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్)పుట్టినరోజు సందర్బంగా ఆదివారం రోజు ఏసీపీ నర్సింలు కు శుభాకాంక్షలు తెలిపి న రామకోటి రామరోజు,రామకోటి పుస్తకాన్ని అందజేసి ఆ శ్రీరాముని ఆశీస్సులు కలగాలని ఈ సందర్బంగా కోరుకున్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నేర నియంత్రణలో మంచి గుర్తింపు తెంచుకున్నారని పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్నంత శిఖరాలకు ఎదగాలని కోరుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు

బెల్లంపల్లి పట్టణ ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినట్లు బెల్లంపల్లి పట్టణంలోని అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

ఎంసీపీ పార్టీ నాయకుల డిమాండ్




**అక్షర విజేత బెల్లంపల్లి :** ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి బెల్లంపల్లి పట్టణంలో మాత్రం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరం బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారా అని మేము ప్రశ్నిస్తున్నాం బెల్లంపల్లి పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమం అని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ఆశ చూపారే తప్ప ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల మాటే కరువైందని ఎంతోమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం కండ్లలో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో వున్న ప్రజలకు పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇంద్రమ్మ ఇండ్లు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్,తోగరి రాహులు తదితరులు పాల్గొన్నారు

## భీమగొని మహేష్ గౌడ్ టి.ఆర్.పి పార్టీలో చేరిక.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** టి.ఆర్.పి నాయకుడు కోట్ల వాసుదేవ్ ఆధ్వర్యంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగొని మహేష్ గౌడ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి.ఆర్.పి) పార్టీలో చేరారు. రాష్ట్ర కార్యాలయంలో వారికి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.పి వర్కింగ్ ప్రెసిడెంట్ సుదాగాని హరిశంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, బందరపు నరసయ్య గౌడ్, భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాటం యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు

సబ్బుబిళ్ళ మీద లక్ష్మణ్ చిత్రం చూపరులను ఆకట్టుకుంది



**అక్షర విజేత గజ్వేల్ :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ వాది, బలహీన వర్గాలు స్ఫూర్తి ప్రదాత అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్బంగా సబ్బుబిళ్ల మీద చిత్రాన్ని చిత్రించి ఘన నివాలు అర్పించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన అలుపెరుగని పోరాట యోధుడు, ఉద్యమజీవి కొండా లక్ష్మణ్ అని సేవలను కొనియాడారు.

## రైతులకు సకాలంలో యూరియా పంపిణీ


జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**అక్షర విజేత ఖమ్మం:-** వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు అవసరమైన 45,678 మెట్రిక్ టన్నుల యూరియాలో 41,000 మెట్రిక్ టన్నులు కేటాయించబడగా, ఇప్పటివరకు 32,494 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పాక్స్), 26 ఆగ్రో రైతు సేవాకేంద్రాలు, 446 ప్రయివేటు డీలర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యం కోసం 66 కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, యూరియా కేంద్రాల వద్ద కూపన్ల ఆధారంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చినా అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం వలన బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు పూర్తిగా నియంత్రించబడ్డాయని కలెక్టర్ అన్నారు. ప్రతి 2,500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ప్రయాణ భారం తగ్గిందని వివరించారు. ఇకనుండి జిల్లాకు కేటాయించిన యూరియా మొత్తాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు జిల్లాలోని ప్రతి రైతుకు సరైన సమయంలో యూరియా అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖాళీ భూమి కనిపిస్తే చాలు భూమి అక్రమ కబ్జా చేయాల్సిందే ...





**అక్షర విజేత, నందిపేట్ :** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం చిమ్రాజ్ పల్లి శివారులో మాజీ ఆర్మీ జవాన్ హనుమంత్ తోట రాజేశ్వర్ భూ కబ్జా కు యత్నం. అదే గ్రామానికి చెందిన జంజూర్ హరినారాయణ సత్యనారయణబి. సాయన్న కుటుంబ సభ్యుల భూమిని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న బాధితులు హుటాహుటిన వారిని అడ్డుకోవడం తో కొంత సేపు వాగ్వాదం జరిగింది విషయం తెలుసుకున్న జర్నలిస్టు లు హనుమంత్ ను ప్రశ్నించగా తను మాజీ ఆర్మీ ఉద్యోగి అని తనకు ప్రభుత్వం భూమి ఇస్తుంది అని పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడు వీడియో చిత్రీకరణ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ లాక్కోవడం జరిగింది.బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు, గతంలో దేవీపట్నం ఊర చెరువు శిఖం భూమి కూడా హనుమంత్ కుటుంబ సభ్యులు కబ్జా చేసినారు అని పట్టా కాగితాల్లో కంటే ఎక్కువ భూమి ఆక్రమించుకున్నారు. దళితుల భూమి కబ్జాకు కూడా యత్నించారు. అని అలాగే హనుమంత్ బావమరిది అయిన తోట రాజేశ్వర్ అలియాస్ జంటి రాజేశ్వర్ పై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి బ్యాంకు మిత్ర గా చేస్తూ అవినీతి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారి నుంచి ప్రాణ హాని ఉంది అని బాధితులు వాపోతున్నారు. వీరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరుతున్నారు.

## కీ.శే ఉప్పరి చెత్తమ్మ జ్ఞాపకార్థం

# అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమం

### అన్న ప్రసాద దాతలు ఉప్పరి లక్ష్మయ్య నర్సమ్మ దంపతులు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజు కీ.శే ఉప్పరి చెత్తమ్మ జ్ఞాపకార్థం అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమం వారి కుమారుడు ఉప్పరి లక్ష్మయ్య నర్సమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు పెత్తర అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితృదేవతల పేరు మీద అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మురికి శ్యాంసుందర్ రావు,ఉప్పరి నర్సింగరావు,ఉప్పరి కమలాకర్,ఎడెల్లి మల్లేశం,సోమ వెంకటేష్,ముమ్మడి దొడ్డచారి,బేతి భాను ప్రకాష్ రెడ్డి,కురుమ శంకర్,వల్లకాటి నాగ శేఖర్,అహ్మద్,ఉప్పరి నిరంజన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్ భవనం నుండి దూకిన విద్యార్థికి న్యాయం చేయాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాకతీయ స్కూల్ యమునా క్యాంపస్ లో రెండు రోజుల క్రితం 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మూడు అంతస్తుల నుండి దూకడంతో దవడకు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయని, విద్యార్థి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని విద్యార్థికి సంబంధించిన పూర్తి వైద్యం యాజమాన్యం భరించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ బృందం విద్యార్థి చికిత్స పొందుతున్న ప్రవేటు ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శించి ఆస్పత్రి బయట పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి ఎఫ్ఏ-2 పరీక్షల్లో చిట్టీలు కొడుతున్నాడని టీచర్స్ మానసికంగా వేధించటం వలన విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని, ధనార్జనే ధ్యేయంగా స్కూల్స్ నడుపుతూ లక్షల రూపాయలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ, విద్యార్థులకు సౌకర్యాలు రక్షణ కల్పించడం లేదని ఆరోపించారు. మూడు నాలుగు అంతస్తుల ఉన్న భవనాలకు సేఫ్టీ గ్రిల్స్ జాలీలు పెట్టడం లేదని, స్కూల్ భవనం నుండి దూకిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారని, సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, సాయి కిరణ్,ప్రసాద్,సాయి చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్

### బిసీఎం సహాయనిధితో పేద ప్రజలకు ఉపశమనం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ నియోజక వర్గం వాంకిడి మండలం జంబుల్దారికీ చెందిన చౌదరి హరిదాస్ సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు 60.000 రూపాయల చెక్కులను ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ లబ్ధిదారునికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆస్పత్రులు పాలైన నిరుపేదల కోసం సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు నిరుపేదలు ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ నిజాం గౌడ సంఘం జిల్లా అద్యక్షులు సుదర్శన్ గౌడ్ మాజీ సర్పంచ్ సోమశేఖర్ ఉప్పా సర్పంచ్ మడ్డి శ్రీను అజ్జేయ్ జేష్వాల్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ మర్కూక్ పాములపర్తి దామారకుంట ఎర్రవల్లి అన్ని గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ ను ఘనంగా నిర్వహించారు.వివిధ రకాల పూలతో బతుకమ్మ ను భక్తి శ్రద్ధలతో పేర్చి మహిళలు బతుకమ్మ పాటలు పడుతూ కల నృత్యాలతో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్, గుర్రాల సత్తయ్య, పుట్ట కిష్టయ్య, గుర్రాల స్వామి, మల్లేశం కుమార్, కనకయ్య, మహేష్, కర్ణాకర్, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించలేదని కాళోజీ కళాక్షేత్రానికి తాళం వేసిన కాంట్రాక్టర్




**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** రూ.4 కోట్ల బిల్లులు ఇవ్వడం లేదని హన్మకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రానికి తాళం వేసిన కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఏడాది క్రితం కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి నేటి నుండి రెండు రోజుల పాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవ కార్యక్రమాలు ఈ కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సహా హాజరుకానున్న పలువురు మంత్రులు కార్యక్రమం కోసం వెళ్లగా, తాళం వేసి ఉండడంతో ఖంగుతిన్న అధికారులు కార్యక్రమాలు జరగకుండా తాళం వేసినందుకు కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డిపై హనుమకొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

# కారేగాం తాండా వాసి రమావత్ లాల్ సింగ్‌కు డాక్టరేట్ ప్రదానం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం కారేగాం తండా కు చెందిన రమావత్ లాల్ సింగ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.రమావత్ లాల్ సింగ్ గిరిరాజ్ డిగ్రీ కళాశాల లో రెండు డిగ్రీలు, తెలంగాణ విశ్వవిద్యాలయం లో ఎం.ఏ మరియు ఆచార్య విశ్వవిద్యాలయం లో మాస్టర్ లైబ్రరీ సైన్స్ పూర్తి చేసారు. 2018 వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పి.హెచ్.డి సీటు సాధించి భారత దేశం స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్కృతి సంప్రదాయాల మధ్య జరుగుతున్న ఘర్షణ పై పరిశోధన చేశారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంహిందీ విభాగంలో "సమకాలిన్ హిందీ ఉపన్యాస్ మే ఎక్ సాంప్రదాయక్ సంఘర్ష్ (1950 -2000) అనే అంశంపై ఆయన సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ఓపెన్ వైవావోస్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ అవినాష్ జైస్వాల్ పర్యవేక్షణలో పీహెచ్డీ విజయవంతంగా పూర్తి చేశారు. ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ జయ కిషన్, నాంపల్లి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జి సంతృప్తి వ్యక్తం చేశారు.చందూర్ మండలం నుంచి ఆర్ట్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ మొదటి డాక్టరేట్ పట్టా పొందారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలిపారు.

**టివియువి అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు విద్యార్థుల గర్వకారణం**

నిజామాబాద్ జిల్లాలో గత ఐదు సంవత్సరాలుగా పదవ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గుర్తించి, టివియువి అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డ్" పేరిట సత్కరించడం ఒక మంచి సాంప్రదాయంగా మారింది. ఈ అవార్డులు విద్యార్థులకు కేవలం బహుమతులే కాక, వారి కృషిని గుర్తించిన గౌరవం, భవిష్యత్తు విజయాలకు ప్రేరణగా నిలుస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించడం ద్వారా వారికి ఆత్మవిశ్వాసం పెరుగుతోందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భావిస్తున్నారు. ఇటువంటి సత్కారాలు కొత్త తరానికి చదువుపై ఆసక్తిని పెంచుతాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక తాజాగా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా గుర్తింపు పొందిన లాల్ సింగ్ డాక్టరేట్ పట్టా అందుకోవడం విద్యార్థుల్లో మరింత ఆనందం నింపింది. ఆయన సాధనతో ప్రేరణ పొంది, తమకూ ఉన్నత శిఖరాలు సాధించాలని వారు సంకల్పిస్తున్నారు. ఈ అవార్డులు, ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థులలో ప్రతిభను వెలికితీసే వేదికగా, భవిష్యత్‌లో మంచి పౌరులను తీర్చిదిద్దే దిశగా పెద్ద అడుగుగా నిలుస్తున్నాయి.

**విద్యార్థి నాయకుడు లాల్ సింగ్ తెలంగాణ పోరాట గాథ**

2009లో తెలంగాణ రాష్ట్రం కోసం మలి దశ ఉద్యమం మళ్లీ జ్వాలలు రగిలించిన వేళ, విద్యార్థి సంఘాల పాత్ర కీలకమైంది. ఆ తరం విద్యార్థుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నవాడు విద్యార్థి సంఘం నాయకుడు లాల్ సింగ్.రోజూ రాత్రింబవళ్లు విశ్వవిద్యాలయాలు, కాలేజీలలో తెలంగాణ రాష్ట్రం కోసం ఆందోళనలను నడిపిస్తూ, విద్యార్థులను ఒకే జెండా కింద చేర్చడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించాడు. శాంతియుతంగా, కానీ గర్జించే స్వరంతో లాల్ సింగ్ యువతలో జ్వాలలు రగిలించాడు. ఆ కాలంలో విద్యార్థుల పిలుపుతో రాష్ట్రమంతా పాడుబడ్డ రోడ్లపై జై తెలంగాణ" నినాదాలు మార్మోగాయి. లాల్ సింగ్ తన ధైర్యసాహసాలతో, నిరంతర పోరాటంతో విద్యార్థుల హృదయాలను గెలుచుకున్నాడు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాక, జాతీయ స్థాయిలోనూ మద్దతు అవసరమని గ్రహించి, లాల్ సింగ్ ఢిల్లీకి వెళ్లాడు. అక్కడ ఆయన అప్పటి పార్లమెంట్ ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను కలిశాడు. మాకు ప్రత్యేక తెలంగాణ అవసరమని, ఇది కేవలం రాజకీయ ఆవశ్యకత కాదు, కోట్లాది ప్రజల కల" అని లాల్ సింగ్ ధైర్యంగా వివరించాడు.ఆ యువ నాయకుడి ఆవేదన, వాస్తవాలను గమనించి సుష్మా స్వరాజ్ సైతం పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బిల్లుకు గట్టి మద్దతు ప్రకటించారు.2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు, ఆ విజయ గాథలో లాల్ సింగ్ వంటి విద్యార్థి నాయకుల కృషి, త్యాగం వెలుగులో నిలిచింది. ఆయన పేరు విద్యార్థి ఉద్యమాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

# భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

### పూజలో పాల్గొన్న మాజీ రాజ్య సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి!!

### భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బ రమేష్ గుప్త కుటుంబ సభ్యులు!!!



**అక్షర విజేత ,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి ప్రీతివంతమైన రోజు అమావాస్య కావడంతో దేశ నలుమూలల నుంచి పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. లిమాజీ రాజ్య సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలిఅమావాస్య సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించి భగలాము ఖి అమ్మవారికి అర్చన మహా మంత్ర హవనం మహా పూజ విశేషపూజలు పంచామృతాలతో అభిషేకం ఆ రిద్రార్చన హవనం, పూర్ణాహుతితో పూజలు ముగిం చారు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో నేను బాగుండకున్న పరవాలేదు కానీ ఇంకొకరు బాగుండకుంటే బాగుండని చెడు కోరే మన శత్రువులు ఉన్నారని శివ్వంపేట భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి శత్రువుల నాలుకలు పట్టుకొని శత్రువు యొక్క చెడు మాటలను మనకు నష్టం కలిగించే మాటలను స్తంభింపజేసి భక్తులకు ఎలాంటి ప్రతి బాధలు కలగకుండా వాటిని తొలగింపజేసే శత్రుకారిని స్తంభ దేవత శ్రీ భగలాముఖి అమ్మవారిని భగలాముఖి వ్యవస్థాపకులు ట్రస్ట్ అధ్యక్షులు బగలాముఖి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు అమ్మవారిని దర్శించిన భాగ్యం వల్ల కలిగే మోక్ష ఫలితాలను పుణ్యఫలితాలను భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

**భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ జడ్పిటిసి**

భగలాముఖి శక్తి పీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా తల్లిదండ్రులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త జ్ఞాపకార్థం ప్రతి అమావాస్య రోజు న ట్రస్ట్ సభ్యులు శివ్వంపేట మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి అమావాస్యకు ఇక్కడ అన్నదాన కార్యక్రమం ఉంటుందని మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు

# ఇందిరా గాంధీ త్యాగఫలమే ఎస్టీ రిజర్వేషన్లు





**అక్షర విజేత. దేవరకొండ :** ఎస్టీ రిజర్వేషన్లు అమలు చెసి నేటికి యాభై వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, మాజీ కేంద్ర మంత్రి రవీంద్ర నాయక్ తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అడవులలో నివసించే గిరిజనుల దయనీయ స్థితిని అర్థం చేసుకొని, గిరిజన సమాజానికి వెలుగులు నింపాలనే సంకల్పంతోనే భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్ల వల్ల గిరిజనులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో విశేషమైన మార్పులు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు అదే విధంగా, కొన్ని విచ్ఛిన్న శక్తులు గిరిజన సమాజాన్ని విభజించి, తమ రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. గిరిజనులు ఇలాంటి శక్తుల మాటలు నమ్మకుండా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. గిరిజనుల శక్తి ఐక్యతలోనే ఉందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా గిరిజన సమాజానికి విద్య, ఉపాధి, రాజకీయాల్లో మరింత అవకాశాలు కల్పించేందుకు గిరిజనులంతా సంఘటితంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గిరిజన సంఘాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వనదుర్గాదేవి దసరా దేవీశరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబైన ఏడుపాయల





### సర్వాంగసుందరంగా ఉత్సవ మండపం

### నేటి నుండి ఉత్సవాలు ప్రారంభం





**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రం లో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం వనదుర్గాదేవి దసరా శరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబైంది. ఏడుపాయల ప్రధాన ఆలయం ముందు నుండి సింగూర్ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా రాజగోపురంలో ఉత్సవమూర్తి దుర్గాదేవి అమ్మవారికి నిత్య కైంకర్యాలు, అభిషేకాలు,పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ ఫంక్షన్ హాల్ లో దేవీ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక మండపాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవ మండపానికి స్వాగత తోరణం, గోకుల్ షెడ్ లో షామియాణాలతో, వివిధ రకాల పూలతో దుర్గాదేవి ఉత్సవ మండపాన్ని విద్యుత్ దీపకాంతులతో, అలంకరణలతో ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. 11 రోజుల పాటు వన దుర్గాదేవి అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనుంది. నేడు సోమవారం ఉదయం 9:30 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచన, రుత్విక్ వరణం, అఖండ దీపారాధన, కలశ స్థాపన, దేవి చతుషష్టి ఉపచార సహిత మహా పూజలతో దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు ప్రారంభమవుతాయి. వేద బ్రాహ్మణ పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో 22 సోమవారం నుండి అక్టోబర్ 2 వరకు ప్రాత కాల సమయంలో వనదుర్గాదేవి అమ్మవారికి అభిషేకములు, విఘ్నేశ్వర పూజ, చతుషష్టి సహిత ఆవరణ అర్చనలు జరుగనున్నాయి. 22 సోమవారం శ్రీ బాలాత్రిపురసుందరి దేవి-శైలపుత్రీ దేవిగా, 23 మంగళవారం శ్రీ గాయత్రీదేవి- బ్రహ్మచారిని, బుధవారం శ్రీ అన్నపూర్ణ-చంద్రఘంట దేవిగా, గురువారం శ్రీ వనదుర్గా-కూశ్మ0డ దేవిగా- శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవి - స్కందమాత దేవిగా, శనివారం శ్రీ లాలితాత్రిపురసుందరీ దేవిగా- క్యాత్యాయనీదేవీగా, ఆదివారం శ్రీ మహాచండీ దేవిగా- కాళరాత్రిదేవిగా, సోమవారం శ్రీ సరస్వతీ దేవీగా, మంగళవారం దుర్గాదేవి-మహాగౌరీ దేవిగా, బుధవారం శ్రీ మహిషాసురమర్ధినీ దేవిగా- సిద్ధరాత్రి ,గురువారం విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరిదేవిగా రోజుకో విశేష అలంకారంలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిస్తారు. 29 న సోమవారం వనదుర్గాభవాని మాత అమ్మవారికి బోనాలు, అక్టోబరు 1న బుధవారం ఉదయం 11 గంటలకు సుహాసిని పూజ,చండీహోమం నిర్వహిస్తున్నారు. దేవీ నవరాత్రుల్లో భక్తులు రూ.1116 చెల్లించి గోత్రణామాలతో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవచ్చని ఆలయ అధికారులు తెలిపారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో పది రోజుల పాటు ప్రాతినిధ్యం అన్నదాన కార్యక్రమం భక్తులకు వనదుర్గా అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలలో ప్రతీరోజు భక్తిరసమయ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలునిరంతరం నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పవిత్ర దేవీశరన్నవ ఉత్సవాల్లో పాల్గొని వన దుర్గాదేవి అమ్మవారి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు ను స్వీకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈఓ చంద్రశేఖర్,ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ప్రచారం

## కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు రేపాక రాజేందర్



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంఅ నిర్వహించడంజరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడురాజేందర్ మాట్లాడుతూ భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత గండ్ర సత్యనారాయణ రావు పై తప్పుడు ఆరోపణ చేయడం, మా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేసత్యనారాయణ రావుచేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ఆరోపాలు చేస్తున్న వారిని ఖబర్దార్ అని హెచ్చరించాడు.తన సొంత అవసరాల కోసం పార్టీ మారి కాంగ్రెస్ కార్యకర్తలను నిలువునా ముంచిన మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కి కొంచమైనా సిగ్గుండాలని, తన భార్య పదవి కోసం పార్టీ మారిన వ్యక్తి ఈరోజు మాట్లాడేది కాంగ్రెస్ పార్టీ గురించి, మీ సొంత అవసరాల కోసం ఇసుకను జిఎంఆర్ కన్స్ట్రక్షన్ కోసం వాడుకోలేదని సూటిగా ప్రశ్నిస్తున్నారు.పెట్రోల్ ట్యాంకర్లలో కర్రను ఎక్స్పోర్ట్ చేసింది నిజం కాద అని ప్రశ్నిస్తున్నాను, మీ ప్రభుత్వ హయాంలో తెగిన చెరువులను కట్టలను మరమ్మత్తులు చేయించి రైతులకు అండగా నిలిచిన నాయకుడు జి.ఎస్.ఆర్ మీ స్వలాభం కొరకు మైలారం గుట్టపై ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూమి లీజుకు తీసుకొని ఆయిల్ ఫామ్ పెట్టాలనుకున్నది మీరు.వాటిని మా ఎమ్మెల్యే ప్రజా పాలన కొరకు ఇంటిగ్రేటెడ్ స్కూల్,ఇండస్ట్రియల్ పార్క్ హబ్ గా ఏర్పాటు చేశారు. మైలారం గుట్టలను కబ్జా చేసింది ఎవరు కబ్జాల నుండి విడిపించి ఎడ్యుకేషన్ హబ్ గా మార్చింది మా ఎమ్మెల్యే విద్యావ్యవస్థ నిర్వీర్యం చేసి గత పది సంవత్సరాలుగా మండలాలలో ఎంఈఓ లను కూడా నియమించలేదు మీ ప్రభుత్వం.గెలిచిన 20 నెలల వ్యవధిలో ఇంటర్నల్స్ రోడ్స్ ఆయకట్ట రోడ్స్.వేసిన ఘనత మా ఎమ్మెల్యే ది మా ప్రభుత్వం ది. మా ప్రభుత్వమును గానీ మా ఎమ్మెల్యేని గాని దూషించే ముందు ఒకసారి మీరు చేసిన పనులను గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ , మాజీ కోఆప్షన్ సభ్యుడు చోటే మియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున గౌడ్, సీనియర్ నాయకులు బోనాల రాజమౌళి, ఉమ్మడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మోతపోతుల శివ శంకర్ గౌడ్, దూడపాక దుర్గయ్య,పుప్పాల రామారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ గంధం సుధాకర్మాజీ వార్డ్ మెంబర్ గంధం ఓధాకర్, దూడపాక శ్రీనివాస్, మహమ్మద్ సైదులు, ఎస్.కె మౌలా, తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ రేవల్లి పశువైద్యశాల!




వైద్యం లేక చనిపోతున్న మూగజీవాలు!!

పదవి విరమణ పొందిన ఉన్న ఒక్క గాన ఒక్కఉద్యోగి

మూగ జీవాలకు వైద్యం చేయండి మహాప్రభు

అంటూ రైతుల ఆవేదన

ఉన్నత అధికారుల ఆదేశానుసారం సోమవారం నుండి ఓ ఉద్యోగి విధులకు హాజరవుతున్నారు

మండల వ్యవసాయ అధికారి తులసి

**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని రోజు రోజుకి మూగజీవాలకు సరైన వైద్యం అందక ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని రోజుల నుండి మూత పడడంతో రైతులు తమ మూగజీవాలను అనగా పశువులు, గొర్లు, మేకలు మొదలైన వాటిని వైద్యం కోసం ప్రవేట్ వ్యక్తులను ఆశ్రమించడంతో తమ దగ్గర ఉన్న డబ్బులు ఖాళీ అవుతున్నాడంతో దేవుడా ఏంది ఈ మా పరిస్థితి అనే విధంగా ఏర్పడింది. ఎప్పటినుండో సబ్ సెంటర్ గా పశువైద్యశాల కొనసాగుతుంది. అధికారుల పర్యవేక్షణ నాయకుల నిర్లక్ష్యంతో ఈ పశువైద్యశాల ఆదరణ కరువైంది. ఈ పశు వైద్యశాల గురించి ఎవరు పట్టించుకోకపోవడంతో పక్క గ్రామమైన నాగపూర్ లో ఓ పశువు వైద్యుడు ఇద్దరు సిబ్బందితో అక్కడ నూతన పశు వైద్యశాల మంజూరై కొనసాగుతుంది. మండలం పరిధిలోని వివిధ గ్రామాలు అనునిత్యం మండల కేంద్రానికి వచ్చి వెళుతూ ఉంటారు. ఇక్కడ ఉండవలసిన పెద్ద ఆసుపత్రి నాగపూర్ లో నాగపూర్ లో ఉండవలసిన సబ్ సెంటర్ మండల కేంద్రం రేవల్లిలో కొనసాగుతుంది. ఇబ్బంది తక్కువగా ఉండడం వల్ల మండల ప్రజలు ఈ ఆసుపత్రి సేవలకు దూరమైనారు. ఈ విషయంపై ఏనాడు కూడా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని మండలంలో ప్రచారం ఉంది. ఇది ఇలా ఉంటే ఇక్కడ ఉన్న ఏకైక సిబ్బంది రంగస్వామి ఆగస్టు 30న పదవి విరమణ పొందగా ఆసుపత్రి శాశ్వతంగా మూత పడిపోయింది. ఈ విషయంపై మండల పశు వైద్య అధికారి డాక్టర్ తులసిని వివరణ కోరగా గత కొన్ని రోజుల నుండి పశువైద్యశాల మూత పడింది. వాస్తవమే ఈ విషయాన్ని జిల్లా అధికారుల ఆదేశాలనుసారం సోమవారం నుండి ఉద్యోగిని అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని. మండల వ్యవసాయ అధికారి తులసి తెలిపారు

# గురువులను సన్మానించిన విద్యార్థులు



**అక్షర విజేత మునగాల:-** మునగాల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా మునగాల మోడల్ స్కూల్ విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన రాజుల లక్ష్మీనారాయణ, పీర్ సాహెబ్ ను మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సల్మానం చేశారు. అనంతరం ఆశీస్సులు తీసుకున్నారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థులు నేర్పిన గురువులను మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని సన్మానం చేయటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి మధు, సంపత్, సందీప్, సందీప్, అనూష, శాలిని, తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయానికి పెద్ద పీట. బతుకమ్మ పండుగ

## సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి



**అక్షర విజేత మునగాల :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయానికి పెద్దపీట బతుకమ్మ పండుగని మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. తమ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా. బతుకమ్మ పండుగ నిర్వహిస్తున్నారు అని. అలాగే. తమ కుటుంబం నలబై అయిదు సంవత్సరాలుగా. క్రమం తప్పకుండా ఈ బతుకమ్మ పండుగ కార్యక్రమం లో పాల్గొంటున్నామని. అలాగే. తమ ఇంటి ఆడపడుచులు. వివాహాలు అయి తమ అత్తారింటికి వెళ్లినా. ఎక్కడ ఉన్నా. క్రమం తప్పకుండా నాటి నుంచి నేటి వరకు. తమ పుట్టిన ఊరు అయిన నరసింహా పురం గ్రామం. లో. నిర్వహించే బతుకమ్మ పండుగ కార్యక్రమం లో పాల్గొనడం. ఆనవాయితీగా వస్తోంది అని అలాగే ఈ సంవత్సరం కూడా. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అని. గతంలో కొన్ని సామాజిక వర్గాల వారే ఈ కార్యక్రమంలో పాల్గొనే వారని. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని కులాల వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని. మరింత సంబరాలు జరుపుతున్నారు అని. గ్రామం లో ని. మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామం లో శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మంటపం దగ్గర నేడు మొదటి రోజు అయిన ఎంగిలి పువ్వు బతుకమ్మ ను తయారు చేసి. మిగిలిన వారికి ఆదర్శంగా నిలవడం సంతోషమని ఇంకా ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబ సభ్యులు వేమూరి రమాదేవి సోదరీమణులు కన్మంత వెంకటకుమారి దాములూరి క్రిష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# బొద్దల జగదీష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు





**అక్షర విజేత మెంటాడ :** మండలంలో గుర్ల గ్రామంలో గుర్ల సర్పంచ్ బొద్దల సత్యవతి కుమారుడు బొద్దల జగదీష్ పుట్టినరోజు సందర్భంగా మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్.వి.యన్ బ్లడ్ బ్యాంకు సహకారంతో మెగా రక్తదాన శిబిరం మరియు గ్లోబల్ క్యాన్సర్ సెంటర్ వైద్యురాలు డాక్టర్లు నవ్య, హైమావతి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కూతురు, "చిన్న శ్రీను సోల్జర్స్" అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర హాజరై రక్తదాన శిబిరానికి శ్రీకారం చుట్టారు. రక్తదానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని ఆమె పేర్కొన్నారు పుట్టినరోజు, వివాహ, దినోత్సవం వంటి సందర్భాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహించి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. తరువాత బొద్దల జగదీష్ సమక్షంలో బట్టల పంపిణీ, స్కూలు పిల్లలకు పుస్తకాలు, అట్టలు మజ్జి సిరి సహస్ర చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ బొద్దల సత్యవతి, ఇంటర్నేషనల్ యునైటెడ్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధ్యక్షులు మమ్ముల తిరుపతి, మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఐ గోపాలరావు, తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తట్రాజ్ రాజారావు, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ఎల్.ఎస్.నాయుడు,గౌరీనాయుడు, మనజనం సంస్థ జనపల గోవిందరావు, నవ్యస్ గ్లోబల్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డా.నవ్య, డా.హైమావతి, మేనేజర్ శ్రీనివాసరావు, గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# స్పందించిన విద్య శాఖ మంత్రి నారా లోకేష్ మరియు తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

## జెస్సి ను కేజీబీవీ పాఠశాల నందు జాయిన్ చేయించిన డిఇఓ శ్యాముల్ పాల్





**అక్షర విజేత మంత్రాలయం :** విద్య మరియు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్, మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థిని జెస్సికు కేజీబీవీలో 6 క్లాస్ సీటును మంత్రాలయం మండలం చిలకలడోన కస్తూరిబాలో కేటాయించారని జెస్సి తల్లిదండ్రులు సంతోషమ్మ,కుమార్ మరియు డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్యాములు పాల్ సమక్షంలో ఇంటికి వెళ్లి వారికీ తెలియజేసిన మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి.పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరమని మన విద్య మరియు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్. చెలించిపోయి. చిలకలదోన గ్రామం కేజీబీవీలో 6%ష్ట్ర% క్లాస్ సీటు కేటాయించడం జరిగిందని. తెలియజేసిన మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి. మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలిసి జెస్సి కు అండగా ఉంటామంటూ భరోసానిచ్చిన మంత్రాలయం సింగిల్ విండో సొసైటీ చైర్మన్.. కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి. పై కార్యక్రమంలో బూదురు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పి.ఎ.సి.ఎస్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి





**అక్షర విజేత నర్సింహులపేట :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల ఆదివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసి, రైతులకు యూరియా పంపిణీ , టోకెన్లు జారీ చేసే విధానం, పంపిణీ చేసిన రిజిస్టర్ ను స్వయంగా పరిశీలించారు. రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, ఇంకా రావలసిన యూరియా నిల్వల కొరకు ప్రతిపాదనలు పంపించామని, రైతులు ఎవరు కూడా యూరియా నిలువల కొరకు అధైర్య పడవద్దు అని తెలియజేశారు, గత నెల రోజుల నుండి ఈరోజు 21-9-2025 వరకు 957 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, పోలీస్ శాఖ వారి సహకారంతో రైతులకు సక్రమంగా సరఫరా అయ్యేటట్లు చేశామని, ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఎవరైనా అక్రమంగా యూరియా నిలువలను కలిగి ఉండి, రైతులకు అధిక ధరలకు అమ్మినట్లయితే, వారి లైసెన్సు రద్దుచేసి,కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు (మరిపెడ) విజయ్ చందర్, మండల వ్యవసాయశాఖ అధికారి జి. వినయ్ కుమార్, డి.ఎస్.పి మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారిణులు కె. కళ్యాణి, డి. మౌనిక, రైతులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆదివారం కూడా క్లాసులు బోధిస్తున్న శ్రీ చైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థుల ఆవేదన




**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఆదివారం కూడా క్లాసులు బోధిస్తున్న శ్రీ చైతన్య కళాశాలపై అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న రంగారెడ్డి జిల్లా ,కమిటీ సభ్యుడు చరణ్ గౌడ్, రాజేంద్రనగర్ మణికొండలో శ్రీ చైతన్య కళాశాల యజమాన్యం విద్యార్థులను ఆదివారం కూడా కళాశాల కి రావాలని ఒత్తిడి చేస్తున్నారు, లేదంటే ప్రాక్టికల్స్ లో మార్కులు తగ్గిస్తామని బెదిరిస్తున్నారు విద్యార్థులను ఒత్తిడి గురి చేస్తే సహించేది లేదన్న ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఆదివారం కూడా క్లాసులు బోధిస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, విద్యార్థులను ఒత్తిడికి గురై మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులు తమకు ఫోన్ చేసి ఏడుస్తున్నారని వెల్లడించారు, ఈ కార్యక్రమంలో సాయి, కార్తీక్ ,శివ ,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి గుడికి 54000/-లు విరాళం!

## వరగంటి స్వర్ణ రమేష్ గుప్త దంపతులు!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేటమండలకేంద్రంలోని శ్రీ శాస్త్రుల వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అమావాస్య పర్వదినాన పురస్కరించుకొని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవస్థానంలో దర్శించుకొని పూజలు హెూమం నిర్వహించి మరియు శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి గుడికి,వరగంటి స్వర్ణ రమేష్ గుప్త, దంపతులు విరాళం 54000.వేల రూపాయలు శ్రీ శాస్త్రుల వెంకటేష్ శర్మ గారికి అందజేశారులి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్ బసంపాలి పోచగౌడ్, కొవ్వురి వెంకటేష్, సీనియర్ నాయకులు బసంపల్లి రామా గౌడ్, దొడ్ల అశోక్,కొత్తపేట శ్రీనివాస్ గౌడ్,పుల్లయ్యగారి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు






**అక్షర విజేత నర్సింహులపేట :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రకృతిలో లభించే పువ్వులను గౌరీ మాతగా భావించి పూజించే విధానం ఎక్కడ లేదు, కానీ తెలంగాణ (ప్రాంతం) రాష్ట్రంలో తరతరాలుగా ప్రకృతిలో లభించే తీరొక్క పువ్వులను బతుకమ్మగా పేర్చి దేవత మూర్తిగా భావించి ఆరాధించే సాంప్రదాయం ఒక తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే సొంతం, అంతటి ప్రాశస్త్యం కలిగిన బతుకమ్మ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం రోజున ప్రారంభమైంది, బతుకమ్మ సంబరాలలో మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ వారు దగదగ మెరిసే విద్యుత్ కాంతులతో, డీజే సౌండ్ సిస్టంతో బతుకమ్మ ఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్నపిల్లల నుండి పండు ముసలి వరకు మహిళలు పాల్గొని ఎంతో సంబరంగా ఉత్సాహంతో బతుకమ్మ ఉయ్యాల పాటలతో కోలాటాలతో డీజే సౌండ్ సిస్టమ్ ఉయ్యాల పాటలతో తన్మయత్వం చెంది ఉల్లాసభరితంగా పండుగను జరుపుకున్నారు.

# ఏ మద్యం షాప్ లో నైనా ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు మద్యం అమ్మినట్లు తెలిస్తే ఆ షాపుపై కఠినమైన చర్యలు తీసుకుంటాం



అక్షరవిజేత., చింతలపూడి:- చింతలపూడి ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాలు చింతలపూడి,లింగపాలెం, కామవరపుకోట, టి.నర్సాపురం లోని మద్యం షాపుల లో ఎక్సైజ్ రూల్స్ ప్రకారం షాపు లలో మద్యం /బీరు సీసాలను ఖచ్చితముగా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మకాలు జరపవలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది! లేని యడల ఎక్సైజ్ టీమ్స్ అందరూ కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును అని ఎక్సైజ్ సి. ఐ. పి.అశోక్ తెలిపినారు !

# మొదలైన ఎంగిలి పూల బతుకమ్మ సందడి



అక్షర విజేత మరిపెడ : మరిపెడ మండలంలోని మహాలయ అమావాస్య సందర్భంగా ఈ రోజు సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ'తో వేడుకలు ప్రారంభం అయినవి.ఇక ఇవాళ ఎంగిలి పూల బతుకమ్మ సందడి మొదలైంది. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించేందుకు మహిళలు సిద్ధమయ్యారు. సాయంత్రం సాంప్రదాయ పాటలతో ఊరూరా బతుకమ్మకు స్వాగతం పలుకుతూ వేడుకలు జరిపేందుకు సిద్ధమయ్యారు.సెప్టెంబర్ 30వ తేదీ వరకు గౌరీ దేవిని రోజుకో రూపంలో 9 రోజుల పాటు 9 రూపాల్లో పూజిస్తారు. బతుకమ్మ పండుగ లో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని ఆరాధిస్తారు.

# ఘనంగా పెద్దల అమావాస్య



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్దల అమావాస్యను ప్రజలు నిర్వహించుకున్నారు పెద్దల అమావాస్య పురస్కరించుకొని మృతి చెందిన వారి తల్లిదండ్రులు తాతలు వారి వారి కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి పేరు మీదన బ్రాహ్మణులకు బియ్యం కూరగాయలు వస్త్రాలు తదితరి వస్తువులను దానం చేస్తారు అలాగే పితృదేవతల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పిస్తారు ఈ కార్యక్రమం కొన్ని వందల సంవత్సరాలుగా ఆనవాయితీగా నడుస్తుంది మృతి చెందిన వారి కుటుంబీకులకు పేరుమీద పిండ ప్రదానాలు దానధర్మాలు వారి ఇళ్లలో నైవేద్యాలు సమర్పించుకుంటారు పితృపక్షాలలో చివరి రోజు కావడంతో పితృదేవతలను తలుచుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు

# రైతులకు యూరియా కొరతా రాకుండా చర్యలు చేపట్టాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు





**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పరకాల నియోజకవర్గంలోని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా చూడాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలాల వారీగా డిమాండ్ కు అనుగుణంగా సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.టోకెన్ పద్ధతిలో స్టాక్ ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని,ఇప్పటికే మనకు రావాల్సిన కోట వచ్చిందని, రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు. కొందరు నాయకులు రాజకీయ లబ్ధికోసం యూరియా పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు

## బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని అంగడి మైదానం మరియు దామెర చెరువు వద్ద జరగనున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మహిళలు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొనబోతున్నందున, తాగునీరు, శానిటేషన్, లైటింగ్ వ్యవస్థ,భద్రత,వంటి సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరిగేందుకు ప్రతి ఒక్క శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారులి.

## తాండూర్ పట్టణంలో పట్టపగలే మహిళ దారుణ హత్య







**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా లో మాంసం విక్రయించే మహిళా దారుణ హత్యకు గురైంది. స్థానికులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని వాల్మీకి నగర్ కి చెందిన పద్మమ్మ (52,) అనే మహిళ పంది మాంసం ప్రతి ఆదివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా సమీపంలో విక్రయించేది. ఈ క్రమంలోనే మధ్యాహ్నం వేళ ఓ వ్యక్తి వచ్చి ఆమెతో గొడవ పడి, మాంసానికి ఉపయోగించే ఆమె దగ్గర ఉన్న తో తలపై దాడి చేశాడు. కొద్ది క్షణాల్లో రక్తపూ మడుగులో ఉన్న ఆమెను చూసి స్థానికులు చికిత్స నిమిత్తం ఆటోలో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పద్మమ్మ మృతి చెందింది. ఈ క్రమంలో హత్య చేసిన వ్యక్తి వరుసకు బంధువు అయిన వెంకటేష్ గా గుర్తించారు. వెంకటేష్ పోలీస్ అదుపులో ఉన్నట్లుగా సమాచారం. ఇట్టి విషయంలో పద్మమ్మ భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసినారు.

## గరిడేపల్లిలో రాములవారి గుడి వద్ద బతుకమ్మ సందడి





**అక్షర విజేత గరిడేపల్లి :** మండల కేంద్రంలోని పురాతన రాములవారి స్వామి గుడి ప్రాంగణంలో బతుకమ్మ పండుగ మొదటి రోజు ఘనంగా ప్రారంభమైంది. గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆడారు. సాంప్రదాయ బతుకమ్మ పాటలతో ఆలయం పరిసరాలు మార్మోగిపోయాయి. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని అందరిని అలరించారు. సాంప్రదాయం %–% సంస్కృతి కలబోతగా జరిగిన ఈ వేడుకలో గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

# దళిత బిడ్డకు ఘన సన్మానం

### బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు.బిర్రం.వెంకటేశ్వరావు ఆధ్వర్యంలోసన్మానం



**అక్షర విజేత.అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామం లో పుట్టి పెరిగి ఒక నిరుపేద దళిత బాలుడు తన కృషి పుట్టుకలతో వినాయకపురం గ్రామానికి చెందిన పెంబుల ప్రసాద్ కుమారుడు సాయి వర్ధన్ స్టేట్ ర్యాంక్ 5186 ఆల్ ఇండియా ర్యాంక్ 223389 సాధించాడు మహబూబాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ లో ఎంబీబీఎస్ సిటు సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సాయి వర్ధన్ కి శాలువా కపి సన్మానించారు.ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలి అని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. ఉప్పల మురళి. బేతి రాజశేఖర్. దిద్ది వీరబాబు. అచ్చే నాగేంద్రరావు. ఉప్పల ప్రసాద్. రొయ్యల సత్యనారాయణ. చెరుకు మోహన్. సింగళదేవి దుర్గారావు. పోకల సాయి. అది మధు. శివరాసి వెంకన్న. రెడ్డి సీతయ్య. బిర్రం ఉదయ్. ఉప్పల నాగు. ఉప్పల సుదర్శన్ రావు. నల్లపు వెంకటరమణ. ఎపుగంటి నాగేశ్వరావు. బిర్రం సాయి. బత్తుల తిరుమలేష్. వినకోట శ్రీను. రామినేని సురేష్. పిడేలా వెంకటేష్.ముతే భాస్కర్ రావు. కాకిరాల హరీష్. అది ప్రశాంత్. తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో

### ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకలు

### పూలవనంగా మారిన గిర్మాజీపేట రామ వారి వీధి



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** వరంగల్ తూర్పునగరంలోని 26వ డివిజన్ రామ వారి వీధిలో శ్భవాని సహిత రామలింగేశ్వర స్వామి కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాలనీ మహిళలు ఆడపడుచులు మాట్లాడుతూ తెలంగాణ వారసత్వానికి సాంప్రదాయానికి ప్రధాన ఆకర్షణగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ముందు తరాలకు అందిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ కార్యక్రమం ఘనంగా ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా ప్రకృతిలో దొరికే పువ్వులను పూజించే పండుగ ఒక్క తెలంగాణలో మాత్రమే జరుపుకుంటామని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. ప్రకృతిలో దొరికే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగ. ఇది ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి మొదలు తొమ్మిది రోజుల పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని భావిస్తారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అందులో గౌరీదేవిని అలంకరించి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ తొమ్మిదో రోజున బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పార్వతి దేవిని ఆశీర్వాదం కోరడం ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడమని తెలిపారు. చిన్నారులు ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని వచ్చి ఒకచోట పెట్టి వాటి చుట్టూ చప్పట్లు కోలలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు



### ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.

**అక్షర విజేత ఖమ్మం: –** తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని నేటి నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు వారు శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు నేటి నుండి తొమ్మిది రోజులు మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆడి పాడేందుకు పూర్తి ఏర్పాట్లు నిర్వహించనున్నారు.

## అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ... ఓ సిటీ



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ. వరంగల్ ఓసిటి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని చంటి పిల్లల నుండి పెద్దల వరకు తేడా లేకుండా రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మను తీసుకువచ్చి బతుకమ్మ పాటలతో కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలతో అలంకరించి మహిళల కోసం అన్ని ఏర్పాట్లు చేసిన ఓ సిటీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ . ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ సొల్లేటి శ్రీధర్ రెడ్డి జనరల్ సెక్రటరీ దొంతుల సంతోష్ శోభన్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రిషి రవికుమార్ ఎర్రబెల్లి రేణుక కార్యదర్శి మెన్టిరెడ్డి అశోక్ ఘటిక శ్రీనివాస్ గణపతి శ్రీనివాస్ ప్రభాకర్ కుమార్ గణేష్ సిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కిలకం..

### విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది

### టి యు డబ్ల్యు జె (ఐ జె యు) జిల్లా అధ్యక్షులు మాధవరావు కు సన్మానం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కిలకమని నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించారు. అనంతరం టియుడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాధవరావు ను ఆప్యాయతగా ఆలింగనంతో పాటు కరచాలనం చేసి ఆయనతో ముచ్చటించారు. ఇటీవల నూతనంగా అధ్యక్షుడిగా బాధ్యతగా తీసుకున్న మాధవరావును ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతర శ్రామికులని, ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదలను ఎత్తిచూపుతూ ప్రజలకు ప్రశ్నించే గొంతుకలుగా నిలబడుతుండడం చాలా గర్వకారణమని అన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు భాస్కర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, గట్టు వెంకన్న, ఉప్పల భాస్కర్, జగదీశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శరన్న నవరాత్రి మహోత్సవాలకు ముసబైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం





**అక్షరవిజేత.దేవరకొండ :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఈనెల 22 తారీకు నుండి అక్టోబర్ మూడో తారీకు వరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభమవుతాయి సాయంత్రం అమ్మవారు దేవాలయం మాడవీధుల్లో స్వర్ణ రథంపై అమ్మవారి రథయాత్ర నిర్వహిస్తారు నాలుగో తారీఖు అమ్మవారి శోభయాత్ర దేవరకొండ ప్రముఖ వీధుల నుండి ఊరేగింపు ద్వారా భీమనపల్లి చెరువులో అమృత స్నానం చేస్తారు అత్తారింటికి వెళ్లినా. ఎక్కడ ఉన్నా. క్రమం తప్పకుండా నాటి నుంచి నేటి వరకు. నిర్వహించే బతుకమ్మ పండుగ కార్యక్రమం లో పాల్గొనడం. ఆనవాయితీగా వస్తోంది అని అన్నారు

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండగ సంబరాలు







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం ,శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగను జరుపుకోవడానికి లైట్లు, విశాలమైన ప్రదేశాన్నిఏర్పాటు చేసిబతుకమ్మ వేడుకలు మహిళలు జరుపుకోవడానికి పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది .బతకమ్మ పండగ ఎంగిలిపూల బతుకమ్మతో మొదలు కావడం తో మహిళలు, చిన్నపిల్లలు, అధిక సంఖ్యలో పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఈ ఎంగిలిపూల బతుకమ్మ తంగేడు,బంతి, చామంతి, మాందార, తీరొక్క రకాల పూల ను సేకరించి బతుకమ్మను పేర్చి ఎంతో సంతోషంగా యువతులు కోలాటం, ఆటపాటలతో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ నేత ఏనుగుల తిరుపతి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రత్యేకతని బిజెపి నేత ఏనుగుల తిరుపతి తెలిపారు. దసరా బతుకమ్మ ఉత్సవాల భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని సందడి చేశారు. తెలంగాణలో ఆడపడుచుల పండుగగా పేరుగాంచిందని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగకు సార్ధకత చెందిందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్,హర్జిత్ సింగ్,సాయి ముదిరాజ్,సాయి చరణ్ మరియు కాలనీ పెద్దలు ఏగుర్ల మల్లేశ్,రాజు ముదిరాజ్ ,బాలరాజు,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు.. కాంగ్రెస్

గ్రావెల్ త్రవ్వకాలు అభివృద్ధి పనులకు మాత్రమే

సిపిఎం పార్టీ సిద్ధాంతాలు పక్కనపెట్టి వ్యక్తిగత సిద్ధాంతాలు అమలు చేస్తున్నారు

వారు చేసేది చైతన్యం లేని పాదయాత్ర

సిపిఎం పార్టీ ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్న ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ




**అక్షర విజేత ఎర్రుపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో మధిర నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాలకు లింకు రోడ్లకు, అభివృద్ధి పనులకు మాత్రమే గ్రావెల్ తొలకాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలియజేశారు. ఆదివారం స్థానిక మండల కేంద్రమైన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ పకృతి సంపద దారి మల్లుతుందని అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నాయని సిపిఎం పార్టీ నాయకులు చేస్తున్న రాద్ధాంతాన్ని మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. కమ్యూనిస్టులు సిద్ధాంతాన్ని మార్కిస్టుల ఎజెండాను పక్కనపెట్టి సొంత ఎజెండాతో సిపిఎం నాయకులు ప్రవర్తిస్తున్నారని, జిల్లాలో ఎక్కడలేని విధంగా ఎర్రుపాలెం మండలంలో సిపిఎం పార్టీ వింతపోకడలకు తెరలేపుతుందని మండిపడ్డారు.ప్రభుత్వ అధికారులను బెదిరించాలని చూస్తే సహించలేదని ఘాటుగా బదులిచ్చారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గం మదిరని తీర్చిదిద్దేందుకు నిత్యం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేరును ఉచ్చరించడానికి నైతిక హక్కు కూడా సిపిఎం పార్టీకి లేదని ధ్వజమెత్తారు.వేల కోట్లు నిధులతో రోడ్లు తీసుకొచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే సిపిఎం నాయకుల కంటికి కనబడలేదా అని ప్రశ్నించారు.ప్రతి గ్రామాన్ని మరో గ్రామానికి అనుసంధానం చేస్తూ ఎన్నడు లేని విధంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని దృఢ సంకల్పంతో ఉపముఖ్యమంత్రి కోట్లు వెచ్చించి రోడ్లను,ఇందిరమ్మ ఇండ్లు చేపట్టారు అన్నారు. మహారాష్ట్ర,నాగపూర్ నుండి వరంగల్ ఖమ్మం మీదుగా విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే (ఎన్ హెచ్ 163 జి) నిర్మాణం కోసం లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ అవసరం ఉందని ప్రభుత్వం అనుమతితోనే గ్రావెల్ క్వారీ నుంచి మాత్రమే తోలకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నడు లేని అభివృద్ధిని చూసి ఓర్వలేక తమఅస్తిత్వం కాపాడుకోవాలని ఆరాట పడుతున్నారన్నారు. ఇక మీ ఆటలు చెల్లవని ప్రశాంతంగా దినదిన అభివృద్ధి చెందుతున్న మండలానికి మచ్చ తేవద్దని, మొండి వైఖరితో అభివృద్ధిని అడ్డుకుంటామంటే జెండాలు తిరగబడతాయని హెచ్చరికలు జారీ చేశారు. మీ పాదయాత్ర వల్ల ఒరిగేది ఏమీ లేదని ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలపై నిరసన తెలిపితే స్వాగతిస్తాం ..కానీ కొత్త సమస్యలు సృష్టించాలని చూస్తే ఊరుకోమన్నారు.అ ప్రజాస్వామికంగా ప్రవర్తిస్తే వారి చర్యలను ఎదుర్కొనటానికి దేనికైనా సిద్ధమే అన్నారు

# కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఎంపీడీవోకు వినతి


ఎమ్మార్పీఎస్ దౌలాపూర్ గ్రామ అధ్యక్షులు నాగరాజు

**అక్షర విజేత గజ్వేల్ :** వృద్ధులు వితంతువులు వికలాంగులు చేయూత పింఛన్దారులకు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని గత రెండు నెలలుగా ప్రభుత్వానికీ కనబడుతలేదా అని ఎమ్మార్పీఎస్ దౌలాపూర్ గ్రామ అధ్యక్షులు ముక్కెర నాగరాజు, ప్రధాన కార్యదర్శి కేశపురం పెద్దులు ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం దౌలాపూర్ గ్రామంలో అర్హత ఉన్న పేదలకు పెన్షన్లు మంజూరు చేయాలని పెన్షన్ దారుల దరఖాస్తులను జగదేవపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాంరెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు పేదల పక్షాన ఉంటాం గెలవగానే పెన్షన్లు వెంటనే పెంచుదాం. అర్హులందరికీ పెన్షన్లను ఇస్తాం అని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత పెన్షన్ దారులను మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వం 20 నెలలుగా పెన్షన్దారుల యొక్క డబ్బును ఇతర పథకాలకు మళ్లించి వృద్ధులను వితంతువులను వికలాంగులను చేయూత పింఛన్దారులందరినీ మోసం చేస్తుందని అన్నారు.పక్క రాష్టం లో వికలాంగులకు 6016/- వృద్దులకు చేయూత పెన్షన్ దారులందరికి 4016/- మొత్తమే లేవలేని వారికి 15 వేల రూపాయలు ఇస్తుంటే ఇక్కడ ప్రభుత్వ హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు. వృద్ధులు రెండు వేల పెన్షన్ తోటి నెల మొత్తం ఎలా బతుకుతారని ప్రశ్నించారు కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయిన వితంతువులు కుటుంబ భారాన్ని మోస్తూ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇవన్నీ ప్రభుత్వనికి కనబడుతలేదా అని ప్రశ్నంచారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి పింఛన్దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాన్ని ప్రతి గ్రామ గ్రామాన తెలియ పరిచి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఆకారం ప్రశాంత్,ఎమ్మార్పీఎస్ సహాయ ప్రతినిధి కుక్కెర రమేష్, ఆకారం బాబు,అధికార ప్రతినిధి ఆకారం భాస్కర్, ముక్కెర సురేష్,ఆకారం మల్లేశం, ముక్కెర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.


# సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు





**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అండర్ 14 బాలబాలికల కబడ్డీ పోటీల ఎంపికలను నర్సింహులపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సెప్టెంబర్ 21న జిల్లా ప్రెసిడెంట్ గాడి పెల్లి సతీష్, సెక్రటరీ తోట సురేష్,ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు, అనంతరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ పోటీలో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఇందులో నుండి 14 మంది బాలురు, 14 మంది బాలికలను ఎంపిక చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుండి 28వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా మక్తల్ మండలంలో జరగబోయే 35వ సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైన వారిని పంపించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సైదులు గణపురం సోమన్న, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మురళి, జానకిరామ్, అనిల్, విజయ్ రాజు, ఈశ్వర్, మధు, పీ.ఈ. టీలు, పీ.డీలు శంకర్ నాయక్, వరప్రసాద్, సురేష్, క్రీడ అభిమానులు, అమీర్ పాషా, రాంపల్లి లక్ష్మయ్య, అలువాల శ్రీనివాస్, కాస యాకయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఏ ఆహారాలను తినాలి..? వేటిని తినకూడదు..?



మన శరీరంలో జీర్ణ వ్యవస్థను రెండో మెదడుగా పిలుస్తారు. ఎందుకంటే మెదడుకు, జీర్ణ వ్యవస్థకు నేరుగా సంబంధం ఉంటుంది. మనం ఎంత ఆహారం తినాలి.. వేటిని తినకూడదు.. అనే సంకేతాలను మన మెదడు జీర్ణ వ్యవస్థకు పంపిస్తుంది. కానీ మనం వాటిని పూర్తిగా అర్థం చేసుకోవడం లేదు. కనుకనే ఆహారపు అలవాట్లు మారిపోయి జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతోంది. ఇక మన శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ అనేది శరీరం మొత్తానికి ఎల్లప్పుడూ రక్షణ కవచంలా పనిచేస్తుంది. కానీ రోగ నిరోధక వ్యవస్థ సరిగ్గా పనిచేయాలన్నా కూడా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలి. కనుక జీర్ణ వ్యవస్థకు ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంటుంది. మనం తినే ఆహారాలు, తాగే ద్రవాలపై నియంత్రణ ఉండాలి. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. దీంతో జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోగలుగుతాము. ఎలాంటి రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక అందుకు ఏయే ఆహారాలు పనిచేస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**ప్రో బయోటిక్ ఆహారాలు..**

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేందుకు గాను ప్రో బయోటిక్ ఆహారాలను అధికంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రో బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రో బయోటిక్ ఆహారాల విషయానికి వస్తే వాటిల్లో పెరుగు మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చు. పెరుగును చాలా మంది తింటారు. ఇందులో ప్రోటీన్లు సైతం అధికంగా ఉంటాయి. అయితే పెరుగును తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కానీ కొందరు పెరుగులో చక్కెర కలిపి తింటారు. అలా ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. కేవలం ఉప్పుతో మాత్రమే తినాలి. చక్కెరతో పెరుగును కలిపి తినడం వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాకు హాని జరుగుతుంది. చెడు బ్యాక్టీరియా పెరుగుతుంది. కనుక పెరుగుతో చక్కెర కలపకుండానే తినాల్సి ఉంటుంది. అప్పుడు ఎలాంటి జీర్ణ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

**ఓట్స్, యాపిల్స్..**

కొంబుచా అనే ఓ ప్రత్యేకమైన హెర్బల్ టీ కూడా ప్రో బయోటిక్స్ జాబితాకు చెందుతుంది. ఈ టీని రోజూ తాగుతున్నా కూడా జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పైగా ఈ టీని సేవిస్తుంటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అయితే వీటిని స్వల్ప మోతాదులో తినాల్సి ఉంటుంది. మరీ అతిగా తినకూడదు. అలాగే వెల్లుల్లి, ఉల్లిపాయలు కూడా జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తాయి. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అరటి పండ్లలో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. రోజూ ఒక అరటి పండును తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఓట్స్‌ను కూడా తినవచ్చు. యాపిల్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాకు కావల్సిన శక్తిని అందిస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**వేటిని తినకూడదు..?**

బీన్స్, పప్పు దినుసులు, శనగల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. అవిసె గింజలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. రోజూ గుప్పెడు మోతాదులో అవిసె గింజలను కాస్త వేయించి తినవచ్చు. సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో వీటిని తింటే మేలు జరుగుతుంది. మటన్ బోన్స్ సూప్ కూడా జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇందులో కొల్లాజెన్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇక జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోకూడని ఆహారాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. అత్యధిక చక్కెర కలిగిన ఆహారాలు, కృత్రిమ స్వీటెనర్లు, మద్యం, వేపుళ్లు, కొవ్వు కలిగిన ఆహారాలు, నూనె పదార్థాలను తినకూడదు. ఇవి జీర్ణ వ్యవస్థకు ఎంతో హాని చేస్తాయి. ఇలా ఆహారాల విషయంలో జాగ్రత్తలను పాటిస్తే జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.


# ఇబ్రహీంపట్నంలో భారీ వర్షం

కుమ్మరి కుంట కాలనీలో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు.

ఇంతమంది నాయకులు హామీలు ఇచ్చిన పరిస్థితి మాత్రం మారడం లేదు.

కుమ్మరికుంట కాలనీవాసుల ఆవేదన.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారీ వర్షానికి ఇబ్రహీంపట్నం కుమ్మరి గుంట కాలనీలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం సాయంత్రం నుండి భారీగా కురుస్తున్న వర్షానికి కుమ్మరి కుంట కాలనీలోని పలు ఇళ్లలోకి భారీగా వర్షాపు నీరు చేరింది. సిరివేరు ప్రభు ఇంటిలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో ఇంట్లో వస్తువులు అన్నీ నానిపోయాయి చిన్నపిల్లలు ఉన్న ఇంటిలోకి వర్షపు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. ఎంతమంది నాయకులు వచ్చిన ఎన్ని హామీలు ఇచ్చిన మాకు మాత్రం న్యాయం జరగడం లేదని ఎప్పుడు భారీ వర్షం వచ్చినా ఇదే పరిస్థితి అని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు విస్తరణకు వ్యాపారస్తులు సహకరించండి

ఇరువైపులా డబ్బాలను తొలగింపు







**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో బషీరాబాద్ నుండి కరణ్ కోట్ వరకు 30 కోట్ల నిధులు తో డబుల్ రోడ్డు కు నిధులు మంజూరు అయ్యాయి. బషీరాబాద్ మండల కేంద్రంలో రోడ్డు పనులు ప్రారంభం సేవాలాల్ విగ్రహం నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న రేకులు డబ్బాలను తొలగించడం జరిగింది. సేవాలాల్ విగ్రహం నుండి పోచమ్మ గుడివరకు సిసి రోడ్డు పనులకు మార్గమధ్యంలో, పశువుల దవఖాన, టెలిఫోన్ భవనం ముందు, హిటాచితో మట్టిని తొలగించే పనులు ప్రారంభించారు. సేవాలాల్ విగ్రహం నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు వెడల్పుకు ఇరువైపులా ఉన్న రేకులడబ్బాలను ఆదివారంరోజు డాబ్బల యజమానులు కొలతలు చూసుకొని వాటిని తొలగించడం జరిగింది. వర్షాకాలం ఉన్నది కాబట్టి ఆ మట్టి తీసిన ప్రాంతంలో నిత్యం తిరిగే వాహనాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా అధికారులకు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు స్థానికులు పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కోరుతున్నారు.

# కాప్రా డివిజన్ లో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ విస్తృతంగా పర్యటించారు







**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఈరోజు కాప్రా డివిజన్లో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి పర్యటించారు.కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ముందుగా జోనల్ కమీషనర్ కి వర్షాలకు నిండిన కాప్రా చెరువును చూపించారు. చెరువులోకి మురుగు నీరుచేరకుండా స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ల ద్వారా వర్షపు నీటిని చేరేలాగా చర్యలు చేపట్టగా స్వచ్ఛమైన నీరుతో చెరువు నిండిన కాప్రా చెరువు చూసి సంతోషం వ్యక్తం చేసిన జోనల్ కమీషనర్ , చెరువు అలుగు పొంగుతుండటంతో కాప్రా చెరువు నీరు వృధా కాకుండా సంరక్షణకు, అలాగే చెరువులో గుర్రపుడెక్క, వ్యర్థాలు చేరకుండా రక్షణ మరియు చెరువు సుందరీకరణకు చర్యలు చేపడతామని గారు తెలిపారు.అలాగే సాధన విహార్ కాలనీలో వరదబాధిత వలస కార్మికుల కుటుంబాలను పరామర్శించారు. సాధన విహార్ కాలనీలో వరద నీటికి పాక్షికంగా దెబ్బతిన్న బ్రిడ్జి స్థానం లో నూతన బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని కాప్రా డిప్యుటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు జెడ్ సి ఆదేశించారు.సీనియర్ సిటీజన్స్ అధికంగా నివసించే అశోక్ మణిపూరి కాలనీలో ఇళ్ల వెనుక కాప్రా చెరువు నాలాను పటిష్టంగా నిర్మించాలని అధికారులకు ఆదేశించారు.ఓ యూ టీ కాలనీలో రూ. 98లక్షల వ్యయంతో జరుగుతున్న మూడు పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించి, పార్కుల సుందరీకరణ పనులకు అధనపు నిధులు అవసరమని కార్పొరేటర్ వివరించగా, జోనల్ కమీషనర్ పార్కుల అభివృద్ధికి అదనపు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.వలువర్ నగర్, గెలిలియో నగర్ కాలనీలలో మినీ స్టేడియాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.అలాగే బాస్కెట్ బాల్ సర్ఫ్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యుటీ కమీషనర్ జగన్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ , డిప్యుటీ ఇంజనీర్ బాలకృష్ణ , అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్ , ఏ ఎం హెచ్ ఓ , ఎంటమాలాజీ, వివిధ విభాగల అధికారులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినవచ్చా..?
# అసలు కోడిగుడ్లను ఎవరు తినకూడదు..?

కోడిగుడ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. కోడిగుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటలను కూడా చేస్తుంటారు. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే గుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే కోడిగుడ్లను తినే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. కోడిగుడ్లను అసలు ఎవరు తినకూడదు..? షుగర్ ఉన్నవారు గుడ్లను తినవచ్చా..? కోడిగుడ్లను ఎంత మోతాదులో తినాలి..? వీటిని అధికంగా తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..? అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇక వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.



### డయాబెటిస్ ఉంటే..?

డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినాలా.. వద్దా.. అని సందేహిస్తుంటారు. అయితే డయాబెటిస్ ఉన్నప్పటికీ కోడిగుడ్లను తినవచ్చు. మానేయాల్సిన పనిలేదు. కానీ మోతాదులోనే తినాలి. కోడిగుడ్డులో ఉండే పచ్చ సొన తీసేసి తినాల్సి ఉంటుంది. లేదంటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (ఏడీఏ) చెబుతున్న ప్రకారం ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 గుడ్లను తినవచ్చు. లేదా వారంలో 7 నుంచి 12 గుడ్ల వరకు తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు మాత్రం రోజూ ఒక గుడ్డును తిన్నా అందులోని పచ్చ సొనను తీసి తినాల్సి ఉంటుంది.

### ఎవరు తినకూడదు..?

కోడగుడ్లలో హై క్వాలిటీ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగాలభిస్తాయి. కనుక కోడిగుడ్లను తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కోడిగుడ్లలో ఉండే ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. ఇక గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కోడిగుడ్లను అసలు తినకూడదు. ఎందుకంటే రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది మళ్లీ హార్ట్ ఎటాక్ కు దారి తీయవచ్చు. కనుక గుండె సమస్యలు ఉన్నవారు గుడ్లను తినకూడదు, లేదా డాక్టర్ సూచన మేరకు తినాల్సి ఉంటుంది.

### పోషకాలు అధికం..

అలర్జీలు ఉన్నవారికి కొన్ని రకాల ఆహారాలు పడవు. సోయా అలర్జీలు ఉన్నవారికి కోడిగుడ్లు పడవు. కనుక అలాంటి వారు కూడా కోడిగుడ్లను తినకడూదు. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు కూడా గుడ్లకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. లేదంటే గుండెపై భారం పడి స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఒక మీడియం సైజ్ కోడిగుడ్డును తినడం వల్ల మనకు 72 క్యాలరీల శక్తి లభిస్తుంది. 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ లభిస్తాయి. అలాగే విటమిన్ బి12, డి, బి2, సెలీనియం, కోలిన్ వంటి పోషకాలు గుడ్లలో అధికంగా ఉంటాయి. ఆరోగ్యవంతులు అయినా సరే కోడిగుడ్లను మోతాదులోనే తినాలి. అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. జీర్ణశక్తి మందగిస్తుంది. సాల్మోనెల్లా బ్యాక్టీరియా బారిన పడి ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక కోడిగుడ్లను తినే వారు ఈ జాగ్రత్తలను పాటిస్తూ వాటిని తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# శ్రీ రామునీ తల్లి ఉయ్యాలో



శ్రీ రామునీ తల్లి ఉయ్యాలో శ్రీమతి కౌసల్య ఉయ్యాలో
ప్రేమతో శాంతను ఉయ్యాలో పిలిచి దగ్గర తీసి ఉయ్యాలో
నా తల్లి శాంతమ్మ ఉయ్యాలో నా ముద్దులపట్టి ఉయ్యాలో
అత్తవారింటికి ఉయ్యాలో ఆనందముగా పొమ్ము ఉయ్యాలో
అత్తమామల సేవ ఉయ్యాలో ఉత్తమంగా చెయ్యి ఉయ్యాలో
భర్తను సేవించ ఉయ్యాలో వైకుంఠంబున ఉయ్యాలో
వారిపైన ప్రేమ ఉయ్యాలో వాసుదేవుని పూజ ఉయ్యాలో
పేదరికము చూసి ఉయ్యాలో ప్రీతి తప్పకు తల్లి ఉయ్యాలో
కలిగి ఉన్నంతల ఉయ్యాలో కనిపెట్టి తిరగాలి ఉయ్యాలో
ఇరుగు పొరుగిండ్లకు ఉయ్యాలో తిరగబోకోయమ్మ ఉయ్యాలో
అందుకే ముందుగా ఉయ్యాలో ఆలోచనుండాలి ఉయ్యాలో
ఏది చూసిన గాని ఉయ్యాలో ఏది చేసినగాని ఉయ్యాలో
చేసే పనులందు ఉయ్యాలో చిత్తంబు నిలపాలి ఉయ్యాలో
పని చెడినంక ఉయ్యాలో చింతించి ఫలమేమి ఉయ్యాలో
మాట జారిన వెనుక ఉయ్యాలో మరితిరిగి రాదమ్మ ఉయ్యాలో
అందుకే ముందుగా ఉయ్యాలో అలోచనుండాలి ఉయ్యాలో
అపకీర్తి తోను ఉయ్యాలో బతికి ఫలమేమి ఉయ్యాలో
సాధు సత్పురుషులు ఉయ్యాలో సమయానికేతెంచు ఉయ్యాలో
అన్నపానాదుల ఉయ్యాలో ఆదరించుము తల్లి ఉయ్యాలో
అత్తవారింటికి ఉయ్యాలో అమ్మవారింటికి ఉయ్యాలో
మంచిపేరు తెమ్ము ఉయ్యాలో మా తల్లి శాంతమ్మ ఉయ్యాలో
కొడుకులు బిడ్డలు ఉయ్యాలో కొమరొప్పకలగని ఉయ్యాలో
నిండు ముత్తైదువై ఉయ్యాలో ఉండవమ్మ తల్లి ఉయ్యాలో
మంచిపేరు తెమ్ము ఉయ్యాలో మా తల్లి శాంతమ్మ ఉయ్యాలో
కొడుకులు బిడ్డలు ఉయ్యాలో కొమరొప్ప కలగని ఉయ్యాలో
నిండు ముత్తైదువై ఉయ్యాలో ఉండవమ్మ తల్లి ఉయ్యాలో

### ఆడాలె పాడాలె..

తెలంగాణ జానపదుల నేల. తల్లి బతుకమ్మ వాళ్ల మది నిండిన దైవం. అలాంటి తల్లిని అచ్చంగా తమ రీతిలోనే కొలవాలని అందమైన పాటలు కట్టారు. ముచ్చటైన ఆటలు కట్టారు. గౌరమ్మ చుట్టూ ప్రదక్షిణ చేస్తూనే, మనసు నిండా పూజ చేసుకునే విభిన్నమైన రీతి ఇది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో%ా% అంటూ ఆమెను తమ పాటల్లోనే జగమంతా ఊరేగిస్తారు. కలౌ నామ సంకీర్తనం అంటుంది శాస్త్రం. కలియుగంలో పాట ద్వారానే, నామ స్మరణ ద్వారానే భగవంతుణ్ని చేరుకోగలమట. అలా అర్చించినా యాగం చేసినంత ఫలమట. అందుకే బతుకమ్మ పండుగ నాడు ఒక్క చేయి, గొంతే కాదు తనువంతా ఆడిపాడి అమ్మను అర్చిస్తుంది. అదే గౌరమ్మకు అసలైన పూజ. అందుకే పండుగ వేళ మనమంతా గొంతెత్తి పాడాలె ఆనందంగా ఆడాలె!

# ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే ఎలాంటి రోగాలు ఉండవు.. సీజనల్ వ్యాధులు రావు..!



వర్షాకాలంలో చాలా మందికి సహజంగానే దగ్గు, జలుబు వంటి సమస్యలతోపాటు జ్వరాలు కూడా వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే ఈ వ్యాధులు అంత సులభంగా తగ్గవు. కనుక మనం అన్ని సీజన్లలోనూ రోగ నిరోధక శక్తిని అధికంగా కలిగి ఉండాలి. అందుకు గాను పలు రకాల మొక్కలు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేద ప్రకారం పలు రకాల మొక్కలు మనకు అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలను అందిస్తాయి. అలాంటి మొక్కల్లో కొన్నింటిని మనం ఇంట్లో పెంచుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ముఖ్యంగా ఈ మొక్కలను వర్షాకాలం సీజన్‌లో కచ్చితంగా ఇంట్లో పెంచుకోవాలి. దీంతో ఎప్పటికప్పుడు ఆయా మొక్కల ఆకులను మనం తాజాగా సేకరించి ఉపయోగించుకోవచ్చు. ఇక మనం ఈ సీజన్‌లో ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాల్సిన మొక్కలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. తులసి, పుదీనా.. తులసి మొక్క దాదాపుగా అందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం తులసి మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పలు వ్యాధులను నయం చేస్తుంది. ఒక వేళ ఆధ్యాత్మిక పరంగా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోకపోయినా ఆరోగ్యం దృష్ట్యా అయినా కూడా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి. తులసి ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దగ్గు, జలుబు, జ్వరం తగ్గేలా చేస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. తులసి ఆకులను 3 లేదా 4 తీసుకుని ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తినాలి. లేదా తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను అయినా తాగవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ఇక పుదీనా మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాల్సి ఉంటుంది. ఈ ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. రోగాలను నయం చేస్తాయి. ఈ ఆకులను వంటల్లోనూ ఉపయోగించుకోవచ్చు. వాము, కలబంద.. వాము మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాలి. ఇవి జీర్ణకోశ, శ్వాసవ్యవస్థ సమస్యలను తగ్గిస్తాయి. వాము ఆకులను కూరల్లో వేసుకోవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఈ ఆకుల రుచి ఘాటుగా ఉంటుంది కనుక నేరుగా తినలేరు. దగ్గు, జలుబు, అజీర్తి వంటి సమస్యలను తగ్గించేందుకు ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. అలాగే కలబందను కూడా ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాలి.

# సెల్ఫీ.. మరింత స్టయిలిష్‌గా!

చిన్నాపెద్దా తేడాలేకుండా ఈరోజుల్లో అందరికీ నచ్చిన పదం.. సెల్ఫీ! ఏ ప్రదేశానికి వెళ్లినా, ఎవ్వరిని కలిసినా.. ఒక సెల్ఫీ దిగడం ఇప్పుడు సాధారణమై పోయింది. దాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం.. లైక్‌లు, కామెంట్లు చూసి సంతోషించడం.. ఫ్యాషన్‌గా మారింది. మరి.. ఏమిటా సెల్ఫీ? దాన్ని మరింత స్టయిలిష్‌గా తీసుకోవడం ఎలా? మరిన్ని లైక్‌లు కొల్లగొట్టలాంటే.. ఎలాంటి చిట్కాలు పాటించాలి? పదండి.. తెలుసుకుందాం! సెల్ఫీ.. అంటే స్వీయ చిత్రం. మనల్ని మనమే ఫొటో తీసుకోవడం. ఒకప్పుడు మన కెమెరాతో మన ఫొటో తీసుకోవాలంటే.. వెంట ఒకరు ఉండాల్సిందే! కెమెరానువారికి ఇచ్చి.. మనకు నచ్చేలా ఫొటో తీయించుకునేవాళ్లం. అయితే.. కెమెరా లేకపోయినా, ఎప్పుడూ మన చేతిలోనే ఉండే స్మార్ట్‌ఫోన్ కెమెరాతో.. మనకి నచ్చినట్టుగా మన ఫొటో మనమే తీసుకోవడమే సెల్ఫీ అంటే! దాదాపు ఒక దశాబ్దం క్రితం వరకూ మనం ఇలాంటి ఆలోచన చేసి ఉండం. కానీ, ఈ డిజిటల్ యుగంలో.. కొత్తకొత్త స్మార్ట్‌ఫోన్‌ల రాకతో సెల్ఫీలు తీసుకోవడం చాలా సులువైంది. దీనికి ప్రత్యేకంగా కెమెరా అవసరం లేదు. మన ఫొటో తీయడానికి ఇంకొకరి మీద ఆధారపడాల్సిన అవసరం అంతకన్నా లేదు. ఎప్పుడైనా.. ఎక్కడైనా.. మన సెల్ఫీ మనమే తీసుకోవచ్చు. ఆ జ్ఞాపకాల్ని భద్రంగా దాచుకొని.. మనకు దగ్గరైన వాళ్లతో పంచుకోవచ్చు. మనం ఏ పర్యటనకు వెళ్లినా, మనవాళ్లు ఎవరు కలిసినా.. ఆ మధుర క్షణాలను, అనుభూతులను సెల్ఫీల రూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.

### సెల్ఫీ.. టిప్స్!

మరి ఇంత ప్రాముఖ్యమున్న సెల్ఫీలను ఎలా తీయాలి? ఒక మంచి జ్ఞాపకాన్ని.. ఒక మంచి సెల్ఫీ రూపంలో ఎలా బంధించాలి? అందుకు కావాల్సిన సరంజామా.. టిప్స్ ఏంటి?

### జాగ్రత్త జాగ్రత్త..

సెల్ఫీలు ఎంత ఆనందాన్ని ఇస్తాయో.. వాటిని దిగే సమయంలో చూపే అత్యుత్సాహం, అంతే విషాదాన్ని తెచ్చిపెడుతుంది. 2008 నుంచి 2021 వరకు ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరమైన ప్రదేశాలలో సెల్ఫీలు తీసుకుంటూ దాదాపు 400 మంది మరణించారని జర్నల్ ఆఫ్ ట్రావెల్ మెడిసిన్ అధ్యయనం చెబుతున్నది. నిజానికి సెల్ఫీలు ప్రమాదకరమైనవి, ప్రాణాంతకమైనవి కాకపోయినా.. కొండ చరియలు, జలమార్గాలు లేదా వన్యప్రాణుల దగ్గర అజాగ్రత్తగా సెల్ఫీలు తీసుకోవడం ప్రమాదకరమని ఈ అధ్యయనం హెచ్చరిస్తున్నది. మీరు అద్భుతమైన సెల్ఫీతో అందరి మన్ననలూ పొందవచ్చు. కానీ, అందుకోసం రిస్క్ చేయడం తెలివైన పని కాదు. అన్ని హెచ్చరికలనూ పరిగణనలోకి తీసుకోండి. అన్ని జాగ్రత్తలూ పాటించండి. ఎందుకంటే.. మీ సెల్ఫీని పంచుకోవడానికి మీరే లేకపోతే.. ఆ ఫొటో తీసి ఏం లాభం? అందుకే.. సెల్ఫీ తీసుకునేటప్పుడు చుట్టూ ఏం జరుగుతున్నదనే విషయంపై ఎరుకతో వ్యవహరించండి. మంచి సెల్ఫీ తీసుకోవడానికి కావాల్సిన ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవడానికి ఈ చిట్కాలు మీకు సహాయపడతాయని ఆశిస్తూ..

### కావాల్సినవి..

1. ఫ్రంట్ కెమెరా ఉన్న ఒక స్మార్ట్‌ఫోన్
2. సెల్ఫీ స్టిక్ (ఉంటే మంచిది)

**టిప్ నెం 1 :** ముందుగా మీ ఫోన్ కెమెరా సెట్టింగ్స్ గురించి సరిగ్గా తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇప్పుడు వస్తున్న అనేక స్మార్ట్‌ఫోన్‌లలో సెల్ఫీల కోసం ప్రత్యేకమైన సెట్టింగ్స్ ఉంటున్నాయి. వాటి గురించి తెలుసుకోవడం కూడా అవసరం. మనం సెల్ఫీ తీసుకునే చోట వెలుతురు సరిగ్గా ఉండకపోవచ్చు. ఇతర కారణాల వల్ల మనం సెల్ఫీ తీసుకోవడం కష్టం అవ్వొచ్చు. ఇలాంటి సమయాల్లో మన ఫోన్‌లో కెమెరా సెట్టింగ్స్ గురించి సరైన అవగాహన ఉంటే.. ఈ ఇబ్బందులను అవలీలగా అధిగమించొచ్చు.

**టిప్ నెం 2 :** ఒక మంచి సెల్ఫీ రావడంలో.. మీ ఆటిట్యూడ్, మీ చుట్టూ ఉన్న పరిసరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సెల్ఫీ తీసుకునే ముందు రిలాక్స్ అవ్వండి. మీకు సంతోషం తెప్పించే విషయాన్ని గుర్తుచేసుకోండి. దీనివల్ల మీ ముఖం మీద ఒక చిరునవ్వు వెలుగుతుంది. ఆ చిరునవ్వు.. మీ సెల్ఫీకి నిజమైన అందాన్ని తీసుకొస్తుంది.

**టిప్ నెం 3 :** ఎలాంటి ఫొటోలు తీయడానికైనా.. లైటింగ్ అనేది చాలా ముఖ్యం. లైటింగ్‌లో ఏమాత్రం తేడా వచ్చినా.. ఫొటోపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముందుగా ఫోన్‌ను మీ ముఖం ఎదుట ఉంచండి. సెల్ఫీ కెమెరాను ఆన్ చేసి.. మీ ముఖంపై వెలుతురు, నీడ ఎక్కడెక్కడ పడుతున్నాయో జాగ్రత్తగా చూసుకోండి. ఇప్పుడు ఫోన్‌ను అలాగే పట్టుకొని.. 90 డిగ్రీలు తిరగండి. మీ ముఖంపై వెలుతురు సరిగ్గా పడుతున్నదని గుర్తించిన తర్వాత.. సెల్ఫీ తీసుకోండి.

**టిప్ నెం 4 :** సెల్ఫీలో మీ బ్యాక్‌గ్రౌండ్/ బ్యాక్‌డ్రాప్ అనేది కూడా ముఖ్యమే. అలాగే, సెల్ఫీలో ఎలాంటి డిస్ట్రాక్షన్స్, డిస్టర్బెన్స్ లేకుండా చూసుకోవాలి. ఉదాహరణకు.. మీరు చార్మినార్ ముందు సెల్ఫీ తీసుకోవాలని అనుకున్నారనుకోండి. మీ వెనకాల చార్మినార్ తప్ప వేరేవాటి మీద కెమెరా ఫోకస్ లేకుండా చూసుకోవాలి. వచ్చీపోయే వాళ్లు ఫోకస్ అయితే.. సెల్ఫీలో డిస్ట్రాక్షన్స్ వస్తాయి. దాంతో మీ సెల్ఫీ అర్థమే మారిపోతుంది. ఇలాంటి రద్దీ ప్రదేశాల్లో సెల్ఫీ స్టిక్స్ వాడటం మంచిది. ఎందుకంటే.. సెల్ఫీ స్టిక్ అనేది డిజిటల్ కెమెరాను, సాధారణంగా స్మార్ట్‌ఫోన్‌ను చేతి పరిధికి మించి ఉంచుతుంది. ఫలితంగా.. ఫొటోలు, వీడియోల్లో ఎలాంటి డిస్టర్బెన్స్ రాకుండా ఉంటాయి.

**టిప్ నెం 5 :** ఎప్పుడూ ఒకే యాంగిల్‌లో సెల్ఫీలు దిగితే.. అన్నీ ఒకేలా కనిపిస్తాయి. అందుకే.. కాస్త క్రియేటివ్‌గా ఆలోచించండి. సెల్ఫీలు దిగడంలో కొత్తదనం చూపించండి. కొత్తకొత్త యాంగిల్స్‌లో సెల్ఫీలు దిగండి. ఆ చిత్రాలు మీ స్నేహితులనే కాదు.. మిమ్మల్ని కూడా ఆశ్చర్యానికి గురిచేస్తాయి.

**టిప్ నెం 6 :** ఇప్పుడు వస్తున్న సరికొత్త మోడల్ స్మార్ట్‌ఫోన్‌లు.. సెల్ఫీ పోర్ట్రెయిట్ మోడ్‌లను అందిస్తున్నాయి. ఇవి మీ ఫొటోల్లో మిమ్మల్ని హైలైట్ చేయడానికి మీ ముందు.. వెనక ఉండే నేపథ్యాలను బ్లర్ చేస్తాయి. అందుకే, మీరొక్కరే సెల్ఫీ దిగాలనుకుంటే.. పోర్ట్రెయిట్ మోడ్‌లోకి వెళ్లిపోండి.



# రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా వాకింగ్ చేయాల్సిందే ఎందుకంటే



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వేళకు భోజనం చేయాలి. అలాగే సరైన వ్యాయామం లేదా శారీరక శ్రమ కూడా ఉండాలి. అప్పుడే మనకు రోగాలు రాకుండా ఉంటాయి. అకస్మాత్తుగా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటాం. అయితే వ్యాయామం విషయానికి వస్తే అన్నింటిలోనూ వాకింగ్ ను ఉత్తమమైన వ్యాయామంగా చెప్పవచ్చు. దీన్ని ఏ వయస్సు వారైనా చేయవచ్చు. ఇందుకు డబ్బు వెచ్చించాల్సిన పనిలేదు. వాకింగ్ అనేది సహజసిద్ధమైన తేలికపాటి వ్యాయామం. ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది వ్యాయామం చేయడం లేదు. కానీ రోజుకు కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే వాకింగ్ చేయాలని వైద్య నిపుణుల చెబుతున్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఎన్నో లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు.

### గుండె పనితీరు..

రోజూ వాకింగ్ చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి. రోజూ వాకింగ్ చేయడం వల్ల షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. షుగర్ ఉన్నవారికి వాకింగ్ ఉత్తమమైన వ్యాయామం అని చెప్పవచ్చు. వాకింగ్ చేయడం వల్ల ఎముకలు బలంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసు బారి విరిగిపోయే రిస్క్ తగ్గుతుంది. వృద్ధాప్యంలోనూ ఎముకలు ఎంతో ఆరోగ్యంగా ఉంటాయి. కనుక రోజూ వాకింగ్ చేయాల్సి ఉంటుంది.

### బరువు తగ్గేందుకు..

బరువు తగ్గాలనుకునే వారు లేదా బరువును నియంత్రణలో ఉంచాలనుకునే వారు రోజూ వాకింగ్ చేస్తే మంచిది. 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేస్తే ఏకంగా 100 క్యాలరీలను కరిగించవచ్చు. దీంతో శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఉత్తమమైన వ్యాయామం కోసం చూస్తుంటే వారికి వాకింగ్ మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇక వాకింగ్ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

### వాపులు, నొప్పులు తగ్గుతాయి..

వాకింగ్ చేయడం వల్ల కీళ్లు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాలు పట్టుకుపోయి నొప్పులు వచ్చే వారు వాకింగ్ చేస్తుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. దీంతో కీళ్లు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. వాటి వాపులు, నొప్పులు తగ్గుతాయి. అదేవిధంగా వాకింగ్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థకు రక్త సరఫరా పెరుగుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను సైతం శరీరం సులభంగా శోషించుకుంటుంది. వాకింగ్ చేయడం వల్ల మెదడు యాక్టివ్‌గా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. దీని వల్ల వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా చూసుకోవచ్చని అంటున్నారు. వాకింగ్ చేస్తే నలుగురితోనూ సంబంధాలు మెరుగు పడుతాయి. సమాజంలోని ఇతర వ్యక్తులతో సత్సంబంధాలను నెలకొల్పవచ్చు. అలాగే వాకింగ్ అనేది చాలా తేలికపాటి వ్యాయామం కనుక ఎవరైనా దీన్ని చేయవచ్చు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## హార్ట్ ఎటాక్ వచ్చే 30 రోజుల ముందు ఈ సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి జాగ్రత్త పడండి



ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు. ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

### కళ్ల కింద వాపులు..

హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు. అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమానించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి.

### ఛాతిపై బరువు పెట్టినట్లు..

రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈ నొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.

### ఎడమ వైపు నొప్పి ఉంటే..

చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చే గుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్ నొప్పి వచ్చి పోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు. సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆ నొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్ కు ముందు లేదా హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా అయితే మీ లివర్ ప్రమాదంలో పడిందని అర్థం



మన శరీరంలో అంతర్గతంగా ఉండే అవయవాల్లో లివర్ కూడా ఒకటి. ఇది సుమారుగా 800కు పైగా జీవక్రియలను నిర్వహిస్తుందని వైద్యులు చెబుతున్నారు. మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. మనకు శక్తి అందేలా చూస్తుంది. శరరీంలోని కొవ్వును కరిగిస్తుంది. వ్యర్థాలను బయటకు పంపుతుంది. అయితే ప్రస్తుతం చాలా మంది లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా ఫ్యాటీ లివర్ సమస్య వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే లివర్‌లో కొవ్వు చేరినా, ఇతర కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అయినా మన శరీరం మనకు పలు సూచనలను తెలియజేస్తుంది. ఆ లక్షణాలను బట్టి మన లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఇక లివర్ డ్యామేజ్ అయినప్పుడు మన శరీరం ఎలాంటి సంకేతాలను చూపిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### పాదాల వాపులు..

లివర్ పనితీరు సరిగ్గా లేనప్పుడు శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా అవయవాల్లో నీరు చేరుతుంది. దీంతో శరరీం వాపులకు లోనవుతుంది. కాళ్లలో, పాదాల్లో వాపులు వస్తాయి. మడమల దగ్గర వాపులు కనిపిస్తాయి. వేలితో నొక్కితే చర్మం లోపలికి పోతుంది. ఈ లక్షణం గనక కనిపిస్తుందంటే లివర్ పాడైందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే లివర్ డ్యామేజ్ అయిన వారికి పచ్చ కామెర్లు వస్తాయి. దీంతో చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారుతాయి. అయితే కామెర్లు వచ్చినంత మాత్రాన లివర్ డ్యామేజ్ అయిందని కాదు. కానీ కామెర్లు కనిపిస్తే మాత్రం అజాగ్రత్త చేయకూడదు. అది లివర్ డ్యామేజ్‌కు సూచన కూడా అయి ఉండవచ్చు. కనుక ఈ లక్షణం కనిపించినా కూడా అనుమానించాల్సిందే.

### చర్మం కాంతిలో మార్పు..

లివర్ డ్యామేజ్ అయినప్పుడు లేదా లివర్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు చర్మం మెరిసినట్లు కనిపిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను లివర్ బయటకు పంపలేదు. అందువల్ల చర్మం అలా కనిపిస్తుంది. ఈ లక్షణం కనిపిస్తున్నా కూడా జాగ్రత్త పడండి. అదేవిధంగా లివర్ డ్యామేజ్ అయితే కాళ్లలో రక్తనాళాలు సాలె పురుగుల మాదిరిగా బయటకు కనిపిస్తాయి. ఇక శరీరంలో ఏ భాగంలో అయినా సరే సులభంగా గాయాలు అవుతున్నా, తరచూ దురద వచ్చి దద్దుర్లు కనిపిస్తున్నా లివర్ డ్యామేజ్ అయిందని అర్థం చేసుకోవాలి. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నవారిలో సైతం ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి.

### గోళ్ల రంగు..

లివర్‌లో ఏదైనా సమస్య ఉంటే గోళ్లు కూడా రంగు మారుతాయి. గోళ్ల మీద తెలుపు రంగు మచ్చలను గమనించవచ్చు. లేదా గోళ్లు పసుపు రంగులోకి మారిపోతాయి. అలాగే నడుస్తున్నప్పుడు కాళ్లలో అసౌకర్యంగా ఉంటుంది. సరిగ్గా నడవలేకపోతుంటారు. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. లివర్‌కు సంబంధించిన అన్ని పరీక్షలను చేయించుకోవాలి. దీంతో లివర్ సరిగ్గా పనిచేస్తుంది లేనిదీ తేలిపోతుంది. ఫలితంగా ఏదైనా సమస్య ఉంటే వెంటనే చికిత్స తీసుకోవచ్చు. దీని వల్ల లివర్ పూర్తిగా దెబ్బతినకుండా ఉంటుంది. ప్రాణాంతకం కాకుండా ముందుగానే మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# సృజనాత్మక కథలో సంస్కరణాతకత




వాస్తవికతను కలిగిన గద్య కల్పిత గాథను 'కథ' అంటారు. తెలుగులో కథలు వచ్చినంతగా కథా విమర్శ లేదని అందరూ అంగీకరిస్తారు. కథా నిర్మాణంలో వస్తువు, భాష, శైలి, శిల్పం, ఇతివృత్తం, పాత్రలు, సన్నివేశ చిత్రణ, సంభాషణలు, రచయిత గొంతు వంటి ఇత్యాది అంశాల్లో 'వాస్తవికత, కల్పితాంశం' అనేవి ప్రధానమైనవి. కథలో పాఠకునికి 'వాస్తవికత' అనేది మానవ జీవన సారూప్యతను కలిగిస్తే, 'కల్పితాంశం' అనేది మానవ భావోద్వేగ జ్ఞానాన్ని లోతుగా విస్తరించడానికి దోహదపడుతుంది. కథలో రచయిత కల్పిత స్థాయిని బట్టి కథలను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. వాస్తవికత లోపించిన ఊహాజనిత కథలు, తక్కువ కల్పితాంశం కలిగిన కథలు, కల్పితాంశం లోపించిన వాస్తవిక కథలు, వాస్తవికత, కల్పితాంశం సమపాళ్లలో కలిగి ఉన్న కథలు. కథ కూడా సృజనాత్మక ప్రక్రియేనని అందరూ ఒప్పుకుంటున్నా, నిజానికి కల్పితానికి, సృజనకు వ్యత్యాసం ఉన్నది. కథలో రచయిత ఊహకు సృజన అవసరమైనా, అది అక్కడే ఆగిపోతే దానిని 'కల్పితం' అంటారు. అలా కాకుండా ఊహను వాస్తవికంగా మార్చడానికి ప్రయత్నిస్తే దాన్ని 'సృజనాత్మకత' అంటారు. దీని ఆధారంగా కథలను వాస్తవిక, కల్పిత, సృజనాత్మక కథలుగా వర్గీకరించుకోవచ్చు. సృజనాత్మక కథల్లో సామాజిక ఆదర్శం ఉంటుంది. ఆదర్శం సామాజిక సంస్కరణను కోరుకుంటుంది. రచయిత ఊహలో కథాంశం స్వీయ లేదా సామాజిక సమస్య ప్రధానంగా, వాస్తవిక ప్రపంచంతో అనుసంధానమై పరిష్కారం కనుగొనడానికి దారిని అన్వేషిస్తున్నట్టుగా సృజనాత్మక శైలిలో ఉంటుంది. కల్పితాంశ కథలో కథకుడు తనతో పాటుగా పాఠకులను ఊహా ప్రపంచం వరకు మాత్రమే పరిమితం చేయగలడు. వారు మిథ్యా ప్రపంచ అవధులను దాటి వాస్తవిక ప్రపంచంలోకి అడుగుపెట్టలేరు. కాబట్టి, సృజనాత్మక కథల్లో 'సంస్కరణవాదం' ఉంటుంది. తెలుగులో మొదటగా వచ్చిన కథల్లో ఈ సంస్కరణవాదమే ప్రధానంగా కనిపిస్తుంది. తెలుగు కథలో కల్పితాంశం క్రమంగా సృజనాత్మకత వైపు పరిణామం చెందడంతోనే కల్పితవాదం నుంచి, వాస్తవిక, సంస్కరణవా దం పరిణామం చెందింది. కల్పిత కథలుగా విక్రమార్క కథలు, దశకుమార చరిత్ర, పంచతంత్ర కథలు, కాశీమజిలీ కథలతో పాటుగా జానపద కథలు భారతీయ సాహిత్యంలో అచిరకాలంగా ప్రజల మన్నన పొందిన కథలు. కవి త్వం లాగే కథ కూడా కాలంతో పాటు పరిణామం చెంది సంస్కరణవాదం సామాజికవాదంగా మారింది. దీని ఫలితంగా తెలుగులో వచ్చిన కథలు సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పులను ప్రతిబింబించే విధంగా రాయబడినాయి. అభ్యుదయ కథలు, విప్లవ కథలు, దళిత కథలు, స్త్రీవాద కథలు, మైనారిటీ కథలు, బహుజనవాద కథలు, ప్రాంతీయ, అస్తిత్వ ఉద్యమాల నేపథ్యం ఉన్న కథల వంటి అనేక రకాల సంస్కరణ ప్రధానంగా కథా సాహిత్యం వచ్చింది. అయితే, కథా సాహిత్యంలో ఉన్నంతగా సంస్కరణవాదమనేది కవిత్వంలో కనిపించదు. కల్పనలో సంస్కరణవాదమనేది సామాజిక మార్పును ప్రోత్సహించడానికి ఒక సృజనాత్మక కళాసాధనం. గురజాడ అప్పారావు 'దిద్దుబాటు' కథలో వేశ్యాలోలుడైన భర్తను భార్య కాపాడుకోవడం, బండారు అచ్చమాంబ రాసిన 'ధన త్రయోదశి' కథలో దురాశకు లొంగకుండా ఉండటం కథాంశాలు. సురవరం ప్రతాపరెడ్డి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా 'సంఘాల పంతులు' కథను రాశాడు. చెరబండరాజు రాసిన విప్లవ కథ 'చిరంజీవి'. పోలీసు వ్యవస్థను విమర్శిస్తూ, నక్సలిజానికి సానుభూతిగా ఈ కథను రాశాడని ఉమ్మడి ఏపీలోని శాసనసభలో హోంమంత్రి చదివి, ఈ కథను ప్రభుత్వం నిషేధించినట్టుగా ప్రకటించారు. నెల్లూరి కేశవస్వామి కథలు ఫ్యూడల్ సమాజానికి 'యుగాంతం' పలికిన కథను, మతంతో సంబంధం లేని 'కేవలం మనుషులం' వంటి కథలను రాశారు. పీవీ నరసింహారావు రాసిన 'గొల్ల రామవ్వ' కథ నిజాం వ్యతిరేక ఉద్యమ కాలం నాటి కథ. వెట్టిచాకిరి, శ్రమదోపిడీపై బోయ జంగయ్య రాసిన 'ఎచ్చరిక', గ్రామీణ దోపిడీ, అణచివేత ప్రధానంగా అల్లం రాజయ్య రాసిన 'ఎదురు తిరిగితే' వంటివి అభ్యుదయ కథలు. విప్లవ సాహిత్య అవగాహనలో బహుజన, దళిత జీవన తాత్వికతతో కథలు రాసిన వారు బీఎస్ రాములు. 'పాలు' కథలు తెలంగాణ సామాజిక పరిణామాన్ని వివరించే కథలు. తెలంగాణలో దళిత కవిత్వం వచ్చినంతగా కథలు రాలేదనే విమర్శ ఉన్నది. ఈ లోటును గుడిపల్లి నిరంజన్ సంపాదకీయంలో 'తెలంగాణ దళిత కథలు', ప్రతీ ఏటా వచ్చే 'కథా వార్షికలు' ఆ లోటును భర్తీ చేస్తున్నాయి. బోయ జంగయ్య 'పనిష్మెంట్' కథ, కాలువ మల్లయ్య 'వెలి' కథ, జూపాక సుభద్ర 'రామక్క మాన్యం', జాజుల గౌరీ 'మన్ను బువ్వ' వంటి కథలతో దళిత స్త్రీలను చైతన్యవంతులను చేస్తే, ఇల్లిందల సరస్వతీదేవి, పాకాల యశోద 'ఎచ్చమ్మ కథలు', ముదిగంటి సుజాతారెడ్డి 'విసుర్రాయి', షాజాహానా'సిల్ సిలా', 'లద్దాఫ్ని' వంటి వారు తమ కథల ద్వారా మహిళలను చైతన్యపరిచారు. ఓల్గా రచించిన 'అయోని' కథ స్త్రీ సంస్కరణవాద ఇతివృత్తంతో కూడిన కథ. ఇందులో పదేండ్ల బాలిక తన స్త్రీత్వంపై వ్యథాపూరిత ఆగ్రహం వ్యక్తం చేసిన సాంఘిక సంస్కరణవాదం శక్తివంతంగా కనిపిస్తుంది. పొట్లపల్లి రామారావు, వట్టికోట ఆళ్వారుస్వామి, కాంచనపల్లి చిన వెంకట రామారావు, ఆవుల పిచ్చయ్య లాంటి వారు కాల్పనికతకు దూరంగా, వాస్తవిక ఉద్యమ సంఘటనలను ప్రతిబింబిస్తూ కథలు రాశారు. గూడూరి సీతారాం సిరిసిల్ల కార్మికుల జీవితాలను, బహుజన జీవితాలను దేవులపల్లి కృష్ణమూర్తి 'కథల గూడు, తారుమారు' కథలలో, ఉప్పల నరసింహం 'సబ్బండ వర్గాల సారస్వతం' పేరుతో కథలను రాశారు. ఇవన్నీ సంస్కరణవాద కథలే. సంస్కరణవాద కథల్లో కల్పితాంశంతో రాసిన కథలు, సృజనాత్మకతతో రాసిన కథలున్నాయి. సృజనాత్మక కథల్లో ఊహాజనిత ప్రపంచం కనపడదు. వాస్తవిక జీవన సమస్యలు, సామాజిక సంవేదనలుంటాయి. సమాజంలోని కట్టుబాట్లను కాపాడే ఆదర్శం పట్ల నిరసన ఈ కథల్లో వ్యక్తం చేయబడి ఉంటాయి. అయితే సంస్కరణవాద కథల్లో హితబోధనం ప్రధానంగా ఉండి, కళాత్మకత శైలి లోపించడం వల్ల పాఠకులను ఆకట్టుకోలేని శైలి ఉంటుందనేది ప్రధాన విమర్శ. అయినప్పటికీ తెలుగు కథాకల్పనలో సామాజిక సంస్కరణవాదమే పైచేయి సాధించిందని నిరభ్యంతరంగా చెప్పవచ్చు.

# రాజనీతితో పాటు సుభాషితం




'దానేన పాణిర్నతు కంకణేన/స్నానేన శు ద్ధిర్నతు చందనేన/
మానేన తృప్తిర్నతు భోజనేన/జ్ఞానేన ముక్తిర్నతు మండనేన'
దానం చేయడంతోనే చేతులు శోభిల్లుతాయి కానీ, కంకణాలు ధరించడం వలన కాదు.
స్నానం వలననే దేహశుద్ధి అవుతుంది కానీ, చందన లేపం వల్ల కాదు.
ఇచ్చే గౌరవంతోనే తృప్తి కలుగుతుంది కానీ, భోజనం పెట్టడం వల్ల కాదు.
జ్ఞానం వల్ల ముక్తి లభిస్తుంది కానీ తిలకాదులు ధరించడం వల్ల కాదు.
ఇది 'చాణక్య నీతిశాస్త్రమ్'లోని అధ్యాయం 17లోనున్న 12వ శ్లోకం.

చాణక్యుడి (క్రీ.పూ.350-275) అసలు పేరు విష్ణుగుప్తుడు. మగధ సామ్రాజ్యంలో జన్మించినాడు. ఇతడు చాణక్యుడూ, కౌటిల్యుడూ అనే పేర్లతోనే సుప్రసిద్ధుడు. చాణక్యుడు భారతీయతత్వవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా అగ్రగణ్యుడు. క్రీ.పూ.343-321ల మధ్య మగధరాజ్యాన్ని ఏలిన ఎనిమిది మంది రాజుల నందవంశ ప్రజాకంటక నిరంకుశ ప్రభుత్వాన్ని కూల్చేసి, యువకుడైన చంద్రగుప్త మౌర్యుడికి రాజగురువై శిక్షణ ఇచ్చి ఆతడిని మగధరాజ్య సింహాసనంపై రాజుగా అధిష్ఠింపజేసిన రాజకీయ మేధావి ఈ చాణక్యుడు. తన శిష్యుడు చంద్రగుప్తుడిని రాజుగా తీర్చిదిద్దడానికి ఆరు వేల శ్లోకాలు గల రాజకీయ 'అర్థశాస్త్రమ్'ను రచించి ఒక సామాన్యుడిని (చంద్రగుప్తుడిని) రాజుగా తయారుచేసిన దిట్ట (కింగ్ మేకర్)గా పేరుగాంచినవాడు ఈ చాణక్యుడు. తన రాజకీయ 'అర్థశాస్త్రమ్'లో ప్రపంచ ప్రఖ్యాతుడై మేధావులతో 'ప్లాటో', 'అరిస్టాటిల్', 'నికోలో మాకియ వెల్లి'లతోనూ పోల్చబడినాడు. అర్థశాస్త్రమే కాకుడా నీతిశాస్త్రమ్ కూడా రాసినట్టు చాలామందికి తెలియదు. నానా శాస్త్రాలను కూలంకషంగా అధ్యయనం చేసిన చాణక్యుడు- 'ప్రణమ్య శిరసా విష్ణం త్రైలోక్యాధిపతిం ప్రభుం/ నానా శాస్త్రోద్ధృతం వక్ష్యే రాజనీతి సముచ్ఛయం' త్రిలోకాధిపతి, సర్వ వ్యాపకుడు, ప్రభువైన విష్ణువుకు ప్రణమిల్లుతూ నానాశాస్త్రాల నుంచి తీసుకున్న రాజనీతి, నీతి శ్లోకాలను సంకలనం చేసి చెప్తున్నాను- అంటూ 'చాణక్య నీతిశాస్త్రమ్'ను వెలువరించాడు. ఇది 'చాణక్య నీతి దర్పణం'గా కూడా పిలవబడుతోంది. ఈ గ్రంథంలో మొత్తం 17 అధ్యాయాలూ, 332 శ్లోకాలూ ఉన్నాయి. ఇందులో రాజనీతి శ్లోకాలు, సమాజహితం కోసం చెప్పిన శ్లోకాలూ ఉన్నాయి. వీటిలోని నీతులు చాలావరకూ సార్వకాలికాలైనా కొన్ని మాత్రం ఆ నాటి సమాజం వరకే పరిమితం. మానవుడు దీనిని యథాశాస్త్రంగా చదివితే ధర్మోపదేశ కార్యాకార్యాలు, మంచిచెడ్డలు అవగాహన చేసుకోగలడని వక్కాణించినాడు. దేనితో సర్వజ్ఞత్వం సిద్ధిస్తుందో అటువంటి నీతిని లోకహితం కోసం చెప్తున్నానన్నాడు.

### 'దుష్టాభార్యా, శఠం మిత్రం'


(అ. 1, శ్లో.5) అనే శ్లోకంలో మాటవినని భార్యా కుత్సితుడైన మిత్రుడు, ఎదురు మాట్లాడే సేవకుడు, విష సర్పం ఉన్న ఇంట్లో నివసించడం మృత్యువే అనడంలో సందేహం లేదంటాడు. ఏ ప్రాంతంలో ఆదరాభిమానాలు దొరక వో, ఏ వృత్తీ దొరకదో, బంధువులుండరో, విద్యాభ్యాసానికీ అవకాశం ఉండదో, ఆ ప్రాంతం నివాసయోగ్యం కాదనీ, వదిలిపెట్టాలని అంటాడు. (అ.1, శ్లో.8) ప్రతి పర్వతంలో మాణిక్యాలు దొరకవు. ప్రతి ఏనుగు కుంభస్థలంలో ముత్యాలూ ఉండవు. అన్ని చోట్లా సజ్జనులూ ఉండరని వివరిస్తాడు. (అ.2, శ్లో.9) అతి సౌందర్యవతి కావడం వల్ల సీత, అతి గర్వంతో రావణుడు, అతి దానంతో బలి చక్రవర్తి బంధితులైనారు. కనుక 'అతి సర్వత్ర వర్జయేత్' అంటూ, అతిని వదిలి పెట్టాలని చెప్తాడు. (అ.3, శ్లో.12) ధర్మం ధనంతో రక్షింపబడుతుంది, విద్య ధ్యానంతో రక్షింపబడుతుంది, మృదు స్వభావంతో రాజు రక్షింపబడుతాడు. ఇల్లు మంచి పనులతో రక్షింపబడుతుంది. అనే చెప్తాడు. (అ.5, శ్లో.9). దేశంలో చేయబడిన పాపాన్ని రాజు, రాజు చేసిన పాపాన్ని పురోహితుడు, భార్య చేసిన పాపాన్ని భర్త, శిష్యుడు చేసిన పాపాన్ని గురువు అనుభవిస్తారని వివరిస్తాడు. (అ.6, శ్లో.9) చెడు రాజ్యం ఉండటం కంటే రాజ్యం లేకపోవడం మేలు, చెడు స్నేహితుడు ఉండటం కంటే స్నేహితులు లేకపోవడం మేలు, చెడ్డ శిష్యులు ఉండటం కంటే శిష్యుడు లేకపోవడమే మేలు, చెడ్డ భార్య ఉండటం కంటే అసలు భార్య లేకపోవడమే మేలు అని చెప్పేస్తాడు. (అ.6, శ్లో.13) విప్రులు భోజనం చేసి, నెమళ్లు మేఘ గర్జన వినీ, సజ్జనులు ఇతరుల సంపదలను చూసి, పాపాత్ములు ఇతరుల కష్టాలు చూసి సంతోషిస్తుంటారు అంటూ ఇందులో లోకరీతిని విశదపరుస్తాడు. (అ.7,శ్లో.9) దేవుడు కొయ్యలోనో, రాతిలోనో, మట్టిలోనో ఉండడు. మన భావమునందే ఉంటాడు. దైవస్థితికి భావమే కారణం అని కటువైన నిజం చెప్తాడు. (అ.8, శ్లో.11) సంసార విష వృక్షానికి అమృతంతో సమానమైన రెండే ఫలాలు. ఒకటి సుభాషిత మాధుర్యాన్ని రుచి చూడటం, రెండు సజ్జన సాంగత్యం కలిగి ఉండటం అంటాడు. (అ.16, శ్లో.18) పంచ తంత్రానికి మూలమైన 'తంత్రాఖ్యాయిక (క్రీ.శ.300)లో చెప్పినట్టుగా రాజ గురువు, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడూ, వాచస్పతి, శుక్రుడూ, పరాశరాది ఋషుల సరసన స్మరించబడిన చాణక్యుని నీతిశాస్త్రమ్‌లో రాజనీతిని గురించీ, సమాజ సంస్కరణ గురించి చెప్పే ప్రతి శ్లోకం, నీతిబోధక సుభాషిత యుతం ప్రతివారికీ పఠనీయం.

# సస్పెన్స్ మాస్టర్ సర్వస్వం




హిచ్‌కాక్ అంటే సినిమాకు నడకలు నేర్పిన దిగ్దర్శకుడు. సస్పెన్స్‌కు మారుపేరు. ఓ బ్రాండ్, ఓ ప్రపంచం. ఆయన తీసిన ఒక్కో సినిమా గురించి ఎంతైనా మాట్లాడుకోవచ్చు. ఎందరో దర్శకులకు ఆరాధ్యుడు. ఆయనను అనుసరించి ఎన్నో భాషల్లో, ఎన్నెన్నో సినిమాలు వచ్చాయి. సస్పెన్స్ సినిమాలకు హిచ్‌కాక్ గీటురాయి. మచ్చుకు 'సైకో', 'బర్డ్ ఆయన పేరు మీదే 'హిచ్‌కాక్ ప్రెజెంట్స్' అనే టీవీ షో సుదీర్ఘకాలం నడిచింది. అంతేకాకుండా 'హిచ్‌కాక్స్ మిస్టరీ మ్యాగజైన్' పేరిట ఓ పత్రిక కూడా వచ్చిం ది. చివరికి ఆయన జీవితం మీదే ఆంథోనీ హాప్కిన్స్ ప్రధాన పాత్రధారిగా 'హిచ్‌కాక్' అనే టైటిల్‌తోనే సినిమా వచ్చింది. అలాం టి దర్శక దిగ్గజం గురించి 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' అనే పుస్తకాన్ని తెచ్చిన పులగం చిన్నారాయణ, రవి పాడి చేసింది సాహసం అంటే చిన్నమాట అవుతుంది. నిజానికిది బయోగ్రఫీయో లేదా ఫిల్మోగ్రఫీ యో కాదు. హిచ్‌కాక్ సర్వస్వం ఇది. సిం గీతం శ్రీనివాసరావు వంటి దర్శకులు, వీఏకే రంగారావు వంటి పేరొందిన విమర్శకులు, రచయితలు, పాత్రికేయులు రాసిన వ్యాసాలు ఇందులో ఉన్నాయి. అందరూ అభిమానంగా, అపురూపంగానే రాశారు. అంతమంది రచనలను పోగు చేసి, అందంగా గుదిగుచ్చి అం దించారు సంపాదక ద్వయం. సినిమాల చుట్టూ అల్లుకున్న విశేషాలకైతే లెక్కేలేదు. వీటిని సినీ పరిభాషలో ట్రివియా అంటారు. బాపురే అనిపించే స్థాయిలో ఉన్నదీ పుస్తకంలోని సేకరణ. దీన్ని హడావుడిగా చదివి పక్కనపడేయొచ్చు. తాపీగా పూర్తి చేయవచ్చు. లేదా రిఫరెన్స్ గ్రంథంలా వాడుకోవచ్చు. హిచ్‌కాక్ తొలినాళ్లలో తీసిన సైలెంట్ మూవీస్‌తో సహా దేన్నీ వదిలిపెట్టకుండా సర్వ సమగ్రంగా తేవడానికి జరిపిన ప్రయత్నాన్ని అభినందించకుండా ఉండలేం. సినీ పబ్లిసిటీ ఆర్టిస్టుగా సుప్రసిద్ధుడైన ఈశ్వర్ రూపొందించిన అందమైన ముఖచిత్రం తో వెలువడిన 500 పైచిలుకు పేజీల ఈ ఉద్గ్రంథం తెలుగు సినీ సాహిత్యానికి ఓ కొత్త ఒరవడి దిద్దిందని చెప్పవచ్చు. హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, ఆయ న తొలి సినిమా వందేండ్లు పూర్తిచేసు కున్న సమయంలో ఈ పుస్తకం రావడం విశేషం.

# సంతకం



"సంతకం అంటే మనిషి హోదాకీ విలువకీ మాత్రమే కాదు.. మానవత్వానికీ సహృదయతకీ గుర్తింపేనని నిరూపించావు. ఈరోజు నా సంతకం, నీ ఔన్నత్యానికి సాక్ష్యంగా మారుతున్నది. నేను చాలా అదృష్టవంతురాల్ని" అంటూ.. సంతకం చేసిన అనుమతి పత్రాలని వినీత్ చేతిలో పెట్టింది స్నిగ్ధ. ఆ పత్రాలను బల్లమీద పెట్టి.."అదృష్టం నీది కాదు, నాది" అంటూ ఆమెను చుట్టేశాడు వినీత్.కానీ, అసలైన అదృష్టం వాళ్లిద్దరిది కూడా కాదు. అనుకూల దాంపత్యానికి ఉదాత్తమైన భాష్యం చెప్పే ఈ కథ.. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా వినీత్ హైదరాబాద్ వెళ్లడంతో ఆరంభమైంది. హైదరాబాద్‌లో ఎప్పుడూ దిగేచోటే దిగాడు వినీత్. స్నానం చేసి ఎప్పట్లాగే దగ్గరలోని శివాలయానికి బయల్దేరాడు. ఎప్పట్లాగే రణగొణ ధ్వనులతో శబ్ద కాలుష్యాన్నీ, ఇంధనం వెలువరించే పొగలతో వాయుకాలుష్యాన్నీ నగరానికి ఉచితంగా సరఫరా చేస్తూ.. అడ్డదిడ్డంగా పరుగులు తీస్తున్నాయి వాహనాలు. వంతెనమీది నడకదారిలో ఆ చివర కూర్చుని ఉన్నాడొక యువ బిచ్చగాడు. జానెడు గడ్డం-బారెడు జుట్టు. అప్పుడే స్నానం చేసి వచ్చినట్లున్నాడు. నల్లటి గడ్డం మధ్య మరింత నల్లటి ముఖం సూర్యకాంతిలో నిగనిగలాడుతున్నది. అతణ్ని చూసి. 'బుద్ధిగా పని చేసుకోవడం మానేసి అడుక్కోవడం ఏం ఖర్మ?" అనుకుంటూ, అతణ్నేమాత్రం పట్టించుకోకుండా గుడికి వెళ్లిపోయాడు వినీత్. గుడిలో దర్శనం చేసుకుని బయటికి రాగానే మెట్లమీద బిచ్చగాళ్ల అరుపులు చుట్టుముట్టాయి. వాటిని వింటూంటే వంతెన చివరి బిచ్చగాడు గుర్తొచ్చాడు. దాంతో అలవాటు ప్రకారం జేబులోకి వెళ్లబోయిన చేతిని వెనక్కి తీసేసుకున్నాడు. వీళ్లంతా తమ వృత్తి నై-పుణ్యంతో భక్తులకు పుణ్యాన్ని పంచుతున్నామని డబ్బాలు కొట్టిమరీ చాటుకుంటారు. వేసినవాడికి పుణ్యం మాటెలాగున్నా వెయ్యనివాడికి శాపనార్థాలు మాత్రం తప్పవు. మరా గడ్డం బిచ్చగాడు? పాపం అతనికి అడుక్కోవడంలో ఓనమాలు కూడా తెలిసినట్లు లేవు. తెలిస్తే పాదచారులు బిచ్చం వెయ్యడానికి వీలుగా కనీసం తన ముందు తుండుగుడ్డయినా పరుచుకోకుండా ఉంటాడా? ఇచ్చేదేదో అలాంటివాడికి ఇస్తే సద్వినియోగం అవుతుందని అనిపించింది. అందుకే వృత్తి బిచ్చగాళ్ల అరుపుల్ని పట్టించుకోకుండా మెట్లు దిగిపోయాడు. వినీత్ వెళ్లేసరికి ఇంకా అక్కడే కూర్చుని ఉన్నాడా బిచ్చగాడు. అతని కళ్లలో అపారమైన వెలితి. అంతులేని నైరాశ్యం. అవే అతనిపట్ల తనలో జాలి కలిగించి ఉంటాయని అనుకుంటూ.. జేబులో చెయ్యిపెట్టాడు వినీత్. చేతికి ఐదు రూపాయల నాణెం తగిలింది. కానీ దాన్ని తియ్యబుద్ధి కాలేదు. అందుకే పది రూపాయల కాగితం తీసి అతని చేతికందేలా పట్టుకున్నాడు. ఆ బిచ్చగాడు దానివైపు భావరహితంగా చూస్తున్నాడే తప్ప అందుకోవడానికి చెయ్యి ముందుకి చాచడం లేదు. దాంతో అతను గుడ్డివాడేమో అనే అనుమానం కలిగింది. అందుకే ఆ పదిరూపాయల కాగితాన్ని అతని చొక్కాజేబులోకి దూర్చాడు. తన చేతి స్పర్శ తెలిశాకైనా స్పందిస్తాడని అనుకున్నాడు వినీత్. కానీ, అతని నుంచి ఏ ప్రతిక్రియాలేదు. చూపుల్లోకి ఏ భావమూ రాలేదు. అంటే తను ఊహించింది నిజమే కావచ్చు అనుకుంటూ ముందుకు కదిలాడు. నాలుగడుగులు వేశాడో లేదో వెనకనుంచి దుమ్ములగొండి నవ్వులాంటి వెకిలి నవ్వు వినిపించింది. వెంటనే వెనక్కి తిరిగాడు. ఆ బిచ్చగాడు తనలో తనే నవ్వుకుంటూ పదికాగితాన్ని ముక్కలు ముక్కలుగా చింపేస్తున్నాడు. అంటే అతను గుడ్డివాడు కాదు, బహుశా తనిచ్చిన పదిరూపాయలు అతనికి చాల్లేదు కాబోలు అందుకే చింపేసుంటాడు. 'అయినా అడుక్కునేవాడికి అంత అహంకారం పనికిరాదు' అనుకుంటూ తనదారిన తను వెళ్లిపోయాడు. తన బాధ్యతల్లో భాగంగా స్థానిక కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్నాడు వినీత్. అంతలోనే తన శాఖలోనే పనిచేసే ఒక ఉన్నతోద్యోగి తనని బయటికి తీసుకెళ్లి కాఫీ ఇప్పించాడు. పనిలో పనిగా ఐదువందల కట్టనొకదాన్ని జేబులో పెట్టబోయాడు. వినీత్ దాన్ని సున్నితంగా తిరస్కరిస్తుండగా వంతెన బిచ్చగాడు గుర్తొచ్చాడు. దుమ్ములగొండి ఇకిలింపు గుర్తొచ్చింది. ఆ ఉన్నతోద్యోగి ఇచ్చిన డబ్బు తిరస్కరించడానికి తన కారణాలు తనకున్నాయి. అలాగే తన పది కాగితాన్ని చింపి పారెయ్యడానికీ అతని కారణాలు అతనికీ ఉంటాయనుకున్నాడు వినీత్. అలా అనుకోగానే ఆ కారణాలేమిటో తెలుసుకోవాలనే ఆసక్తి మొదలైంది. మధ్యాహ్నం భోజనాల వేళ గదికొచ్చాడు. భోజనం చేస్తూ యథాలాపంగా కిటికీలోంచీ బయటకి చూస్తే వంతెన కనిపించింది. వంతెన చివర బిచ్చగాడూ కనిపించాడు. భోజనం చేస్తూనే ఆ బిచ్చగాణ్ని గమనిస్తున్నాడు వినీత్. అదే సమయంలో వంతెన మీద భార్యాభర్త, వాళ్ల పిల్లాడూ వస్తూ కనిపించారు. ఆ బిచ్చగాణ్ని చూడగానే భార్య ఏదో చెప్పింది. భర్త జేబులోంచి ఓ నాణెం తీసి కళ్లకద్దుకుని భార్యచేతిలో పెట్టాడు. ఆమె కూడా నాణాన్ని కళ్లకద్దుకుని పిల్లాడి చేతికిచ్చింది. అ పిల్లాడుకూడా దాన్ని కళ్లకు అద్దుకున్నాడు. ఆవిధంగా వాళ్లు ముగ్గురూ దానం చెయ్యడానికి ముందే దాని తాలూకూ పుణ్యాన్ని సరిసమానంగా పంచుకోవడం చూసి వినీత్‌కి నవ్వొచ్చింది. పిల్లవాడు తన చేతిలోని నాణేన్ని బిచ్చగాడి ముందు పడేసి తల్లిదండ్రుల వెంట వెళ్లిపోయాడు.ఇప్పుడా బిచ్చగాడి స్పందనెలా ఉంటుందో చూడాలనే కుతూహలంతో అతణ్నే గమనిస్తున్నాడు వినీత్. బిచ్చగాడు ఆ నాణేన్ని తీసుకున్నాడు. నాలుగైదుసార్లు అటూఇటూ తిప్పి చూశాడు. తరువాత దాన్ని గుప్పిట్లో బిగించి గుండెలకి ఆన్చుకున్నాడు. అతని చర్యని చూడగానే.. 'బహుశా అతను చిల్లర నాణాలు తప్ప కాగితాలు తీసుకోడుగాబోలు!' అనే అనుమానం కలిగింది. అయినా తరవాతేం చేస్తాడో చూద్దామనే కుతూహలమైతే తగ్గలేదు. బిచ్చగాడు నాణేన్ని గుండెలకి ఆన్చుకునే మనసులో ఏదో తలుచుకున్నాడు. ఆ తలుచుకున్నది జరుగుతుందో లేదో తేల్చుకోవడానికి బొమ్మా బొరుసూ వేశాడు. నాణెం గిర్రున తిరుగుతూ పైకి వెళ్లింది. కింద పడుతున్నప్పుడు రెండు చేతుల్తో పట్టుకున్నాడు. ఏం పడిందో ఆత్రంగా చూసుకున్నాడు. అనుకున్న ఫలితం వచ్చినట్టు లేదు. అందుకే ఈసారి మరింత పైకి ఎగరేశాడు. ఈసారి కూడా ఫలితం వచ్చినట్టు లేదు. ముచ్చెంగా మూడోసారి ఎగరేసి చూసుకున్నాడు. కోరుకున్న ఫలితం వచ్చుండదు. అందుకే నాణాన్ని కోపంతో విసిరికొట్టాడు. అది తిన్నగా వెళ్లి ఒక పెద్దాయన ముందు పడింది. ఆయన ఓసారి అటూఇటూ చూసి తనని ఎవరూ గమనించ లేదని నిశ్చయం కాగానే.. దాన్ని తీసుకొని జేబులో వేసుకున్నాడు. వినీత్ గుంభనంగా నవ్వుకున్నాడు. మర్నాటి ఉదయం గుడికెళ్లడానికి తయారవుతూ కిటికీలోంచి చూస్తే వంతెన చివరే కనిపించాడా బిచ్చగాడు. క్రమశిక్షణలో వాడు తనలాంటి వాళ్లందరినీ తలదన్నేలా ఉన్నాడనిపించింది. అంత క్రమశిక్షణ కలిగినవాడు ఇంత విచిత్రంగా ప్రవర్తిస్తున్నాడంటే.. అది వెర్రితనమో పిచ్చితనమో అయివుండదు. అయినా దానం తీసుకోని బిచ్చగాడు ఎక్కడైనా ఉంటాడా? ఆ అనుమానంతోపాటుగానే అతణ్ని తన దగ్గర దానం తీసుకునేలా చెయ్యాలనే పట్టుదల కూడా కలిగింది. అందుకే గుడినుంచి వచ్చేప్పుడు బిచ్చగాడి ముందుకెళ్లి నిలబడ్డాడు. అతని కళ్లముందు యాభై రూపాయల కాయితం పెట్టాడు. ఆ బిచ్చగాడు కాగితాన్నే చూస్తున్నాడు. కానీ, అతని చూపుల్లోని భావరాహిత్యం మాత్రం అలాగే ఉంది. వందకాయితం చూపించినా.. రెండువందలు, ఐదువందల కాయితాలు చూపించినా ఆ కళ్లలోకి వెలుగు రాలేదు. రెండువేల కాయితం రద్దయిపోయింది. లేకపోతే దాన్నీ చూపించి ఉండేవాడు. రద్దు చెయ్యడానికే ప్రవేశపెట్టిన కాయితమది. కనుక రద్దయినా బాధలేదు. కానీ, తన పట్టుదల మాత్రం రద్దుకాదు. అందుకే జేబులో ఉన్న డబ్బంతా తీసి అతని కళ్లముందు పెట్టాడు. అయినా ఆ కళ్లలో అదే నిరాసక్తత. అదే నిర్లిప్తత. ఆ చూపుల్లోని భావరాహిత్యం వినీత్‌ని సవాలు చేస్తూనే ఉంది. అందుకే బిచ్చగాడివైపు కోపంగా చూస్తూ.. "అడుక్కునేవాడు ఎంతేస్తే అంత తీసుకోవాలి. ఐదు రూపాయలైనా డబ్బే. పది రూపాయలైనా డబ్బే. చాలకపోతే అడిగి తీసుకోవాలి. అంతేగానీ ఇచ్చినవాణ్ని అవమానించే హక్కులేదు నీకు" అన్నాడు. బిచ్చగాడు మౌనంగానే తీసుకున్నాడు. వినీత్ ఇచ్చిన డబ్బు లెక్కపెట్టాడు. ఆ తరువాత.. "నేను అడుక్కునేవాడినని ఎవరు చెప్పారు మీకు?" అంటూ, ఆ డబ్బుని వినీత్ చేతిలో పెట్టేసి మళ్లీ భావరాహిత్యంలోకి వెళ్లిపోయాడు. వినీత్‌కి ఒక్కసారిగా చెళ్లున చెంప పగలగొట్టినట్లయింది. ఆ తరువాత తను ఆవేశంతో ఎన్ని మాట్లాడినా, ఎన్ని మాటలన్నా ఆ బిచ్చగాడి నుంచి సమాధానంగా వచ్చింది మాత్రం కేవలం శూన్య దృక్కులే. చివరికి తనే మౌనం వహించి, వెనుదిరక్క తప్పలేదు. వినీత్‌కి ఆరోజంతా పదేపదే గుర్తొస్తూనే ఉన్నాడా బిచ్చగాడు. అతనితో పంతానికిపోయి అవమానం పాలైనందుకు కాదు. అసలా గెడ్డం యువకుడు ఎవరు? ఎందుకక్కడే ఉంటున్నాడు? అతని సమస్యేమిటి? అక్కడే కూర్చుంటే పూటెలా గడుస్తుంది? అన్నీ ప్రశ్నలే. అన్ని ప్రశ్నలెదురైనా ఆ బిచ్చగాడితో నాకెందుకు? అనే ప్రశ్నమాత్రం పుట్టలేదు. మర్నాడు గుడికెళ్లేప్పుడు వంతెన ఇవతలివైపు కాకుండా అవతలివైపు నుంచి వెళ్లాడు. కానీ వచ్చేప్పుడు మాత్రం బిచ్చగాడి మాట మర్చిపోయాడు. అందుకే ఇవతలివైపుగా వచ్చేశాడు. తన మతిమరుపును తనే తిట్టుకుంటూ హడావుడిగా నడుస్తున్నాడు. బిచ్చగాడి దగ్గరకొస్తున్నకొద్దీ ఏదో జంకు. ఏదో అపరాధభావం. కానీ, ఆ మనిషి చూపులు మాత్రం అలాగే ఉన్నాయి.. భావరహితంగా! ఇప్పుడెందుకో ఆ మనిషి గురించి 'బిచ్చగాడు' అనుకోవడానికి కూడా తటపటాయిస్తున్నది మనసు. ఉంది.. ఏదో ఉంది. ఆ మనిషిలో తను ఊహించనిదేదో ఉంది. అందుకే చూపులు తిప్పుకోలేక పోతున్నాడు. అలా చూస్తుంటే మనసులోకి వస్తున్న ఆలోచనలన్నీ దగ్గరదాకా వచ్చి అక్కడే ఆగిపోతున్నాయి. తన జీవితంలో స్నిగ్ధ ప్రేమ తప్ప మరేదీ ఇంతగా వేటాడలేదు. అందుకే అతణ్ని దాటి వెళ్లిపోతున్నప్పుడు వినీత్ కాళ్లు సన్నగా కంపించాయి. ఆ రాత్రి ఫోన్‌లో స్నిగ్ధతో మాట్లాడుతూ వంతెన యువకుడి గురించి చెప్పాడు. "అలాంటి మనుషుల్లో మనం చదవని శాస్త్రాలు, మనం చూడని సత్యాలు ఎన్నో ఉంటాయి. వదిలి పెట్టద్దు. విషయం కనుక్కో!" అన్నది స్నిగ్ధ. సమయానికి తగిన సలహాలివ్వడంలోనూ, సహకారం అందించడంలోనూ తనని మించినవారు లేరు. రాత్రంతా ఆ యువకుడికి పూటెలా గడుస్తుందో తెలుసుకోవాలన్న ఆలోచనతోనే గడిచిపోయింది. మరునాటి ఉదయం ఫలహారం చేస్తున్నప్పుడు వచ్చిందో ఆలోచన. వెంటనే రెండు ఇడ్లీలు, మసాలా దోశ పొట్లం కట్టించుకున్నాడు వినీత్. అరడజను పూతరేకులు కూడా కొన్నాడు. తిన్నగా గెడ్డం యువకుడి దగ్గరికి వెళ్లాడు. వినీత్ చేతిలోని పొట్లాలు చూడగానే భావరహితమైన ఆ శూన్యదృక్కుల్లోకి ఒక్కసారిగా చైతన్యం వచ్చింది. ఇవ్వకముందే పొట్లాలు లాగేసుకున్నాడు.. పూతరేకుల్ని ఒళ్లో పెట్టుకున్నాడు. ఇడ్లీ విరుచుకుని తినబోయే ముందు వినీత్ వైపు చూస్తూ.."అన్నదాతా సుఖీభవ!" అన్నాడు.

### అక్కడితో ఆగలేదు...

"తినగా మిగిలింది ఊరికే పడెయ్యడం ఎందుకని నాకు ఇస్తారంతే! కానీ ఇలా నాకోసం ప్రత్యేకంగా తీసుకొచ్చింది మీరొక్కరే!" అన్నాడు. అతను తింటుండటాన్ని చూసి తృప్తిగా ముందుకు నడిచాడు వినీత్. అలా నడుస్తుంటే అమ్మ గుర్తొచ్చింది. 'అన్నపూర్ణమ్మ తల్లి పట్టెడన్నంతో అంతులేని తృప్తినిస్తుంది. కానీ, లక్ష్మీదేవికి తృప్తి అనే మాటే తెలీదు. మా చిన్నప్పుడు బియ్యమో పప్పులో కూరలో వేస్తే తీసుకునేవారు. ఇప్పుడు డబ్బులు తప్ప ఇంకేమీ తీసుకోవడం లేదు. మనుషుల్లో తృప్తి అనేదే లేకుండా పోతున్నది' అని బాధపడుతూ ఉంటుంది. అమ్మ గనుక ఈ యువకుణ్ని చూస్తే ఎంత సంతోషిస్తుందో అనుకున్నాడు. హైదరాబాద్ వచ్చిన పని పూర్తయింది. మధ్యాహ్నం తను భోజనం చేశాక గడ్డం యువకుడి కోసం భోజనం కట్టించుకొచ్చాడు వినీత్. ఈ వారం రోజుల్లోనూ వినీత్‌తో కొంచెం స్నేహం కలిసినట్లు అనిపించింది. అందుకే, అతణ్ని అల్లంత దూరంలో చూడగానే సంబరంగా ఎదురొచ్చాడు గడ్డం యువకుడు. భోజనం పొట్లం అందుకున్నాడు. ఇద్దరూ నడుస్తున్నారు. అతని స్థానం చేరగానే ఒక్కసారిగా చతికిలబడ్డాడు. వినీత్ జేబులో చెయ్యిపెట్టాడు. అంతకుముందు ఆ యువకుడు వెనక్కిచ్చిన డబ్బు అలాగే మడతపెట్టి ఉంది. దాన్ని బయటికి తీశాడు. "నేను మా ఊరెళ్లిపోతున్నాను. ఈ డబ్బుంచు! అవసరానికి పనికొస్తుంది". "తీసుకుంటాను. కానీ, నాకు కావాల్సినంత మీరివ్వలేరు". "ఇచ్చే ప్రయత్నం చేస్తాను. చెప్పండి.. ఎంత కావాలి?". "పది లక్షలు?.. చెప్పండి, ఇవ్వగలరా? మీరు ఇవ్వలేకపోయినా ఇవ్వగలిగినవాళ్లు సిద్ధంగా ఉన్నారు. కానీ, నాకు కావాల్సింది డబ్బు కాదు. ఎందుకంటే.. డబ్బు కొనలేనివి ఎన్నో ఉంటాయి. నాకు కావాల్సింది మీ దగ్గర ఉంది. మీ దగ్గరే కాదు.. అందరి దగ్గరా ఉంది. కానీ, ఎవ్వరూ ఇవ్వరు. ఇవ్వనిదాన్ని దానంగా కోరడంలో అర్థం లేదు!"."నేను మాట తప్పను. ఒకవేళ నేను తప్పాలనుకున్నా మా స్నిగ్ధ తప్పనివ్వదు. అడగండి.. నా దగ్గర ఉన్నదైతే తప్పకుండా ఇస్తాను"."అందరూ ఇంతే! అడక్కముందు పెద్ద దానకర్ణుడిలా ఏం కావాలన్నా ఇస్తామంటారు. అడిగాక మళ్లీ ముఖం చూపించరు". "అందరూ అలాగే ఉండరు. నిస్సంకోచంగా అడగండి"."ఇవ్వడానికి మీరొప్పుకొంటే చాలదు. మీవాళ్లూ ఒప్పుకోవాలి. కానీ, వాళ్లొప్పుకోరు. వాళ్లు ఒప్పుకోకపోతే చట్టం ఒప్పుకోదు". "మావాళ్లు ఒప్పుకొంటారో లేదో మీకెలా తెలుసు? కేవలం మీ అనుభవాల్ని మించిన సత్యం ఉండదనే భ్రమలోంచి బయటకు రండి. నిస్సందేహంగా అడగండి.. మీకు కావాల్సిందేమిటి?". "నా మూత్రపిండాల్లో ఒకటి చెడిపోయింది. నెలరోజుల్లో మార్చకపోతే నేను బతకను. ఇప్పుడు చెప్పండి.. నాకో మూత్రపిండం దానం చేయగలరా?".

### "పది లక్షలు?..

చెప్పండి, ఇవ్వగలరా? మీరు ఇవ్వలేకపోయినా ఇవ్వగలిగినవాళ్లు సిద్ధంగా ఉన్నారు. కానీ, నాకు కావాల్సింది డబ్బు కాదు. ఎందుకంటే.. డబ్బు కొనలేనివి ఎన్నో ఉంటాయి. నాకు కావాల్సింది మీ దగ్గర ఉంది. మీ దగ్గరే కాదు.. అందరి దగ్గరా ఉంది. కానీ, ఎవ్వరూ ఇవ్వరు. ఇవ్వనిదాన్ని దానంగా కోరడంలో అర్థం లేదు!".

**జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి**


కథా నవలా రచయితగా, అనువాదకులుగా తెలుగువారికి చిరపరిచితులు జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి. స్వస్థలం భీమవరం. ఈటీవీలో కన్నడ రచయితగా, మాటీవీలో తెలుగు రచయితగా 30 ఏళ్లు పనిచేశారు. టీవీ సీరియళ్లను హిందీ, కన్నడ భాషలనుంచి తెలుగులోకి అందిస్తుంటారు. ఇప్పటివరకూ వందకుపైగా కథలు రాశారు. 'అంతర్యామి', 'సాక్షాత్కారం' నవలలుబీ 'ది డెత్ ఆఫ్ లాస్ట్ ఇండియన్', 'ఈ కథకి శిల్పం లేదు', 'నూటొకటో మార్కు', 'తెలకోవెల' కథాసంపుటాలను వెలువరించారు. విశ్వర్షి వాసిలి వసంతకుమార్ యౌగిక కావ్యం 'నేను', బ్రహ్మర్షి ఉమర్ ఆలీషా 'విజ్ఞానజ్యోతి' మొదలైన గ్రంథాలను కన్నడ భాషలోకి అనువదించారు. కేంద్రసాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారం పొందిన నవలని 'భలేతాత మన బాపూజీ' పేరుతో తెలుగులోకి తీసుకొచ్చారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ తొలి నవలల పోటీలో 'వలసదేవర' నవలకి మొదటి బహుమతి అందుకున్నారు. 'జంగమదేవర' నవలకి సంయుక్త ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ నుంచి నవలల పోటీలో బహుమతులు పొందారు. ఇవి కాకుండా.. అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్, తెల్సా, నమస్తే తెలంగాణ %-% ముల్కనూరు సాహితీపీఠం, కౌముది, రచన, ఆంధ్రప్రభ, స్వాతి మొదలైన పత్రికలు, సంస్థల నుంచి వివిధ సందర్భాలలో బహుమతులను పొందారు.

# తొంగిచూస్తున్న పరాయి పాలన



దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ అయిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేంద్రంలో పదేండ్లుగా అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. సామాన్య జనాల జీవనస్థాయి రోజురోజుకు తగ్గిపోతూ, కేంద్ర పాలకుల ఆత్మీయులు నిమిష నిమిషానికి ఆర్థికంగా ఎదుగుతూ ఉండటం ఏమి సూచిస్తుంది? మెక్సికో లాంటి దేశాలలో జరుగుతున్నట్టు చివరికి సామాన్య ప్రజలు షాపుల మీద పడి దోచుకునే రోజు రాదా? ప్రజలంతా రెండు విషయాలు ఆలోచించాలి. రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య సోయి లేని ఈ పరిపాలన గురించి ప్రజలు ఏం చేయాలో నిర్ణయించుకునే సమయం వచ్చింది. ఇప్పుడు దేశంలో అధికారంలో ఉన్న జాతీయపార్టీలు ఏం చేస్తున్నాయో, ఇదివరకు ఏం చేశాయో అర్థం చేసుకోవాలి. పరిష్కార మార్గాన్ని కనుక్కోవాలి. ఏ రాష్ట్ర చరిత్ర చూసినా, స్వాతంత్ర్యానంతరం ఈ 77 ఏండ్లలో తమ రాష్ట్రాన్ని పాలించిన పార్టీల్లో ఏది బాగుందో విశ్లేషించుకోవాలి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి జరిగిందా, ప్రాంతీయ పార్టీల పాలన బాగుందా పోల్చి లెక్కచూడాలి. ప్రతి రాష్ట్రంలోనూ అతికొద్ది కాలం పాలించినా, ప్రాంతీయ పార్టీల పాలనలోనే రాష్ట్రాల అభివృద్ధి జరిగిందని గ్రహించాలి. అవినీతి కాంగ్రెస్ పార్టీ, సంపన్నుల పక్షపాతి బీజేపీ పార్టీ కంటే కేసీఆర్, నితీశ్ కుమార్, నవీన్ పట్నాయక్, కేజ్రీవాల్ వంటి వారి పాలన బాగుందనే మాట నిర్వివాదాంశం. ప్రాంతీయ పార్టీ అధికారంలో ఉంటే మణిపూర్ మారణహోమం లాంటివి జరిగేవా? అంతేకాకుండా కేవలం ప్రాంతీయ పార్టీయే అని కాదు, వారికి ప్రాంతం మీద ప్రేమ ఉంటుంది. మన రాష్ట్ర ఉదాహరణే తీసుకుందాం. 1948 నుండీ పోలీసు యాక్షన్‌తో జరిగిన అన్యాయాలు, అత్యాచారాలలోంచి తేరుకొని 1952లో తెలంగాణ ప్రాంతీయుని ఆధ్వర్యంలో ఊపిరిపీల్చుకుంటుంటే, 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ముసుగులో ఆంధ్ర ప్రాంతాన్ని తెలంగాణలో కలిపారు జవహర్‌లా నెహ్రూ. అటువంటి పరిస్థితిలో ఏం జరుగుతుందో అదే జరిగింది. జాతీయ పార్టీ కాంగ్రెస్ పాలనతో ప్రాంతీయ రాజకీయ నాయకులు మరుగుజ్జులైపోయారు. వలస రాజకీయ నాయకులు యథేచ్ఛగా తెలంగాణ సంపద దోచుకున్నారు. కాంగ్రెస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం హయాంలో దోపిడీ ఇంకా ఎక్కువైంది. ఎందుకంటే ఇది ప్రాంతీయ పార్టీ అయినా పరాయి ప్రాంత రాజకీయ నాయకులు పెత్తనం చేశారు. ఇక జాతీయ పార్టీ కాంగ్రెస్ అబద్ధాలకు, మాట ఇచ్చి తప్పటానికి తెలంగాణ ప్రాంతం ఎన్నిసార్లు మోసపోయిందో లెక్కేలేదు. తెలంగాణ నిజమైన ప్రగతి 2014లో ప్రాంతాన్ని ప్రేమించే నాయకుడి పార్టీ అయిన బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే మొదలైంది. దేశంలో 7 దశాబ్దాలలో జరగనంత అభివృద్ధి పదేండ్లలో చూశారు రాష్ట్ర ప్రజలు. వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం, విద్యారంగం, సాంఘిక సంక్షేమం, సాంస్కృతిక రంగం- అన్నింటిలోనూ దూసుకుపోయి, అత్యధిక తలసరి ఆదాయం సాధించి దేశానికే ఒక ప్రాంతీయ పార్టీ పాలనలో రాష్ట్రాభివృద్ధి ఎంత పెరిగే అవకాశం ఉందో నిరూపించింది తెలంగాణ రాష్ట్రం తన సొంత పార్టీ ఆధ్వర్యంలో. కాలమహిమో, ఈవీఎం మహిమో తెలియదు కానీ, తెలంగాణకు మళ్లీ గ్రహణం పట్టింది. ఓటుకు నోటు కేసు నిందితుడు, పొరుగు రాష్ట్ర రాజకీయ నాయకుల అభిమానులు రాష్ట్రానికి పాలకులయ్యారు. నిజానికి కేంద్రీయ పార్టీ అయిన బీజేపీకి అధికార దాహం, కాంగ్రెస్‌కు ధన దాహం తప్ప, తెలంగాణ మీద ఆ పార్టీలలో ఉన్న ప్రాంతీయ నాయకులకు ఇసుమంత ప్రేమ కూడా లేదని మళ్లీ రుజువైంది. రాష్ట్రం మళ్లీ దోపిడీకి గురవుతున్నది. కాంగ్రెస్ హై కమాండ్‌కు నిధులు, పక్క రాష్ట్రానికి నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఇక నియామకాల సంగతి సరేసరి. రాష్ట్రం అధోగతి పాలవుతుంటే కొత్త పరిశ్రమల సంగతి దేవుడెరుగు, ఉన్న రియల్ ఎస్టేట్ ప్రిస్టేజ్ కూడా కుప్పకూలింది. ఇక ఈ వలసవాద రాజకీయ నాయకుల దర్శకత్వంలో సాగుతున్న రాష్ట్ర పాలన ప్రజలు ఎన్నాళ్లు భరించగలరు? ఈ మధ్య చంద్రబాబు చేసిన ఒక వ్యాఖ్య వింటే నవ్వే కాదు, జాలి కూడా కలిగింది. 1834లో మొట్టమొదటి ఇంగ్లీషు మీడియం స్కూల్ మొదలైన తెలంగాణలో, విద్య అసలు లేదనీ, తానే పాఠశాలలు స్థాపించాననీ చంద్రబాబు చెప్పిన అబద్ధాలు ఎన్నో విన్నాం. ఇక 2014 నుంచీ 2023 దాకా జరిగిన ఆర్థికాభివృద్ధి తన 2020 విజన్ వల్ల వచ్చిందేనని 2004 నుంచీ అధికారంలో లేని చంద్రబాబు డప్పు కొట్టుకోవడం హాస్యాస్పదంగా లేదూ? అంతేకాదు, 2014 నుంచీ 2019 దాక ఆయన కలల రాజధాని ఎంత నిర్మించగలిగాడో కండ్లారా చూశాం. తెలంగాణకు ఆంధ్ర రాజకీయ నాయకుల అభిమానుల పాలన అవసరమా? నిజానికి కేంద్రీయ పార్టీ అయిన బీజేపీకి అధికార దాహం, కాంగ్రెస్‌కు ధన దాహం తప్ప, తెలంగాణ మీద ఆ పార్టీలలో ఉన్న ప్రాంతీయ నాయకులకు ఇసుమంత ప్రేమ కూడా లేదని మళ్లీ రుజువైంది. రాష్ట్రం మళ్లీ దోపిడీకి గురవుతున్నది. కాంగ్రెస్ హై కమాండ్‌కు నిధులు, పక్క రాష్ట్రానికి నీళ్లు ప్రవహిస్తున్నాయి.

## ఒత్తిడి, ఆందోళన తగ్గి హ్యాప్పీగా ఉండాలా అయితే ఇలా చేయండి



ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా నిత్యం చాలా మంది అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, ఆర్థిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలతోనూ చాలా మంది సతమతం అవుతున్నారు. దీంతో చాలా మంది డిప్రెషన్ బారిన పడుతున్నారు. అలాంటి వారికి ఏం చేయాలో అర్థం కావడం లేదు. దీంతో కొందరు క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇలా ఆత్మహత్య చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు సైతం చెబుతున్నాయి. అయితే అధిక శాతం ఆత్మహత్యలకు ఒత్తిడే ప్రధాన కారణమని మానసిక వైద్యులు కూడా చెబుతున్నారు. కనుక ఒత్తిడి లేదా ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను పలు ఆరోగ్య చిట్కాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించే ఆ ఆరోగ్య చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ధ్యానం..

ఒత్తిడిని తగ్గించేందుకు ధ్యానం ఎంతో గొప్పగా పనిచేస్తుంది. చాలా మంది దీనిపై దృష్టి సారించరు. కానీ ఒత్తిడికి ఇది దివ్యౌషధంగా పనిచేస్తుందని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. రోజూ కనీసం 10 నిమిషాల పాటు ధ్యానం చేస్తే చాలు, అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. నిర్మానుష్య ప్రదేశంలో లేదా పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు ధ్యానం చేయాలి. చుట్టూ ఉన్న పరిసరాలను కాసేపు మరిచిపోవాలి. ధ్యాసనంతా శ్వాసపైనే పెట్టాలి. ఇలా రోజూ ధ్యానం చేస్తుంటే ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని, మనస్సు రిలాక్స్ అవుతుందని, ఎలాంటి ఆందోళనలు దరిచేరవని అంటున్నారు.

### వ్యాయామం..

ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ధ్యానంతోపాటు వ్యాయామం కూడా మనల్ని మానసికంగా ఆరోగ్యంగా ఉంచుతుందని వైద్యులు చెబుతున్నారు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే మూడ్ మారుతుంది. బరువైన వ్యాయామాలు చేయాల్సిన పనిలేదు. 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేసినా చాలు ప్రయోజనం పొందవచ్చని, దీంతో మూడ్ మారి ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయని అంటున్నారు. అలాగే ఒత్తిడి నుంచి దూరమవ్వాలంటే మనం తీసుకునే ఆహారం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. తాజా పండ్లు, కూరగాయలతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా వాల్ నట్స్, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చేపలు వంటి ఆహారాలను తింటున్నట్లయితే హ్యాప్పీ హార్మోన్లు రిలీజ్ అవుతాయి. ఇవి మూడ్‌ను మారుస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.

### నిద్ర..

ప్రస్తుతం చాలా మంది ఒత్తిడి కారణంగా నిద్ర సరిగ్గా పోవడం లేదు. కానీ ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడాలంటే నిద్ర కూడా ఎంతగానో సహాయం చేస్తుంది. రోజుకు కనీసం 7 గంటలపాటు అయినా నిద్రించాలి. నిద్ర సరిగ్గా లేకపోయినా కూడా ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కచ్చితంగా 7 గంటలపాటు నిద్రించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎప్పుడూ ఇంట్లోనే ఉండకుండా బయట అలా తిరిగి రావాలి. నలుగురిలోనూ కలవాలి. స్నేహితులు లేదా బంధువుల ఇళ్లకు వెళ్లాలి. వారితో ముచ్చటించాలి. దీంతో ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని మానసిక వైద్యులు చెబుతున్నారు. కనుక ఈ చిట్కాలను పాటిస్తే ఒత్తిడి, ఆందోళన నుంచి సులభంగా బయట పడవచ్చని వారు అంటున్నారు.

# ఏథర్ నుంచి నయా స్కూటర్లు

## ప్రారంభ ధర రూ.1.3 లక్షలు



ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఏథర్..మరో రెండు మోడళ్లను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 2025 ఏథర్ 450 పేరుతో విడుదల చేసిన ఈ స్కూటర్లు రెండు రకాల్లో లభించనున్నాయి. వీటిలో ఏథర్ 450 ఎస్ మోడల్ ధర రూ.1,29,999 కాగా, 2.9 కిలోవాట్లు బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మోడల్ రూ.1,46,999, 3.7 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మోడల్ విలువ రూ.1,56, 999,450 అపెక్స్ మోడల్ ధర రూ.1,99,999 గా నిర్ణయించింది. ఈ ధరలు బెంగళూరు షోరూంనకు సంబంధించినవి. సింగిల్ చార్జింగ్‌తో 105 కిలోమీటర్ల నుంచి 161 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ రిటైల్ అవుట్‌లెట్లలో ఈ స్కూటర్ల కోసం బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది. ఈ స్కూటర్లపై ఎనిమిదేండ్లు లేదా 80 కిలోమీటర్ల వరకు వ్యారెంటీ కల్పిస్తున్నది.

# పెళ్లి కాని జంటలకు నో ఎంట్రీ ఓయో కొత్త పాలసీ




ప్రముఖ ట్రావెల్, హోటల్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ ఓయో కొత్త చెక్-ఇన్ పాలసీ తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం.. ఇక మీదట పెళ్లి కాని కపుల్స్‌కు ఓయోలో రూమ్ బుక్ చేసుకునే సదుపాయం ఉండదు. సవరించిన మార్గదర్శకాలు ముందుగా ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ నగరంలోని అన్ని హోటళ్లలో తక్షణమే అమల్లోకి రాబోతున్నాయి. ఇక్కడి గ్రౌండ్ లెవెల్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా కొత్త చెక్-ఇన్ పాలసీ నిబంధనలు అన్ని నగరాల్లోని భాగస్వామ్య హోటళ్లలో అమలుచేస్తామని ఓయో కంపెనీ ప్రకటించింది. ఈ ఏడాదే దేశవ్యాప్తంగా ఈ పాలసీని అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆదివారం ఓ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. హాస్పిటాలిటీ చైన్ తన భాగస్వామ్య హోటళ్ల కోసం చెక్-ఇన్ విధానాలను సవరించింది. సవరించిన కొత్త మార్గదర్శకాలు ఈ సంవత్సరమే అమలులోకి వస్తాయి. కొత్త చెక్-ఇన్ పాలసీ ప్రకారం.. చెక్-ఇన్ సమయంలో అన్ని జంటలు చెల్లుబాటు అయ్యే రిలేషన్‌షిప్ ప్రూఫ్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్‌లకు కూడా ఇది వర్తిస్తుంది. మీరట్ సహా అనేక నగరాల ప్రజల నుంచి పెళ్లి కాని జంటలకు ఓయోలో రూమ్‌లు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఓయో నార్త్ ఇండియా రీజియన్ హెడ్ పవాస్ శర్మ మాట్లాడుతూ, "%ఓూ% సురక్షితమైన, బాధ్యతాయుతమైన ఆతిథ్య పద్ధతులను కొనసాగించడానికి కట్టుబడి ఉంది. మేము వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాం. అలాగే పౌరసమాజ అభిప్రాయాలకు అనుగుణంగా చట్టప్రకారం మా బాధ్యతను మేం నిర్వర్తిస్తాం. కుటుంబాలు, విద్యార్థులు, వ్యాపారులు, ఒంటరి ప్రయాణీకులకు సురక్షితమైన అనుభవాన్ని అందించే బ్రాండ్‌గా ఉండాలనేది మా ధ్యేయం. అందుకే పాత విధానాన్ని సవరించి కొత్త చెక్-ఇన్ పాలసీ తీసుకొచ్చాం." కస్టమర్లలో సంస్థపై విశ్వాసం కలిగించి బుకింగ్‌ల సంఖ్య పెంచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది ఓయో సంస్థ. అయితే, రిలేషన్‌షిప్ ప్రూఫ్‌గా ఏ పత్రాలు చూపిస్తే చెల్లుబాటు అవుతుందనేది ఇంకా వెల్లడించలేదు. దేశవ్యాప్తంగా అనైతిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్న హోటళ్లను బ్లాక్‌లిస్ట్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది ఓయో. అలాగే సంస్థ బ్రాండింగ్‌ని ఉపయోగిస్తున్న అనధికార హోటళ్లపైనా చర్యలు తీసుకునే దిశగా అడుగులేస్తోంది. పోలీసులు, హోటల్ భాగస్వాములు సురక్షితమైన ఆతిథ్యంపై ఉమ్మడి సెమినార్‌లు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తోంది.

# నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. అయితే ఈరోజు (డిసెంబర్ 5న) మాత్రం దేశంలో వీటి ధరల్లో పెద్దగా మార్పులేదు. ఈ క్రమంలో నేడు ఉదయం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78,860కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,300కు చేరింది. అదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78,710కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.72,150కు చేరుకుంది. అయితే రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా నిలకడగా ఉన్నాయి. నేడు కిలో వెండి ధర రూ.91,500గా ఉంది.

### దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ గోల్డ్ రేట్, 24 క్యారెట్ గోల్డ్ రేట్

చెన్నైలో రూ. 72,150 రూ. 78,710
ఢిల్లీలో రూ. 72,300 రూ. 78,860
కోల్‌కతాలో రూ. 72,150 రూ. 78,710
బెంగళూరులో రూ. 72,150 రూ. 78,710
హైదరాబాద్‌లో రూ. 72,150 రూ. 78,710
విజయవాడలో రూ. 72,150 రూ. 78,710
అయోధ్యలో రూ. 72,300 రూ. 78,860
ఆగ్రాలో రూ. 72,300 రూ. 78,860
ముంబైలో రూ. 72,150 రూ. 78,710
వడోదరలో రూ. 72,200 రూ. 78,760
కేరళలో రూ. 72,150 రూ. 78,710
పూణేలో రూ. 72,150 రూ. 78,710

### బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

**గమనిక:** పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే ముందు మళ్లీ రేట్లు తెలుసుకోవాలని సూచన. వీటిలో %+ూ, ౧జూ% వంటి ఇతర ఛార్జీలు కలిగి ఉండవు.

# స్మార్ట్‌సిటీపై ప్రభుత్వం శీతకన్ను



### భూములు సిద్ధంగా ఉన్నా పడని ముందడుగు

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం మీనమేశాలు లెక్కిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీ ప్రాజెక్టును మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టడానికి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ముందుకురావడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే దీనికి అవసరమైన భూసేకరణ చేసినప్పటికీ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ఎన్‌ఐసీడీపీ కింద కేంద్రం గతేడాది ఆగస్టులో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీనీ ప్రాజెక్టును మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్-నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మంజూరైన ఈ స్మార్ట్‌సిటీ మొదటి దశలో రూ. 2,361 కోట్లతో 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుతో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు, 1.74 లక్షల ఉద్యోగాలు లభించనున్నాయని అంచనా. ఆటోమొబైల్, రవాణా, ఎలక్ట్రికల్ విడిభాగాలు, మెటల్స్-నాన్ మెటాలిక్ మినరల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే, వాక్ టూ వర్క్ విధానంలో ఈ స్మార్ట్‌సిటీలను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్దేశించింది. అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు సమతుల అభివృద్ధికి ఇది తోడ్పాటును అందించే అవకాశముంది. పీఎం గతిశక్తి నిబంధనల ప్రకారం ఇండస్ట్రియల్ ఇకోసిస్టం, స్కిల్డ్ వర్క్‌ఫోర్స్‌తో, విద్యా, వైద్య సదుపాయాలు, రవాణా వ్యవస్థతో కూడిన సమీకృత అభివృద్ధి, మంచినీరు, విద్యుత్, గ్యాస్, టెలికం, రోడ్డు, రైలు, ఎయిర్‌పోర్టు తదితరవాటి కనెక్టివిటీ, పర్యావరణానికి హాని కలుగని విధంగా వీటిని తీర్చిదిద్దాల్సివుంది.

### కేసీఆర్ హయాంలోనే భూసేకరణ..

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జహీరాబాద్, న్యాలకల్, ఝరాసంఘం మండలాల పరిధిలో సుమారు 13,500 ఎకరాల్లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్-జహీరాబాద్(నిమ్జ్) కోసం సేకరించాలని నిర్ణయించగా, అందులో 10 వేల ఎకరాల భూసేకరణ పూర్తయింది. దీనికి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. ప్రస్తుతం కేంద్రం మంజూరు చేసిన ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ కూడా ఈ ప్రాంతంలోనే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, ఝరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించే విధంగా ప్రతిపాదనలున్నాయి. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(ఎన్ఐసీడీఐటీ) ఫ్రేమ్ వర్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభించాల్సి ఉంది.

### అనుకూలతలున్నా పడని ముందడుగు..

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పూణె-మచిలీపట్నం జాతీయ రహదారికి(ఎన్‌హెచ్-65)కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతోపాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-16), జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-14) సమీపంలోనే ఉన్నది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు కేవలం 65 కిలోమీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్‌రోడ్డుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ పూర్తయితే సుమారు 1.74 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పన్నుల రూపంలో ప్రభుత్వానికాదాయం సమకూరే అవకాశాలున్నాయి. అయినా ప్రభుత్వం దీనిపై ఉదాశీన వైఖరి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి అవసరమైన పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికావర్గాలు చెబుతున్నాయి. ఇది ఎప్పటికి సాకారమవుతుందో వేచి చూడాల్సిందే.

# హైదరాబాద్‌లో స్టాండర్డ్ గ్లాస్ మరో యూనిట్

### రూ.130 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ



రాష్ట్రానికి చెందిన ప్రత్యేక ఇంజినీరింగ్ పరికరాల తయారీ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్..హైదరాబాద్‌లో మరో ప్లాంట్‌ను నెలకొల్పబోతున్నది. ఇప్పటికే నగరం చుట్టు తొమ్మిది యూనిట్లు ఉండగా, రూ.130 కోట్ల పెట్టుబడితో పదో యూనిట్‌ను నెలకొల్పబోతున్నట్లు, వచ్చే ఏడాదిన్నరలోగా ఈ యూనిట్ అందుబాటులోకి రాబోతున్నట్లు కంపెనీ చైర్మన్ నాగేశ్వర్ రావు తెలిపారు. నగరానికి సమీపంలోని జిన్నారం వద్ద 36 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ యూనిట్‌లో ఆయిల్-గ్యాస్, పెట్రోకెమికల్స్, వంటనూనెలకు సంబంధించి రియక్టర్లను తయారు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థ చేతిలో రూ.450 కోట్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయని, వీటిని వచ్చే ఏడాదిలోగా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. దేశీయంగా రియక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సరికొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు, వీటిని దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.540 కోట్లుగా ఉన్న టర్నోవర్, ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, ఇదే క్రమంలో వచ్చే ఐదేండ్లలో రూ.4 వేల కోట్ల టర్నోవర్ చేరుకునే అవకాశాలున్నాయన్నారు.

### సోమవారం నుంచి ఐపీవో..

వచ్చే సోమవారం నుంచి ఐపీవోకి రాబోతున్నట్లు సంస్థ ప్రకటించింది. షేరు ధరల శ్రేణిని రూ.133 నుంచి రూ.140గా నిర్ణయించింది. రూ.10 ముఖ విలువ కలిగిన 1.42 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనుండటంతో రూ.400 కోట్ల వరకు నిధులు సమకూరవచ్చునని తెలిపింది. ఈ నెల 6న ప్రారంభంకానున్న ఐపీవో 8న ముగియనున్నది. ఇన్వెస్టర్లు కనిసంగా 107 ఈక్విటీ షేర్లను బిడ్డింగ్ చేయాల్సివుంటుంది. ఇలా సేకరించిన నిధులను రుణాలను తిరిగి చెల్లింపులు జరపడానికి, వ్యాపార విస్తరణకోసం వినియోగించనున్నది.

# రుణాలు తీసుకోవడం గగనమే




### రిజర్వు బ్యాంక్ కొత్త నిబంధనలతో సామాన్యులకు తప్పని ఇబ్బందులు

సామాన్యులకు రిజర్వుబ్యాంక్ గట్టిషాకిచ్చింది. ఒకేసారి పలు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకోవాలనుకునేవారికి సెంట్రల్ బ్యాంక్ పరిమితులు విధించింది. బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేస్తుండటంపై గతంలో ఆందోళన వ్యక్తంచేసిన సెంట్రల్ బ్యాంక్..వీరికి ముకుతాడువేయడానికి ఏకంగా నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో ఈ నూతన సంవత్సరంలో తక్కువ వ్యవధిలో పలు బ్యాంకుల్లో ఎక్కువ సంఖ్యల్లో రుణాలు తీసుకోవడం ఇక కుదరకపోవచ్చు. ఈ నూతన నిబంధనలతో ఒకేసారి పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం అంత సులభం కాదు. పలువురు ఖాతాదారులు తమ సంపాదనకు మించి రుణాలు తీసుకుంటున్నారని, తిరిగి చెల్లింపులు జరపడంలో విఫలంకావడంతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు పెరగడానికి ఇవే కారణమని గుర్తించిన ఆర్బీఐ, వీటికి చెక్ పెడుతూ నూతన మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేసింది.

### ఇదీ సంగతి

బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి పదిహేను రోజులకోసారి నివేదించాల్సి ఉండటమే ఇందుకు కారణం. గతంలో ఈ గడువు నెలరోజులుగా ఉండేది. రికార్డులు తరుచూ అప్‌డేట్ అవుతుండటం వల్ల రుణాలు తీసుకునేవారి విషయంలో ఎక్కువ తనిఖీలు జరిగే అవకాశాలుంటాయి. తద్వారా ఒకేసారి పలుచోట్ల రుణాలు తీసుకునేందుకు అవకాశం లేకపోవచ్చు. వ్యక్తిగత రుణాలు తీసుకొని ఎగ్గొట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో బ్యాంకులను ఇప్పటికే హెచ్చరించిన ఆర్బీఐ..ఈ రుణాల మంజూరుకు చెక్‌పెట్టింది. గతేడాది ఆగస్టులోనే ఈ మార్గదర్శకాలను విడుదల చేసినప్పటికీ, జనవరి 1, 2025 నుంచి అమలులోకి తేవాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం ఈ కఠిన నిబంధనలు అమలులోకి రావడంతో రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నది. వేరువేరు రుణాలకు సంబంధించి ఈఎంఐలు, ప్రతినెలలో వేర్వేరు తేదీల్లో చెల్లింపులు జరుపుతుంటారు..నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలు తమ రుణ సమాచారాన్ని వెల్లడించడం వల్ల, బకాయిలు తిరిగి చెల్లింపులు లేదా ఎగవేతల సమాచారాన్ని అందించడానికి 40 రోజుల వరకు సమయం అవుతున్నది%ౌ%ఈ నూతన మార్గదర్శకాలతో 15 రోజుల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉండటంతో ఈ ఆలస్యాలు భారీగా తగ్గనున్నాయని విశ్లేషకులు వెల్లడించారు. పలు బ్యాంకులు రుణాల మంజూరుపై ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి గతంలోనే ఆందోళన వ్యక్తంచేశారు. సెంట్రల్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలతో రుణాల తీసుకోకుండా అడ్డుకట్టవేయవచ్చునని చెప్పారు.

## మైక్రో ఎస్‌యూవీల్లో రారాజు

# టాటా పంచ్ ఇవీ డిటెయిల్స్




సాధారణంగా కార్ల తయారీలో, విక్రయంలోనూ మొదటి స్థానంలో నిలుస్తుంది మారుతి సుజుకి. చాలా కాలంగా అన్ని సెగ్మెంట్ల కార్ల విక్రయంలోనూ మారుతి సుజకి టాప్. 2024లో మాత్రం టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్ అత్యధిక కార్లు విక్రయించిన రికార్డు నెలకొల్పింది. 2024లో కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్, మారుతి సుజుకి ఎర్టిగా, మారుతి సుజుకి బ్రెజా, హ్యుండాయ్ క్రెటా కార్ల కంటే టాప్‌లో నిలిచింది మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్. టాటా పంచ్ ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ), ఎలక్ట్రిక్ వర్షన్ కార్లతో కలిపి 2023లో 1,50,182 కార్లు విక్రయిస్తే, 2024లో 34.52 శాతం వృద్ధితో 2,02,031 యూనిట్లు విక్రయించింది. టాటా పంచ్ తొలుత 2021 అక్టోబర్ నెలలో మార్కెట్లో ఆవిష్కరించారు. 2024 జనవరిలో టాటా పంచ్.ఈవీ కారు మార్కెట్లోకి రావడంతో టాటా పంచ్ బ్రాండ్‌గా తనదైన ముద్ర వేసుకున్నది. టాటా పంచ్ పెట్రోల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్ అవతార్‌ల్లో లభిస్తుండటం వల్లే ఈ కారు ఎక్కువగా అమ్ముడవుతున్నది. సేఫ్టీ ఫీచర్లతో వస్తున్న టాటాపంచ్ కారుకు భారత్ ఎన్-క్యాప్, గ్లోబల్ ఎన్-క్యాప్ వద్ద 5-స్టార్ రేటింగ్ లభిస్తుంది. దీంతోపాటు అతి తక్కువ ధరకే లభించడం కూడా అత్యధికంగా పంచ్ కార్లు అమ్ముడు కావడానికి కారణం. టాటా పంచ్ ఐసీఈ కారు 1.2 లీటర్ల రెవట్రోన్ పెట్రోల్ ఇంజిన్ (గరిష్టంగా 88పీఎస్ విద్యుత్, 115 ఎన్ఎం టార్క్) విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ అండ్ 5-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. సీఎన్జీ ఆప్షన్ (73 పీఎస్ విద్యుత్, 103 ఎన్ఎం టార్క్) విత్ 5- స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంది. టాటా పంచ్ సీఎన్జీ వేరియంట్ ట్విన్ సీఎన్జీ ట్యాంకులు కలిగి ఉంటుంది. టాటా పంచ్.ఈవీ కారు స్టాండర్డ్ వేరియంట్ (25కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ %-% సింగిల్ చార్జింగ్‌తో 315 కి.మీ దూరం ప్రయాణం, 60 కిలోవాట్ల విద్యుత్, 114 ఎన్ఎం టార్క్), లాంగ్ రేంజ్ వేరియంట్ (సింగిల్ చార్జింగ్‌తో 421 కి.మీ దూరం ప్రయాణం, 35కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, 90కిలోవాట్ల విద్యుత్, 190 ఎన్ఎం టార్క్) వస్తున్నాయి. టాటా పంచ్ ఐసీఈ కారు ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.15 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలకుతుంది. టాటా పంచ్.ఈవీ కారు ధర రూ.9.99 లక్షల నుంచి (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.14.29 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com